

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం

Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక



శనివారం | 03-10- 2026 | సంపుటి: 17, సంచిక: 182, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ

రూ.38వేల కోట్లతో

‘మెట్రో ఫేజ్-2’

కామన్ పాస్‌తో ప్రయాణం సులువు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క: ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్ ఆవిష్కరణ



హైదరాబాద్, అక్టోబరు 2 (ప్రజాకలం) :

హైదరాబాద్ నగర భవిష్యత్తు అవసరాలు, పెరుగుతున్న జనాభాకు అనుగుణం గా మౌలిక వసతుల విస్తరణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రస్తు తం రూ.52,000 కోట్లతో హైదరాబాద్ అభివృద్ధి జరుగుతుందని, అందుకు సంబంధించిన పనులు వేగంగా కొనసాగుతున్నా యని వెల్లడించారు. అప్పుడు, ఇప్పుడు హైదరాబాద్ ప్రగతికి బాసటగా నిలిచింది కాంగ్రెస్సేనని, బీఆర్ఎస్ పదేళ్లలో ప్రచా రం తప్పా చేసిందేమీ లేదని విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో టీజీఎస్ ఆర్టీసీ, హైదరాబాద్ మెట్రో రైల్ సంయుక్తంగా రూపొందించిన ‘ఆర్టీసీ– మెట్రో కామన్ పాస్‌’ను మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, అజారుద్దీన్‌తో కలిసి డిప్యూ టీ సీఎం ఆవిష్కరించారు. అలాగే ఆటో ఛార్జీల సవరణ జీఓను విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. కేవలం హెచ్ఎండీఏ పరిధిలోనే రూ.35,000 కోట్ల తో ఫ్లైఓవర్లు, వంతెనలు, రేడియల్ రోడ్ల ని ర్మాణాలు జరుగుతున్నాయని, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ మంచినీటి ప్రాజెక్టులు, అండర్‌పాస్‌ల పనులతో కలిపి మొత్తం

తరువాయి 2వ పేజీలో...

పిల్లల బ్రేక్ ఫాస్ట్‌కు

అద్భుత అడుగు

నాగర్ కర్నూల్, వికారాబాద్‌లలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటు

హెచ్‌కేఎంసీఎఫ్ మధ్య జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఒప్పందం



హైదరాబాద్, అక్టోబరు 2 (ప్రజాకలం) :

విద్య, పిల్లల పోషకాహారాన్ని మెరుగుపరిచే దిశగా ఒక అద్భుతమైన అడుగు పడిం ది. హరే కృష్ణ మూవ్ మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్ (హెచ్‌కేఎంసీఎఫ్) ప్రముఖ సంస్థలైన జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటె డ్, చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఇం దులో భాగంగా నాగర్ కర్నూల్ , వికారాబాద్‌లలో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్లను ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ ప్రభుత్వం పాఠశాలల్లో ఆకలిని నివారించి, నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతిరోజూ ప్రభుత్వ పాఠశాల పిల్లలకు పరిశుభ్ర మైన, పోషకాలతో కూడిన బ్రేక్ ఫాస్ట్ అంది స్తోంది. ఆ దిశగా ఈ కార్యక్రమం ఒక ముఖ్య మైన మైలురాయిగా నిలవనుంది. ఈ రెండు సంస్థలు కలసి అందించిన రూ.9.17 కోట్లఉమ్మడి విరాళంతో రెండు ప్రాంతాల్లోని ప్రభు త్వ పాఠశాల పిల్లలకు ప్రతిరోజూ పరిశుభ్రమైన, పోషకాలతో కూడిన బ్రేక్ ఫాస్ట్ వండి అందించే అత్యాధునిక, అధిక సామర్థ్యం కలిగిన సెంట్రలైజ్డ్ కిచెన్లను ఏర్పాటు చేయను న్నారు. తెలంగాణలో ఏ చిన్నారి కూడా ఆకలి కారణంగా విద్యకు దూరం కాకూడదనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృక్పథాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఇది ఎంతగానో తోడ్పడుతుంది.

జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎమ్‌డీ శేఖర్‌రెడ్డి స్వస్థలమైన నాగర్ కర్నూల్‌లో సెంట్రలైజ్డ్ కమ్యూ నిటీ కిచెన్ ఏర్పాటు కోసం ఆ సంస్థ రూ. 5.17 కోట్ల చెక్కును అందిస్తూ

తరువాయి 2వ పేజీలో...



గాంధీ బాటలో వికసిత భారత్

- బాపూజీ ఆశయాలపై మోదీ కీలక సందేశం
- గాంధీజీకి ప్రధాని మోదీ నివాళులు
- బాపూజీ ఆశయాలు మెరుగైన సమాజ నిర్మాణానికి దిక్సూచి అని వ్యాఖ్య
- గాంధీ సిద్ధాంతాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్న మోదీ
- గాంధీ జయంతి రోజున ఖాదీ ఉత్పత్తులు కొనాలని పిలుపు
- లాల్ బహదూర్ శాస్త్రికీ నివాళులర్పించిన మోదీ

న్యూఢిల్లీ : జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలు ఎప్పటికీ మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సత్యం, అహింస, నిరాడంబరత, స్వదేశీ భావనలతో కూడిన బాపూజీ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన బాటలో నడుస్తూ మెరుగైన సమాజంతో పాటు వికసిత భారత్ నిర్మాణం దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం మహాత్ముడికి నివాళులర్పించిన మోదీ.. ఆయన సందేశాలను

తరువాయి 2వ పేజీలో...

మహాత్ముడి స్ఫూర్తితో

ప్రజాపాలన

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఎల్‌బీ స్టేడియంలో ఘనంగా గాంధీ జయంతి



హైదరాబాద్, అక్టోబరు 2 (ప్రజాకలం) :

అహింస, సత్యాగ్రహం, సమా నత్వం, సామాజిక న్యాయం వంటి మహాత్మాగాంధీ ఆలోచనలే ప్రపంచానికి మార్గదర్శకం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గాంధీ చూపిన మార్గం లో అసమానతలు, వివక్షత లేని సమాజాన్ని నిర్మించా ల్సిన అవసరం ఉందన్నారు. గాంధీ జయం తి సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, టీపీసీసీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భట్టి ప్రసంగించారు. గాంధీజీని హత్య చేసిన నాథూరామ్ గాడ్సే భావజాలాన్ని సమర్థించే ధోరణులు దేశం లో కనిపించడం బాధాకర మని, అటువంటి సంస్కృతిని

తరువాయి 2వ పేజీలో...

దిల్‌సుఖ్‌నగర్‌లో ఆలయంలో కలకలం



హైదరాబాద్, అక్టోబరు 2 (ప్రజాకలం) :

దిల్‌సుఖ్‌నగర్ బస్ డిపో సమీపం లోని సంతోషిమాత ఆలయంలో శుక్రవారం ఓ వ్యక్తి హల్‌చల్ చేశాడు. ఆలయంలోకి వచ్చిన అతడు పూజారిపై దాడికి పాల్పడటంతో పాటు అమ్మవారి విగ్రహాన్ని కర్రతో కొట్టాడు. ఈ ఘటన ఆలయంలోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డయినట్లు సమాచారం. ఘటనను గమనించిన భక్తులు వెంటనే జోక్యం చేసుకుని ఆ వ్యక్తిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఘటనకు దారితీసిన కారణాలు, వ్యక్తి ఉద్దేశ్యంపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితుడికి వైద్య పరీక్షలతో పాటు మానసిక ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనపై తెలంగాణ బీజేపీ నేతలు స్పందించారు. తెలంగా ణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు కూడా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, మతపరమైన అంశాల పట్ల ప్రభుత్వ వైఖరే ఇలాంటి సంఘ టనలు జరగడానికి అనువైన వాతావరణానికి దోహదపడిందని ఆరోపించారు. మత సంస్థల భద్రతను నిర్ధారించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వా నిదేనని ఆయన పేర్కొన్నారు మరియు జవాబు దారీతనం ఉండాలని డిమాండ్ చేశారు. గోషా మహల్ ఎమ్మెల్యే టి. రాజా సింగ్ నిష్పక్షపాత విచారణ జరపాలని పిలుపునిచ్చారు. నిందితుడు దోషిగా తేలితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో హిందూ దేవాలయాలకు, భక్తులకు కల్పిస్తున్న రక్షణపై ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా ప్రశ్నించారు. అయితే ఘటన వెనుక అసలు కారణం పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

‘సర్’పై కీలక నిర్ణయం

‘సర్’లో మిస్సయిన ఓటర్ల రీ ఎంట్రీకి స్పెషల్ డ్రైవ్

కొత్తగా అర్హత పొందినవారి పేర్లూ నమోదు




న్యూఢిల్లీ, అక్టోబర్ 2: ‘సర్’పై వివాదాలు చెలరేగుతున్న వేళ కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకున్నది. కొత్త జాబితాలో పేర్లు గల్లంతై నవారిని గుర్తించి తిరిగి చేర్చేందుకు, అర్హత ఉన్న కొత్తవారి పేర్లను నమో దు చేయించేందుకు స్పెషల్ డ్రైవ్(గ్రాజూవషఱుశ్రీణతీఅజవ) చేపట్టనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్రాల ఎన్నికల అధికారులకు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ‘సర్’ ప్రక్రియ పూర్తయిన రాష్ట్రాల్లో ఈ ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నారు. సర్ ప్రక్రియలో ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం దక్కనంత మాత్రానా అర్హులైన పౌరులు జాబితాలో చోటు కోల్పోకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీ తెలిపింది. ఓటరు నమో దు నిరంతర ప్రక్రియ అని పేర్కొంది.

జనం వద్దకు బీఎల్వోలు

స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్వోలు) జనం దగ్గరికి రానున్నారు. ఇల్లిల్లూ తిరగనున్నారు.

తరువాయి 2వ పేజీలో...

కలం కౌంటర్





‘సర్’పై కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి...

అంతకంటే ముందు రెండు జాబితాలను పరిశీలిస్తారు. ‘సర్’కు ముందు ఉన్న ఓటర్ల జాబితాను, ప్రస్తుతం ఉన్న జాబితాను పోల్చి.. పాత లిస్టులో పేర్లు ఉండి, కొత్త లిస్టులో కనిపించని వారిని గుర్తిస్తారు. అలాంటి వారి ఇంటికి బీఎల్వోలు వెళ్లి వివరాలను తనిఖీ చేస్తారు. అర్హత పొందిన యువ ఓటర్లు, నవరించిన జాబితాలో పేర్లు గల్లంతైన వారినుంచి ఫామ్ 6ను తీసుకుంటారు. అనంతరం వివరాల కాపీని రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు(బీఎల్ఏల)కు అందజేస్తారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో ప్రతి బీఎల్వో వారానికి 20 నుం చి 25మంది ఓటర్ల వివరాలను పరిశీలిస్తారు. నెలరోజుల్లో ఈప్రక్రియ పూర్తయ్యే ఛాన్స్ ఉంటుం ది. ‘సర్’ ముగిసిన రాష్ట్రాల్లో దీన్ని చేపట్టనున్నారు.

విమర్శల నేపథ్యంలో..!

నచ్చని ఓటర్ల పేర్లు తొలగించేందుకే కేంద్రం ‘సర్’ ప్రక్రియను చేపట్టిందని, సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని, ‘సర్’ను నిలిపివే యాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. వారం రోజుల ఉద్యమానికి కూడా శ్రీకారం చు ట్టాయి.

ఈ క్రమంలో ఈసీ స్పెషల్ డ్రైవ్ ప్రకటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సర్ పూర్త యిన ప్రాంతాల్లో అర్హత ఉన్నప్పటికీ జాబితాలో పేర్లు దక్కనివారిని గుర్తించడంతోపాటు కొత్తగా అర్హత పొందిన యువ ఓటర్ల నమోదును సులభతరం చేయడమే స్పెషల్ డ్రైవ్ ఉద్దేశమని ఈసీ తెలిపింది.

రూ.38వేల కోట్లతో ‘మెట్రో ఫేజ్-2’

మొదటి పేజీ తరువాయి...

రూ. 52 వే ల కోట్ల విలువైన పనులు పురోగతిలో ఉన్నాయని వివరించారు. రూ. 38,000 కోట్ల అం చనా వ్యయంతో 122 కిలోమీటర్ల మేర మె ట్రో ఫేజ్-2 ప్రాజెక్టును విస్తరిస్తున్నట్లు తెలిపారు. రూ. 30,627 కోట్లతో 362 కిలో మీటర్ల మేర ట్రిపుల్‌ఆర్ నిర్మాణం, ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్‌లను అనుసంధానించేలా 21 రేడియల్ రోడ్లను అభివృద్ధి చేస్తు న్నామని భట్టి వెల్లడించారు.

కీలక ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ హయాంలోనే..

కీలక ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ హ యాంలో చేపట్టినవేనని డిప్యూటీ సీఎం భట్టి పేర్కొన్నారు. మూసీ శుద్ధి, ఈ బస్సులు, భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి, మంజీరా జలాలు, ఓఆర్ఆర్, శంషాబాద్ విమా నాశ్రయం, బెల్, ఈసీఐఎ ల్, డీఆర్డీఓ, బీడీఎల్, హెచ్‌సీయూ, ఐఐఐటీ వంటి కీలక ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయని వివరించారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు: మంత్రి పొన్నం

ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక సం క్షేమ బోర్డు ఏర్పాటు చేయనున్న ట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ప్రయాణికులకు మెరుగైన కనెక్టివిటీ అందించడానికి ఆర్టీసీ, మెట్రో, ఆటో వ్యవస్థలను అనుసంధానిస్తున్నామని తెలిపారు. ప్రజలపై భారం పడకుండా, డ్రైవర్లకు న్యా యం జరిగేలా ఆటో ఛార్జీలను సవరించినట్లు చెప్పారు. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతినెలా ఇచ్చే రూ. 300 కోట్లకు అదనంగా మరో రూ. 50 కోట్లు విడుదల చేయాలని డిప్యూటీ సీఎంను కోరారు.

ప్రజారవాణా ఏకీకరణలో కీలక అడుగు

ప్రజారవాణా వ్యవస్థలను సమ స్వయపరిచి, ఏకీకరణ చేయడంలో కీలక అడుగు వేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో ప్రజార వాణాను మరింత సులభతరం చేసేలా ఆర్టీసీ, మెట్రో ఉమ్మడి కామన్ పాస్ శుక్రవారం నుంచి అందుబాటులోకి తీసుకువ చ్చామని, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగరంలోని అన్ని మెట్రో స్టేషన్లలో కామన్ పాస్‌లు జారీ చేస్తారని పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ‘ఎక్స్’ వేదికగా సీఎం ప్రకటిం చారు. కామన్ పాస్ ద్వారా 25 లక్షలకు పైగా బస్సు ప్రయాణికులకు, 4.5లక్షలకు పైగా మెట్రో ప్రయాణికులకు ప్రయోజనం ఉంటుందన్నారు. హైదరాబాద్ నగర పరిధిలోని ప్రయాణికులకు చివరి కిలో మీటరు వరకు మెరుగైన కనెక్టివిటీ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఇందులో భాగంగానే కామన్ పాస్ విధానం తీసుకువచ్చినట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

పిల్లల బ్రేక్ ఫాస్ట్‌కు అద్భుత అడుగు

మొదటి పేజీ తరువాయి...

హెచ్‌కేఎం ఛారిటబుల్ ఫౌండేషన్‌కు మద్దతుగా నిలిచింది. ఈ కిచెన్ ద్వారా నాగర్ కర్నూల్ జి ల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 50వేలమంది పిల్లలకు పౌష్టికాహారంతో కూడిన బ్రేక్ ఫాస్ట్ అందుతుంది. ఢిల్లీకి చెందిన చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వికారాబాద్ లోసెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ఏర్పాటు కోసంరూ. 4 కోట్ల చెక్కును అందజేసింది. ఈ కిచెన్ ద్వారా వికారాబాద్ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన20వేల మంది పిల్లలకుపౌష్టికాహారంతో కూడిన బ్రేక్ ఫాస్ట్ అందించబడుతుంది.

శుక్రవారం జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ శేఖర్‌రెడ్డి, బి.అనిల్‌బాబు, సీఈవో అండ్ డైరెక్టర్, జున్నాసోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి సుమంతడే - వైస్ ప్రెసిడెంట్, పబ్లిక్వాలసీ కలసి చెక్కులను హెచ్‌కేఎమ్ ఛారిటబుల్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ సత్యగౌర చంద్ర దాస స్వామీజీకి అధికారికంగా అందజేశారు.

ఈ సందర్భంగా ఆయా పరిశ్రమలను సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు.

మహాత్ముడి స్ఫూర్తితో ప్రజాపాలన

మొదటి పేజీ తరువాయి...

ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ నాయకత్వం, సత్యాగ్రహం, అహింస సిద్ధాంతాలు అత్యంత కీలకపాత్ర పోషించాయన్నా రు. స్వాతంత్రోద్యమంతో సంబంధం లేనివారు, గాంధీతో కలిసి నడవని వ్యక్తులు.. నేడు చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దక్షిణాఫ్రికాలో ఎదు రైన అవమానం గాంధీ జీవితంలో కీలక మలుపుగా మారిందని, ప్రజల కోసం పో రాడాలనే సంకల్పాన్ని మరింత బలపరిచిందన్నారు. భారతదేశానికి తిరిగి వచ్చి రైతులు, పేదలు, అణగారిన వర్గాల సమస్యలపై ఉద్యమాలకు నాయకత్వం వహించారని వివరిం చారు. చంపారన్ సత్యాగ్రహం నుంచి దండి సత్యాగ్రహం వరకు గాంధీజీ సామాన్య ప్రజల సమస్యలను ఉద్యమాలకు కేంద్రంగా మార్చారని పేర్కొన్నారు. గుప్పెడు ఉప్పుతో, చిన్న నూలుపోగుతో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి సవాల్ విసిరి భారతదేశ ప్రజల శక్తిని ప్రపంచానికి చాటారని తెలిపారు. స్వాతం త్ర్యం కోసం పోరాడుతూనే సామాజిక అసమానతలు, అంటరానితనానికి వ్యతిరేకంగా నూ గాంధీజీ ఉద్యమించారని వివరించారు. హిందూముస్లిం ఐక్యతను బలోపేతం చేసి స్వాతంత్ర్యో ద్యమాన్ని విస్తృత ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. గాంధీ, నెహ్రూ తదితర జాతీయ నాయకులు వేసిన పునాదుల వల్లే దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ, హరిత విప్లవం, శ్వేత విప్లవం, నీలి విప్లవం వంటి రంగాల్లో పురోగతి సాధ్యమైందని భట్టి పేర్కొన్నారు. గాంధీజీ ఆలోచనల స్ఫూర్తితోనే రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. ప్రజలందరికీ సమాన అవకాశాలు, విద్య, సామాజి క గౌరవం కల్పించడమే లక్ష్యమని, అందుకు అనుగుణంగా ‘యంగ్ ఇండియా ఇంటిగ్రేటె డ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటుకు శ్రీకా రం చుట్టినట్టు తె పారు. కులం, మతం, వ ర్గం అనే భేదాలు లేకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసీ వర్గాల పిల్లలు కలిసి చదువుకునేలా పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గాంధీ వేషధారణ చిన్నారులు డిప్యూటీ సీఎం కు స్వాగతం పలికారు. వివిధ రకాల స్టాల్స్ భట్టి పరిశీలించారు.

గాంధేయవాదంతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ : మహేష్‌కుమార్ గౌడ్

గాంధీ మార్గం దేశానికి శ్రీరామరక్ష అని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయవచ్చని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ మా ర్గాన్ని అనుసరించినప్పుడే ప్రజాస్వామ్యం మరింత పటిష్టంగా, ప్రజాకేంద్రంగా కొనసాగుతుందన్నారు. సత్యం, అహింస, శాంతి, సహనం వంటి గాంధేయ విలువలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గాంధీ జయంతి యావత్ ప్రపంచా నికి పండుగని, శాంతిని కోరుకునే ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమైన రోజని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాక ర్, అజారుద్దీన్, వివేక్ వెంకట్‌స్వామి, ప్రభు త్వ సలహాదారు వి.హనుమంతరావు, ఫయా మ్ ఖురేషీ, అంజన్‌కుమార్ యాదవ్, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కొత్త శ్రీనివాసరెడ్డి, కన్వీనర్ గాం ధారి ప్రభాకర్, సెక్రటరీ యానా ల ప్రభాకర్‌రెడ్డి, కల్చరల్ కన్వీనర్ అభినయ శ్రీనివాస్, గోపాల్‌జీ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ బాటలో వికసిత భారత్

మొదటి పేజీ తరువాయి...

గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ‘ఎక్స్’ వేదికగా స్పందించిన ప్రధాని.. బాపూజీ శాశ్వత సందేశం మెరుగైన సమాజం, వికసిత భారత్ నిర్మాణానికి నిరంతరం దిశానిర్దేశం చేయాలని ఆకాంక్షించారు. గాంధీజీ జీవితం సత్యం, అహింస, కరుణ, సేవలకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి కాలంలోనూ మానవాళికి ఆయన జీవితం మార్గం చూపుతుందని అన్నారు. వీడియో సందేశంలోనూ గాంధీజీ గొప్పతనాన్ని మోదీ వివరించారు. అక్టోబరు 2 ప్రాధాన్యం దేశంలోని ప్రతి చిన్నారికీ తెలుసని అన్నారు. అధికారానికి దూరంగా ఉన్నప్పటికీ కోట్లాది మంది ప్రజల హృదయాల్లో గాంధీజీ ఇప్పటికీ నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన సిద్ధాంతాల ప్రభావం మానవాళిపై ఉన్నంతకాలం ఆ ఆశయాలు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని తెలిపారు. గాంధీజీ స్వదేశీ భావనకు ఎంతో ప్రాధాన్యమిచ్చారని, ఖాదీ దానికి ప్రధాన చిహ్నమని ప్రధాని గుర్తుచేశారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఖాదీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని కోరారు. స్వదేశీ వస్తువులను గర్వంగా వినియోగించాలని పిలుపునిచ్చారు.

లాల్ బహదూర్ శాస్త్రికీ నివాళులు..: దేశ రెండో ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన్ను కూడా ప్రధాని మోదీ స్మరించుకున్నారు. ఆయన నిరాడంబరత, దేశం పట్ల అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకమని ‘ఎక్స్’ వేదికగా పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని విజయ్‌ఘాట్ వద్ద శాస్త్రి సమాధికి నివాళు లర్పించారు. ‘జై జవాన్.. జై కిసాన్’ నినాదంతో సైనికులు, రైతుల్లో కొత్త స్ఫూర్తి నింపిన గొప్ప నాయకుడని కొనియాడారు.

బయటకు ఎంతో నిరాడంబరంగా కనిపించినా.. సంకల్పంలో మాత్రం లాల్ బహదూర్ శాస్త్రి రాతిలా దృఢంగా ఉండేవారని మోదీ గుర్తుచేశారు. రైతులు, సైనికుల సహకారంతో దేశం విజయాలు సాధించేందుకు శాస్త్రి చూపిన మార్గం చిరస్మరణీయమని అన్నారు.

కూలీల ప్రమాద ఘటనపై పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి దిగ్భ్రాంతి



పాలేరు అక్టోబర్ 02(ప్రజా కలం న్యూస్) ఖమ్మం రూరల్ మండలం పరిధిలోనే శుక్రవారం కామంచికల్ గ్రామానికి చెందిన కూలీలు రోడ్డు ప్రమాదానికి గురయ్యారనే విషయం తెలుసుకుని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రఘునాథపాలెం మండలంలోని పంగిడి సమీపంలో పత్తి తీసే పనులకు వెళ్లి ఆటోలో వస్తుండగా లారీ ఢీకొని దొంతు సరుపు భారతమ్మ (55) అనే మహిళ మృతి చెందగా, మరో మహిళ పరిస్థితి విషమంగా ఉండడం, 12 మంది కూలీలు గాయాలపాలయ్యారనే విషయం తెలుసుకుని ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం వైద్యాధికారులతో ఫోన్లో మాట్లాడి, గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆదేశించారు.

మహాత్మా గాంధీ ఆశయాల స్ఫూర్తితో

ప్రజాసేవకు పునరంకితం కావాలి

రైతు కుటుంబం నుంచి వచ్చా.. బాదేపల్లి మార్కెట్‌తో మా కుటుంబానికి విడదీయరాని అనుబంధం

ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం.. రైతులకు అధికారులు సూచనలు ఇవ్వాలి

వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు

సాగునీరు, త్రాగునీరు, రహదారులపై ప్రత్యేక దృష్టి.. జడ్చర్ల అభివృద్ధే లక్ష్యం

ఉదండాపూర్ ప్రాజెక్టు పూర్తయితే నాలుగు మండలాలు సస్యశ్యామలం

రైతుల కోసం మరో అడుగు.. బాదేపల్లి మార్కెట్‌కు త్వరలో నూతన పాలకమండలి

రైతు సంక్షేమమే లక్ష్యం.. జడ్చర్ల అభివృద్ధికి మరిన్ని నిధులు: ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి అక్టోబర్ 02:

జడ్చర్ల, అక్టోబర్ 2: జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసిన బక్క కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు మాట్లాడుతూ.. తాను స్వయంగా వ్యవసాయ కుటుంబానికి చెందిన వ్యక్తినని తెలిపారు. తన తండ్రి వ్యవసాయం చేస్తూ ప్రతి సంవత్సరం దసరా సమయంలో బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌కు ధాన్యాన్ని తీసుకువచ్చేవారని, ఈ మార్కెట్‌తో తమ కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని గుర్తుచేశారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని కోరారు. ఈ అంశంపై అసెంబ్లీలో కూడా మాట్లాడినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఉదండాపూర్ ప్రాజెక్టు రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్ నిర్మాణాలు పూర్తయితే వేలాది ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని, ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే జడ్చర్ల నియోజకవర్గంతో పాటు నాలుగు మండలాల్లో సాగుభూములు సస్యశ్యామలం అవుతాయని పేర్కొన్నారు. రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.

జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన ఆర్‌అండ్‌బీ రోడ్లలో నియోజకవర్గానికి గణనీయమైన స్థాయిలో రోడ్డు పనులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే గుర్తుచేశారు. రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గానికి మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు.

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగా స్మశానవాటికల కోసం హిందువులకు 5 ఎకరాలు, ముస్లిం మైనార్టీలకు 2 ఎకరాలు, క్రైస్తవ మైనార్టీలకు 2 ఎకరాల స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్ గారిని కోరినట్లు వెల్లడించారు. అలాగే రానున్న వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గారిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి గ్రామంలో అవసరమైన ప్రాంతాలను గుర్తించి ముందుగానే బోర్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌కు త్వరలోనే నూతన పాలకమండలి ఏర్పాటుకు శ్రీకారం చుడతామని ఎమ్మెల్యే తెలిపారు. రైతుల సమస్యలను అర్థం చేసుకుని, రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందించే మంచి వ్యక్తులను మార్కెట్ కమిటీలోకి తీసుకురావడానికి చర్యలు చేపడతామని అన్నారు. రైతుల సంక్షేమం, సాగునీరు, తాగునీరు, రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ జడ్చర్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు స్పష్టం చేశారు.

కుల వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమాలను ఉధృతం చేస్తాం

- సంక్షేమ హాస్టళ్లకు నిధులు కేటాయించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

- కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న



నాగర్‌కర్నూల్, అక్టోబర్ 02 (ప్రజాకలం): కుల వివక్షకు వ్యతిరేకంగా, దళితులు, గిరిజనులు, పేదల హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న తెలిపారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎస్సీ కాంప్లెక్స్ వద్ద కెవిపిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపుల్లి అశోక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంతటి కాశన్న మాట్లాడుతూ 1998 అక్టోబర్ 2న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న 62 రకాల కుల వివక్ష రూపాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. వివక్షకు వ్యతిరేకంగా సాగిన పోరాటాల ఫలితంగా అసెంబ్లీలో చర్చ జరిగి, వివిధ సమస్యల పరిష్కారానికి 106 ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడ్డాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల కేటాయింపు, దళితుల స్మశాన వాటికలకు భూమి వంటి అంశాల్లో కెవిపిఎస్ పోరాటాలు కీలకంగా నిలిచాయని తెలిపారు. జస్టిస్ పున్నయ్య కమిషన్, కోనేరు రంగారావు కమిటీ సిఫారసుల అమలుతో పాటు దళితులు, గిరిజనులు, పేదల హక్కుల కోసం కెవిపిఎస్ నిరంతరం పోరాడుతోందన్నారు. నేటికీ కులం పేరుతో దూషణలు, దాడులు, హత్యలు, కులాంతర వివాహాలు చేసుకున్న వారిపై దాడులు కొనసాగడం ఆందోళనకరమన్నారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, దుస్తులు, ప్లేట్లు, గ్లాసులు, తాగునీరు తదితర కనీస సౌకర్యాలు కల్పించడంతో పాటు మెస్ ఛార్జీలు పెంచాలని అంతటి కాశన్న డిమాండ్ చేశారు. హాస్టళ్ల నిర్వహణకు సరిపడా నిధులు కేటాయించి విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, విద్యార్థుల విద్యా హక్కులను పరిరక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. కుల వివక్షతో పాటు పేదరికం, నిరుద్యోగం దళితుల జీవితాలను మరింత దుర్భరంగా మారుస్తున్నాయని అన్నారు. దేవాలయాల్లో ప్రవేశం నుంచి ఉద్యోగ ప్రదేశాల వరకు వివక్ష కొనసాగడం బాధాకరమన్నారు. రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కులు ప్రతి ఒక్కరికీ అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.

రాజ్యాంగ హక్కులను పరిరక్షించాలి

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు దళితులు, గిరిజనులు, పేదలకు పూర్తిస్థాయిలో అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అంతటి కాశన్న అన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించకుండా ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపుల్లి అశోక్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు, సీఐటీయూ జిల్లా కోశాధికారి పొదిలి రామయ్య, కెవిపిఎస్ నాయకులు కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎనుపోతుల కాశన్న, అంతటి శంకర్, అంతటి మహేష్, వెంకటస్వామి, బోనాసి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి పై తాడిచర్లలో చర్చ

గ్రామ పంచాయతీలో గాంధీజీకి ఘన నివాళులు



మల్హర్, అక్టోబర్ 2 ప్రజాకలం ప్రతినిధి.. మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ బండి స్వామి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. తొలుత గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్మాగాంధీకి నివాళులర్పించారు. అనంతరం గ్రామ ప్రగతికి చేపట్టాల్సిన చర్యలు, అభివృద్ధి అవసరాలపై గ్రామసభలో చర్చించారు. గ్రామాభివృద్ధి ప్రణాళికలో భాగంగా విలేజ్ రిసోర్స్ మ్యాప్‌ను ప్రదర్శించి గ్రామంలోని వనరులు, మౌలిక వనతులు, అభివృద్ధి అవసరాలను ప్రజలకు వివరించారు. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ ప్రగతికి అవసరమైన అంశాలను ప్రణాళికలో పొందుపరచడంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, ఏపీఓ గిరి హరీష్, వార్డు సభ్యులు తిర్రి అశోక్ గౌడ్, కామ బాపు, పమ్మడి నిరంజన్ రావు, మేనం సంగీత రాకేష్, చల్లా మహేందర్, కారోబార్ అజ్మాత్ అలీ, గ్రామ పంచాయతీ సిబ్బంది రామిడి శ్రీనుతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ సిద్ధంతాలను ఆచరించాలి

జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల్ ప్రతినిధి అక్టోబర్ 2 (ప్రజా కలం) : ప్రపంచానికి అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలు అందించిన మహనీయుడు,జాతిపిత ,మహాత్మా గాంధీ జయంతి వేడుకలు గురువారం కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ వారి చిత్ర పటానికి పూలు సమర్పించి,ఘన నివాళులు అర్పించారు.సిద్ధంతాలు,ఆశయాలను అందరూ ఆచరించాలని ఆ మహనీయుని దేశానికి చేసిన సేవలను గుర్తుచేస్తూ కొనియాడారు. దేశానికి స్వతంత్ర్యం రావడానికి అహింస, శాంతి సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని దేశ ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనేలా ఉపన్యాసలిస్తూ, పాదయాత్రలు చేస్తూ దేశ స్వతంత్ర పోరాటంలో ముఖ్య పాత్ర పోషించిన ఆ మహనీయున్ని నిత్యం స్మరించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో, తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ మెరిస్ పాఠశాల ఆధ్వర్యంలో

మిషన్ క్లీన్&గ్రీన్ 2026 కార్యక్రమం



బెల్లంపల్లి, అక్టోబర్ 2 (ప్రజాకలం) ప్రతినిధి మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని సెయింట్ మెరిస్ పాఠశాల ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా "మిషన్ క్లీన్&గ్రీన్ 2026" కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు రెండు వందల మంది పాఠశాల విద్యార్థులతో అధ్యాపకులు కలిసి పట్టణంలోని రద్దీ ప్రాంతాలలో రోడ్లను ఊడ్చి చెత్తా చెదారాలను ఎత్తివేసి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ పూర్ణచందర్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని అందరికీ ఆదర్శంగా నిలవాలని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం పట్ల విద్యార్థులకు సమాజం పట్ల అంకితభావం పరిసరాల పరిశుభ్రత అనే వాటిపై అవగాహన పొందుతారని ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల మేనేజ్మెంట్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎఫ్ఆర్ఓ పూర్ణచందర్, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు సాయి విగ్నేశ్వర్, చైతన్య , సాత్విక్ తదితరులు పాల్గొన్నారు..

అహింసతోనే స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడు గాంధీజీ



జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 2 (ప్రజాకలం) మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.గాంధీజీ చూపిన శాంతి, అహింస, సత్యం మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఎస్పీ అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని, ఆయన ఆశయాలను కొనసాగించడమే ఘన నివాళి అని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎస్బీ ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్, ఆర్ఐలు వేణు, సైదులు, ఆర్ఎస్ఐలు, పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహాత్మా గాంధీకి ఘన నివాళి

- గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఆర్యవైశ్యులు

ఎండపల్లి అక్టోబర్ 02 : (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని రాజారాం పల్లి గ్రామం లో మహాత్మా గాంధీ జయంతి వేడుకల ను పురస్కరించుకొని శుక్రవారం రోజున ఆర్య వైశ్యుల ఆధ్వర్యం లో రాజారాంపల్లి లోని రాజరాజేశ్వర కిరాణం ముందు గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగినది. అనంతరం ప్రయాణికులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమం లో వెల్గటూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాయించు సదా సదాశివ్ గుప్తా, లడ్డు సెట్, రవి, కిరణ్, చంద్రశేఖర్ గుప్తా, సంతోష్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, లక్షణ్ గుప్తా, గంప సంతోష్ గుప్తా, లక్ష్మణ్ గుప్తా, ఇరుకుల్ల సంతోష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



ధర్మారం మండల కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలు

- విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బొల్లి స్వామి

ధర్మారం అక్టోబర్ 02 : (ప్రజా కలం ప్రతినిధి) మండల కేంద్రంలో శుక్రవారం రోజున గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి ఆధ్వర్యం లో గాంధీ జయంతిని పురస్క రించుకొని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

గాంధీ జయంతిని ఉద్దేశించి బొల్లి స్వామి మాట్లాడుతూ గాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో రకాల పోరాటాలు నిర్వహించి ఆంగ్లేయులతో పోరాటం చేసి అనేక రకాల ఉద్యమాలు అహింస పద్దతి లో సత్యగ్రహే ఆయుధం గా భారత దేశ ప్రజల శ్రేయస్సు కోరి ప్రజల అభ్యున్నతి కోసం స్వేచ్ఛ స్వతంత్రాల కోసం స్వాభి మానం ఆర్థిక స్వేచ్ఛ కోసం స్థిరమైన అభివృధి జరగాలంటే స్వయం పాలనా అవసరం అనే ఉద్దేశము తో జాతీయ కాంగ్రెస్ స్థాపన చేసే ఆంగ్లేయులు దోపిడీకి ఎట్టి చాకిరీలు ఎన్నో ఇబ్బందులు బాధల నుండి వీరి సంకెళ్ళ నుండి దేశాన్ని విముక్తి చేయడమే నా ముందు ఉన్న ఏకైక లక్ష్యం ఇ దేశం కోసం నా ప్రజల బానిస విముక్తి కోసం దేశ స్వాతంత్ర్యం కోసం నా జీవితం పోయిన పర్వా లేదు అని తుపాకులు లాంటి దెబ్బలకి బయట పడకుంట పోరాటం చేసిన పోరాట యోధుడు మహాత్మా గాంధీ జాతీయ కాంగ్రెస్ ఉద్యమం ఫ్రెంచ్ విప్లవం రష్యా విప్లవం మహత్తరమైన ఉద్యమం జరిగి విముక్తి



చెందినయా. ఇంగ్లీషు వారు అతనిని బొంబాయిలోని ఎర్రవాడ జైల్లో నిర్బంధించినా వెనుకడుకు వేయకుండ ముందుకు పోయిన మహా శక్తి ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రూప్ల నాయక్, కాశీపెల్లి రాజేశం, జనగామ తిరుపతి, నారా రాజేందర్, రాగుల లింగయ్య, సోగల పొచమల్లు, పాలకుర్తి రాజేశం, ఉపసర్పంచ్ మల్లేశం, మేడవేణి తిరుపతి, మోకెనపల్లి నర్సయ్య, సోగల తిరుపతి పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులే దేశ ప్రతిష్ఠను పెంచేది

- చిన్న నాటి నుంచే పిల్లలకు క్రీడలపై ఆసక్తి పెంచాలి




మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి అక్టోబర్ 2 (ప్రజా కలం): గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేస్తారని నిజామాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి, రాష్ట్ర అబ్జర్వర్ రాజా గౌడ్, జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి అన్నారు. కోరుట్ల మినీ స్టేడియంలో నిర్వహించిన అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ పోటీలను వారు సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచే పిల్లల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంచాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తే విద్యార్థుల్లో శారీరక, మానసిక దృఢత్వం పెంపొందుతుందని తెలిపారు. హైదరాబాద్‌లో నవంబర్ 14, 16 తేదీల్లో జరగనున్న అంతర్ జిల్లాల పోటీలకు ఎంపిక చేసేందుకు కోరుట్లలో ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే ఈ నెల 11న కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జరిగే సబ్‌జూనియర్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ప్రతిభ కనబరిచిన చిన్నారులను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో అండర్-10, అండర్-12, అండర్-14, అండర్-16 బాలబాలికల విభాగాల్లో మొత్తం 340 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. రన్నింగ్, లాంగ్‌జంప్, షాట్‌పుట్, జావెలిన్ త్రో తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచి విజయం సాధించిన క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు, మెరిట్ సర్టిఫికెట్లు, పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గజలి రాందాస్, బి. కొమురయ్య, ఎం. ప్రశాంత్, రవీందర్, సీహెచ్. శంకర్, ఎం. రాజు, ప్రకాశ్, సాగర్, ఎం. కార్తీక్, జిల్లా క్రీడా ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు నవీన్ కుమార్, సీనియర్ క్రీడా ఉపాధ్యాయుడు గంగాధర్ పాల్గొన్నారు.

జ్వరాలపై ఆందోళన అవసరం లేదు

సీజనల్ వైరల్ ఫీవర్లే.. డెంగ్యూ, మలేరియా కేసులు నిర్ధారణ లేదు.

మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి అక్టోబర్ 02 (ప్రజాకలం):- మెట్‌పల్లి మండలంలో ప్రస్తుతం నమోదవుతున్న జ్వరాలు ప్రధానంగా సీజనల్ వైరల్ ఫీవర్లు, ఫ్లూ తరహా లక్షణాలతో కూడిన జ్వరాలేనని మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి తెలిపారు. డెంగ్యూ, మలేరియా కేసులు నమోదైనట్లు ఇప్పటివరకు నిర్ధారణ కాలేదని స్పష్టం చేశారు. ప్రజలు అనవసరంగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాల పరిధిలో జ్వరాలతో వచ్చే రోగులకు అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనుమానాస్పద జ్వర కేసులను గుర్తించి, అవసరమైన వైద్య పరీక్షలు చేయడంతో పాటు చికిత్స అందిస్తూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో ఇంటింటా జ్వర సర్వే నిర్వహిస్తూ, జ్వర లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వైద్య సిబ్బందికి సమాచారం అందిస్తున్నట్లు తెలిపారు. దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రత, నీరు నిల్వ ఉండకుండా చూడటం వంటి చర్యలను నిరంతరం చేపడుతున్నామని వెల్లడించారు. ప్రస్తుతం మండలంలో పరిస్థితి అదుపులోనే ఉందని డాక్టర్ అంజిత్ రెడ్డి తెలిపారు. అయితే జ్వరం, తీవ్రమైన ఒళ్లు నొప్పులు, తలనొప్పి, శ్వాస సంబంధిత లక్షణాలు వంటి సమస్యలు ఉంటే స్వయంగా మందులు వాడకుండా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రజల ఆరోగ్య భద్రత కోసం వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉందని, సీజనల్ వ్యాధులపై నిరంతర పర్యవేక్షణతో పాటు నివారణ చర్యలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.

ప్రపంచానికి మార్గదర్శకుడు మహాత్మా గాంధీ

- దేశానికి మార్గదర్శకుడు లాల్‌బహదూర్ శాస్త్రి

- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి అక్టోబర్ 2 (ప్రజాకలం) జాతిపిత మహాత్మా గాంధీ కేవలం భారతదేశానికే కాకుండా ప్రపంచానికే మార్గదర్శకుడని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బుధవారం మెట్‌పల్లి పట్టణంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా మెట్‌పల్లి పట్టణంలోని ఖాదీ కార్యాలయంలో మహాత్మా గాంధీ విగ్రహానికి జువ్వాడి కృష్ణారావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. కుల, మతాల పేరుతో ప్రజలు విడిపోకుండా ఐకమత్యంతో జీవించాలన్నదే మహాత్ముడి ఆకాంక్ష అని పేర్కొన్నారు.

అనంతరం మెట్‌పల్లి పాత బస్టాండ్‌లోని దివంగత మాజీ ప్రధానమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని జాతీయ రహదారిపై ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి, అరపేటలోని మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, ఖాదీ ఉద్యోగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్ఎస్‌యూఐ, యువజన, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాత్మునికి మహమ్మద్ అజీమ్ నివాళి



జగిత్యాల్ ప్రతినిధి అక్టోబర్ 2 (ప్రజాకలం) అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నాడు జగిత్యాల పట్టణంలో జరిగిన జయంతి కార్యక్రమంలో మెట్పల్లి ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ పాల్గొని గాంధీ విగ్రహంకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.

గాంధీ చూపిన శాంతి ,అహింస, సత్యం మార్గాలను ప్రతి ఒక్కరు అనుసరించాలి:

- బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి రమేష్...



బెల్లంపల్లి టౌన్, అక్టోబర్ 2,(ప్రజాకలం) ప్రతినిధి.

మంచిర్యాల జిల్లా,బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతిపిత మహాత్మా గాంధి జయంతి నీ ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ కార్యాలయం ఆవరణలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి రమేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీ చేసిన సేవలు మరువలేనివని, ఆయన చూపిన శాంతి, అహింస, సత్యం మార్గాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే ఘన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ఆచరణీయం

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

మంచిర్యాల జిల్లా//ప్రజాకలం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2,

జాతిపిత మహాత్మాగాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ఆచరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు



జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని, సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహం వంటి ఆచరణీయ సిద్ధాంతాలను అనుసరించి స్వతంత్రాన్ని సాధించారని తెలిపారు. మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యనిష్ఠ, నిరాడంబర జీవనం, దేశ సేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని తెలిపారు. సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం పెంపొందించడంతో పాటు ప్రజాసేవలో నిజాయితీ, బాధ్యత, పారదర్శకత వంటి విలువలను పాటించాలని, గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన, సమానత్వం కలిగిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాషాను సన్మానించిన లిమ్రా సానిటరీ సభ్యులు



మెట్ పల్లి టౌన్ ప్రతినిధి అక్టోబర్ 02 (ప్రజాకలం):- కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషాను పట్టణానికి చెందిన లిమ్రా సానిటరీ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం పాషాను కలిసి పూలమాల, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పాషా మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి, పార్టీతో పాటు ప్రజలకు మరింత సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆరిఫ్, అబ్దుల్, మతిన్, సయ్యద్, జావిద్, రహీముద్దీన్, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల ఇండికా టాక్సీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడిగా సలీమ్



జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 2 (ప్రజాకలం) జగిత్యాల ఇండికా టాక్సీ డ్రైవర్స్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా సలీమ్ ఎన్నికయ్యారు. శుక్రవారం నిర్వహించిన యూనియన్ ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా మహ్మద్ అజర్, ఉపాధ్యక్షుడిగా ఫెరోజ్ ఖాన్, కోశాధికారిగా షాహిద్ ఖాదర్ ను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన బాధ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు పరస్పరం స్వీట్లు పంపిణీ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. నూతన కార్యవర్గం డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన భాద్యులు వెల్లడించారు.

ప్రజా కలం
శనివారం, అక్టోబర్ 3, 2026

కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్

అమెరికా వెళ్లాలి.. డాలర్ డ్రీమ్స్ నెరవేర్చుకోవాలి' అని భారత్‌లోని సగటు యువతలో చాలామంది ఆశపడుతూ ఉంటారు. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ట్రంప్ అక్కడి విదేశీ విద్యార్థులు, యువత ఆశలపై నీళ్లు చల్లడం ప్రారంభించారు.ఒకప్పుడు ఇంజినీరింగ్ పూర్తయిందంటే అమెరికాలో ఓ.. ఆ తర్వాత అక్కడే ఉద్యోగం. ఇదే లక్ష్యంగా వేలాది మంది విద్యార్థులు భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేసేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి క్రమంగా మారుతోంది. అమెరికా వీసా నిబంధనల్లో మార్పులు, అక్కడి ఉద్యోగ మార్కెట్‌లో అనిశ్చితి, విదేశీ విద్యపై పెరుగుతున్న ఖర్చులు.. ఇవన్నీ విద్యార్థులను మరోసారి ఆలోచించేలా చేస్తున్నాయి.ఇంజినీరింగ్ విద్యార్థుల్లో కొంతకాలంగా కనిపిస్తున్న కొత్త ట్రెండ్ ఇదే. గతంలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌ను ఒక ఆప్షన్‌గా మాత్రమే చూసిన విద్యార్థులు.. ఇప్పుడు దానినే మొదటి ప్రాధాన్యతగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది.అమెరికాలో ఓ కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి వెళ్లడం కంటే.. స్వదేశంలోనే ఉద్యోగం సంపాదించి రెండుమూడేళ్లు అనుభవం పొందితే ఎలా ఉంటుందనే ఆలోచన పెరుగుతోంది. ముఖ్యంగా కుటుంబంపై భారీ ఆర్థిక భారం పడకుండా ఉండటం, ఉద్యోగ భద్రత ఉండటం విద్యార్థులను క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ వైపు మళ్లిస్తోంది.ఈ మార్పు విద్యార్థుల ఆలోచనల్లోనే కాదు.. ఇంజినీరింగ్ కాలేజీల్లోనూ కనిపిస్తోంది. గతంలో చివరి ఏడాదిలో ప్లేస్‌మెంట్ కోసం సిద్ధమయ్యే విద్యార్థులు.. ఇప్పుడు రెండో సంవత్సరం నుంచే కోడింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ ప్రిపరేషన్‌పై దృష్టి పెడుతున్నారు.క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లకు ముందుగానే రిజిస్టర్ చేసుకుంటున్నారు. విదేశీ విద్యకు వెళ్లే ముందు ఉద్యోగం దొరికితే.. ఆ తర్వాత పరిస్థితులను బట్టి తదుపరి నిర్ణయం తీసుకోవచ్చని భావిస్తున్నారు.కానీ ఇక్కడా సవాళు తప్పడం లేదు!విద్యార్థులు క్యాంవన్ ఉద్యోగాల వైవు మొగ్గుచూపుతున్నప్పటికీ.. రిక్రూట్‌మెంట్ మార్కెట్ మాత్రం అంత ఆశాజనకంగా కనిపించడం లేదు. గత మూడేళ్లలో అనేక కాలేజీల్లో క్యాంవన్‌కు వచ్చే కంపెనీల సంఖ్య తగ్గినట్లు విద్యాసంస్థలు చెబుతున్నాయి.ఒకప్పుడు కొన్ని కాలేజీలకు 50 నుంచి 80 వరకు కంపెనీలు వచ్చేవని, ప్రస్తుతం కొన్ని చోట్ల ఆ సంఖ్య 20 నుంచి 30కి పడిపోయిందని చెబుతున్నారు. దీంతో ఉద్యోగం కావాలనే డిమాండ్ పెరుగుతున్న సమయంలో.. ఉద్యోగ అవకాశాల సంఖ్య మాత్రం తగ్గడం విద్యార్థులకు మరో సవాలుగా మారుతోంది.క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో మరో సమస్య కూడా విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తోంది. కొన్ని కంపెనీలు విద్యార్థులను ఎంపిక చేసి ఆఫర్ లెటర్లు ఇచ్చినప్పటికీ.. వెంటనే ఉద్యోగంలోకి తీసుకోకుండా నెలల తరబడి జాయినింగ్‌ను వాయిదా వేస్తున్న ఘటనలు కనిపిస్తున్నాయి.దీంతో ఉద్యోగం వచ్చిందనే సంతోషం ఉన్నా.. వాస్తవంగా ఎప్పుడు పని ప్రారంభిస్తామనే అనిశ్చితి విద్యార్థులను వెంటాడుతోంది. కొన్ని ప్రముఖ విద్యాసంస్థల్లోనూ ఇలాంటి ఆలస్యాలపై కంపెనీలకు సంబంధించి చర్యలు తీసుకున్న సందర్భాలు ఉండటం ఈ సమస్య తీవ్రతను తెలియజేస్తోంది.అయితే విద్యార్థులు పూర్తిగా అమెరికా కలను వదులుకున్నారని చెప్పలేం. విదేశాల్లో చదువుకోవాలనే ఆసక్తి ఇంకా ఉంది. కానీ 'ముందు ఉద్యోగం.. తర్వాత విదేశీ ప్రయాణం' అనే వ్యూహం మాత్రం బలపడుతోంది.ఇండియాలో రెండుమూడేళ్లు పనిచేసి అనుభవం సంపాదించిన తర్వాత అమెరికా లేదా ఇతర దేశాలకు వెళ్లాలని కొందరు విద్యార్థులు భావిస్తున్నారు. ప్రారంభంలో జీతం తక్కువగా ఉన్నా.. చేతిలో ఉద్యోగం, అనుభవం ఉండటం వల్ల భవిష్యత్ నిర్ణయాలు తీసుకోవడం సులభమవుతుందని వారు భావిస్తున్నారు.ఒకప్పుడు విదేశీ విద్య అంటే అధిక జీతం, అమెరికా ఉద్యోగం, సెటిల్‌మెంట్ అనే కల కనిపించేది. ఇప్పుడు విద్యార్థులు రిస్క్, ఖర్చు, వీసా, ఉద్యోగ భద్రత వంటి అంశాలను కూడా లెక్కలోకి తీసుకుంటున్నారు.అందుకే అమెరికా వెళ్లడమే కెరీర్ విజయానికి ఏకైక మార్గం కాదనే భావన బలపడుతోంది. స్వదేశంలోనే మొదటి ఉద్యోగం సంపాదించి.. నైపుణ్యాలు పెంచుకుని.. అనుభవంతో తర్వాత విదేశీ అవకాశాలను పరిశీలించడం కొత్త కెరీర్ వ్యూహంగా మారుతున్నట్లు కనిపిస్తోంది.హెచ్-1బీ వీసా చార్జీలు అనూహ్యంగా పెంచడమే కాక, విద్యార్థి వీసాలపై వచ్చే వారిపై కఠిన నిబంధనలు విధించారు. దీంతో అక్కడ ఉంటున్న ఇండియన్స్ సహా ఇతర దేశస్థులకు ఉద్యోగ అవకాశాలు తగ్గడమే కాక, ఆ దేశానికి వచ్చే విదేశీ విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నది. హెచ్-1బీ వీసా కింద నియామకాలు తగ్గించి స్థానికులనే నియమించుకోవడం మెల్లిగా ప్రారంభించాయి. డాలర్ల సంపాదన లక్ష్యానికి ట్రంప్ దెబ్బకొట్టడంతో అమెరికాకు వెళ్లే భారత విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. పోనీ ఎలాగోలా వెళ్దామని దరఖాస్తు చేసుకున్న వారిలో చాలామంది విద్యార్థుల వీసా దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయి. వీసాల తిరస్కరణ డాటాను పరిశీలిస్తే.. ప్రాంతాల వారీగా వాటిలో అసమానతలు పెరుగుతున్నాయన్న విషయం వెల్లడవుతున్నది. దీనివల్ల అమెరికాలో విద్యావకాశాలు యోగ్యత, ప్రతిభ కంటే భౌగోళిక పరిస్థితుల వల్లే ఎక్కువగా ప్రభావితమవుతున్నాయా? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి.అమెరికా విద్యావకాశాల విషయంలో ప్రాంతీయఅంతరం పెరుగుతున్నదని ఒక నివేదిక వెల్లడించింది. భారత దేశం సహా పాకిస్థాన్, నేపాల్, ఫిలిప్పీన్స్, కెన్యా, బ్రెజిల్, మెక్సికో, వియత్నాం, అర్జెంటీనా లాంటి గ్లోబల్ సౌత్ దేశాల నుంచి వచ్చే విద్యార్థి వీసా దరఖాస్తుదారులు, యూరప్, ఉత్తర అమెరికా నుంచి వచ్చే వారితో పోలిస్తే అధిక తిరస్కరణను ఎదుర్కొంటున్నారు. భారత స్టూడెంట్ల వీసా తిరస్కరణ ఇలా2023- 36%, 2024-53%, 2025-61% 2025 ఫిబ్రవరి నాటికి అమెరికాలో 3,78,787 మంది మన విద్యార్థులు ఉండగా, 2026 ఫిబ్రవరి నాటికి ఆ సంఖ్య 3,52,644కు తగ్గిపోయింది. మొత్తంగా చూస్తే.. అమెరికా కలకు పూర్తిగా తెరపడకపోయినా, ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రాధాన్యతలు మాత్రం మారుతున్నాయి.







జర్నలిస్టుల హక్కుల కోసం గాంధీ విగ్రహం వద్ద నిరసన

ఆరు డిమాండ్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలి

టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి.

జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేత



జగిత్యాల ప్రతినిధి
అక్టోబర్ 2 (ప్రజాకలం):

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి లు డిమాండ్ చేశారు.ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు గాంధీ జయంతి సందర్భంగా జగిత్యాల మంచినీళ్ల బావి వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏ ఓ కిషన్ కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి లు మాట్లాడుతూ.. బెంగళూరులో జరిగిన ఐజేయూ కార్యవర్గ సమావేశంలో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని సమావేశం ఆందోళన వ్యక్తం చేసిందన్నారు. మీడియా రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మీడియా సిబ్బందికి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, రద్దు చేసిన చట్టాల స్థానంలో జర్నలిస్టుల చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వత్రికా స్వేచ్ఛను పరిరక్షించడంతో పాటు మీడియా కార్మికుల సామాజిక, ఆర్థిక భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నిలిపి వేసిన రైల్వే పాసులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న నిర్మాణాత్మక, చట్టపరమైన సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న తరహాలో హెల్త్ కార్డులు మంజూరు చేసి క్యాష్‌లెస్ వైద్య చికిత్స అందించాలని టీయూడబ్ల్యూజే నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, డిజిటల్ మీడియా కమిటీ సభ్యులు టీవీ సూర్యం, దాడుల కమిటీ సభ్యుడు ఆదిల్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, అల్లే రాము, హైదర్, రమణారెడ్డి, జిల్లా కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శులు చంద్రశేఖర్, రాజకుమార్, నరేశ్, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, రాయికల్, ధర్మపురి, కొడిమ్యాల, గొల్లపెల్లి, మల్యాల, సారంగాపూర్, బీర్పూర్ మండలాల ప్రెస్ క్లబ్ బాధ్యులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, శశిధర్, బూరం సంజీవ్, మొహమ్మద్ అజీమ్, వినోద్, మల్లేశం, గోపి, వరప్రసాద్, గంగ మల్లయ్య, రాజకుమార్, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరీశ్, నరేశ్, సాజిద్ పాషా, గౌస్, శంకర్ గౌడ్, మనోజ్, యూనియన్ సీనియర్ నాయకులు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన మీడియా కమిషన్ రక్షణ చట్టం తెవాలి

- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లవర్జుల వంశీ విద్యానంద్,నారాయణదాసు అశోక్

- జర్నలిస్టులకు ఉచిత వైద్యం,ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

- నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన.. వినతి పత్రాల అందజేత



పెద్దపల్లి,అక్టోబర్ 02 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి) ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ -ఐజేయూ జాతీయ కార్యవర్గ సమావేశం తీసుకున్న కీలక నిర్ణయం మేరకు,మహాత్మా గాంధీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని టీయూడబ్ల్యూజే-ఐజేయూ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పాత్రికేయుల డిమాండ్ల దినం కార్యక్రమాన్ని నిర్వహించారు.సమాజంలో నిరంతరం వార్తల సేకరణ కోసం కష్టపడే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని,వారి హక్కులను సమర్థవంతంగా పరిరక్షించాలని కోరుతూ ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమంలో భాగంగా ముందుగా జిల్లా కేంద్రంలోని గాంధీజీ విగ్రహానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి,నివాళులర్పించారు. అనంతరం సమాజం కోసం ప్రాణాలు అర్పించిన అమర జర్నలిస్టుల స్మారకార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు.జర్నలిస్టుల హక్కులు మరియు భద్రతను తక్షణమే కాపాడాలంటూ పాత్రికేయులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకుని సంబంధిత అధికారులకు తమ డిమాండ్లతో కూడిన సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు.

ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే-ఐజేయూ జిల్లా అధ్యక్షులు మల్లవర్జుల వంశీ విద్యానంద్,జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణదాను అశోక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభమైన పత్రికారంగం, మీడియా సిబ్బంది రక్షణ కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రంగంలోకి దిగి రక్షణ చర్యలు తీసుకోవాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు.సాంకేతికత వేగంగా విస్తరిస్తున్న నేటి డిజిటల్ యుగానికి అనుగుణంగా నూతన సమగ్ర మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై పెరుగుతున్న భౌతిక దాడులను సమర్థవంతంగా అరికట్టేందుకు పటిష్టమైన ప్రత్యేక కేంద్ర రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని కోరారు.కొత్తగా అమల్లోకి తెచ్చిన కార్మిక కోడ్ల వల్ల నష్టపోయిన 1955, 1958 నాటి చట్టబద్ధ రక్షణలను పునరుద్ధరించాలని స్పష్టం చేశారు.దాదాపు రెండు దశాబ్దాలుగా నిలిచిపోయిన వేతన సవరణలను దృష్టిలో ఉంచుకుని,ప్రింట్, ఎలక్ట్రానిక్,డిజిటల్ రంగాల్లో పనిచేస్తున్న అన్ని విభాగాల మీడియా ఉద్యోగులకు వర్తించేలా నూతన వేతన మండలిని తక్షణమే ఏర్పాటు చేయాల డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన స్పష్టమైన హామీ మేరకు జర్నలిస్టులకు ఇళ్ళు,ఇళ్ల స్థలాల సమస్యను తక్షణమే పరిష్కరించాలని సూచించారు.ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే ప్రింట్,ఎలక్ట్రానిక్,డిజిటల్ మీడియా జర్నలిస్టులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా నగదు రహిత వైద్య సేవలు అందించేందుకు వీలుగా హెల్త్ కార్డులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.గ్రామీణ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే పాత్రికేయులందరికీ ఆర్టీసీ బస్సులలో పూర్తి ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. రైల్వే పాసులను పునరుద్ధరించాలని కోరారు. జర్నలిస్టుల సుదీర్ఘకాల డిమాండ్లను వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని,లేనిపక్షంలో భవిష్యత్తులో జిల్లావ్యాప్తంగా శాంతియుత పద్ధతిలో పెద్ద ఎత్తున పోరాటాలు,ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే-ఐజేయూకు చెందిన ప్రింట్,ఎలక్ట్రానిక్,డిజిటల్ మీడియాకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు, నియోజకవర్గ,మండల స్థాయి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జీవో నంబర్ 25 ను రద్దు చేయాలి : జిల్లా అధ్యక్షుడు మహేష్ గౌడ్

ఎస్జీటీల సమస్యలపై గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేత



గొల్లపల్లి అక్టోబర్ 02 ప్రజా కలం ప్రతినిధి : మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి ఎస్ జి.టి.యు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి మహేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎస్జీటీల కు గుదిబండగా మారిన జీవో నెంబర్ 25 ను రద్దు చేయాలనీ విద్యార్థుల సంఖ్య తో సంబంధం లేకుండా తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఒక ప్రధానోపాధ్యాయాన్ని కేటాయించాలి. గాంధీజీ కలలుగన్న స్వరాజ్యంలో పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సందుపట్ల రమేష్ నాంపల్లి హరికృష్ణ, భక్తుల రమేష్ , కె .శ్రీనివాస్, ఎస్ .శ్రీధర్,పి సంతోష్ , ఈ శివ టి.పవన్ కుమార్,టి రాజేష్ కుమార్ ,కటకం సంతోష్ ,అనుమల నరేందర్, వి సంతోష్ ,శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యదర్శి, ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి అక్టోబర్ 02 (ప్రజాకలం):-ఇటీవల కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, జిల్లా ఉపాధ్యక్షుడు ఖలీద్‌లను జమైతుల్ ఉలమా మెట్‌పల్లి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సంఘ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాషా, ఖలీద్‌లను పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనారిటీలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. మైనారిటీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జమియత్ ఉలమా మెట్‌పల్లి అధ్యక్షుడు ఖారీ మహమూద్-ఉల్-హసన్ సాహిబ్, మదరసా అరబియా తజ్వీద్-ఉల్-ఖురాన్ నాజిమ్ మౌలానా అబ్దుల్ హమీద్ సాహిబ్, జమియత్ ఉలమా మెట్‌పల్లి ఉపాధ్యక్షుడు హాఫిజ్ అబ్దుల్ అజీజ్ సాహిబ్, ప్రధాన కార్యదర్శి ముఫ్తీ అబూ బకర్ సిద్ధిఖ్ సాహిబ్, కోశాధికారి హాఫిజ్ ఉస్మాన్ సాహిబ్ తదితరులు పాల్గొన్నారు.

అహింసా సిద్ధాంతాలే సమాజానికి శ్రీరామరక్ష

-ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కన్వీనర్ కొలిపాక శ్రీనివాస్

పెద్దపల్లి,అక్టోబర్ 02:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పూజ్య బాపూజీ చూపిన శాంతి,అహింసా సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అనుసరించాలని,ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ కొలిపాక శ్రీనివాస్ పిలుపునిచ్చారు.జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం పట్టణ కేంద్రంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ఉన్న గాంధీజీ విగ్రహానికి ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో అహింసే ఆయుధంగా బ్రిటీష్ పాలనను గడగడలాడించిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు.నేటి సమాజంలో శాంతి,సహనం,మానవతా విలువలు ఎంతో అవసరమని,ప్రతి ఒక్కరూ గాంధీజీ బాటలో నడుస్తూ సమసమాజ స్థాపనకు కృషి చేయాలని సూచించారు.దేశ ప్రగతికి గాంధీజీ ఆశయాలే మార్గదర్శకాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పెద్దపల్లి పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్‌కుమార్,కౌన్సిలర్ కొలిపాక సంపత్, సీనియర్ నాయకులు కుక్క అశోక్,కుక్క కనకరాజు,ఎండీ షఫీ,నూనె వెంకటేష్,కుక్క అభినవ్,తిరుమల్ రావు,పార్టీ స్థానిక నాయకులు,యువకులు పాల్గొన్నారు.



జల్ జీవన్ మిషన్‌పై ప్రజలకు అవగాహన

మల్లాపూర్ , అక్టోబర్ 2 (ప్రజా కలం ప్రతినిధి)రాఘవపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సర్పంచ్ తోట శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా నీటి సంరక్షణ, సద్వినియోగం, నీటి వృథా నివారణపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై గ్రామసభలో చర్చించారు. వాతావరణ పరిస్థితుల్లో మార్పుల నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. జల్ జీవన్ మిషన్ ద్వారా అందుతున్న నల్లా నీటిని సురక్షితంగా వినియోగించుకోవాలని సూచిస్తూ “ఆర్ఓ వాటర్ వద్దు.. నల్లా నీరు ముద్దు” అనే సందేశంతో ప్రజలకు అవగాహన కల్పించారు. నీటిని పొదుపుగా వినియోగిస్తూ భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడుకోవాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ తార, ఏఈ మహేష్, వ్యవసాయ శాఖ ఏడీఏ రమేష్, ఏఓ లావణ్య, ఏఈఓ రంజిత్, పంచాయతీ కార్యదర్శి మోహన్ నాయక్, ఉపసర్పంచ్ మద్దెల నర్సయ్య, వార్డు సభ్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కేసీఆర్ కేటీఆర్ కొప్పుల చిత్రపటాలకు పాలాభిషేకం

-కళ్యాణ లక్ష్మి పథకం ప్రారంభించి నేటికీ 12 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా



ఎండపల్లి, అక్టోబర్ 02 : (ప్రజా కలం ప్రతినిధి)

మండల కేంద్రం లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో కళ్యాణ లక్ష్మి పథకం ప్రారంభించి నేటి కి 12 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్ర పటాల కు పాలా భిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వన్నెల దామోధర్ రెడ్డి, రామడుగు రాజేష్, మారం జలంధర్ రెడ్డి, గాదం భాస్కర్, మేరుగు జానీ, అల్లే వెంకటేష్ యాదవ్, మేకల రాజేశం, పడిదం వెంకటేష్, ఉప్పు రాజయ్య, తనుగుల జగన్, కేషవ్, ముక్తి చందు, గంగాధరి రాజేశం ముంజాల మంగ, మహిళా కార్యకర్తలు, పలు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరెంట్‌తో జాగ్రత్త.. రైతు ప్రాణం బలి!

- ఏబీ స్విచ్ సరిచేస్తూ విద్యుత్ షాక్.. మద్దెలబండలో విషాదం

గద్వాల ప్రతినిధి, అక్టోబర్ 2, ప్రజా కలం: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మద్దెలబండ గ్రామంలో శుక్రవారం విషాద ఘటన చోటుచేసుకుంది.



గ్రామానికి చెందిన బాపన్ భాయ్ వీరన్న (47), సన్నాఫ్ బుడ్డన్న విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. ఏఎస్ఐ ఈశ్వరయ్య తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం 6:30 గంటల సమయంలో వీరన్న తన పొలం వద్దకు వెళ్లాడు. అక్కడ కరెంటు మీటర్‌లో మంటలు చెలరేగుతుండటాన్ని గమనించాడు. దీంతో తన పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న ఏబీ స్విచ్‌ను సరిచేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. పక్క పొలానికి చెందిన వ్యక్తి వెంటనే గమనించి వీరన్నను ఆటోలో మద్దెలబండకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య పద్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు. మృతుడికి భార్య పద్మమ్మతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విద్యుత్ పరికరాల వద్ద రైతులు అప్రమత్తంగా ఉండాలి.. విద్యుత్ సరఫరా నిలిపివేసిన తర్వాతే మరమ్మతులు చేపట్టాలి.

గాంధీ, శాస్త్రి ఆశయాలే ఆదర్శం

బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు




గద్వాల ప్రతినిధి । అక్టోబర్ 2 । ప్రజా కలం

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి విగ్రహాలకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ.. సహనం, శాంతియుత మార్గం ద్వారా మాత్రమే సమాజంలో శాశ్వతమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ అనుసరించిన అహింసా మార్గం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు, స్వయంపాలన, గ్రామ స్వరాజ్య సాధనలో గాంధీజీ ఆశయాలు నేటికీ మార్గదర్శకంగా ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా ‘జై జవాన్.. జై కిసాన్’ నినాదంతో దేశ ప్రజల్లో స్ఫూర్తి నింపిన లాల్ బహదూర్ శాస్త్రి సేవలను స్మరించుకున్నారు.నిరాడంబరత, నిజాయితీ, దేశభక్తికి లాల్ బహదూర్ శాస్త్రి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. దేశం కోసం వారు చేసిన సేవలు, త్యాగాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య భద్రత కోసం రోడ్డెక్కిన వర్కింగ్ జర్నలిస్టులు

క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలి - పోస్ట్‌కార్డులతో ప్రభుత్వానికి విజ్ఞప్తి



రుద్రంగి, అక్టోబర్ 02,(ప్రజాకలం ప్రతినిధి)

అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం వెంటనే క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు మంజూరు చేసి, వారికి మెరుగైన వైద్య భద్రత కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఖఐజెజీ ఎ-143), తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా ఆధ్వర్యంలో శుక్రవారం సిరిసిల్లలో పోస్ట్‌కార్డు ఉద్యమం నిర్వహించారు.జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని సిరిసిల్ల పట్టణంలోని గాంధీ విగ్రహానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విగ్రహం ఎదుట జర్నలిస్టులకు హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని నినాదాలు చేశారు. జర్నలిస్టులు, వారి కుటుంబాల వైద్య అవసరాలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని కోరారు. అనంతరం జర్నలిస్టులు సిరిసిల్ల హెడ్ పోస్టాఫీసుకు చేరుకుని ప్రత్యేకంగా పోస్ట్‌కార్డులపై తమ డిమాండ్‌ను వ్యక్తపరిచారు. “అర్హులైన జర్నలిస్టులందరికీ క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి” అనే ప్రధాన డిమాండ్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డులను పంపించారు. జర్నలిస్టులు విధి నిర్వహణలో ఎదుర్కొనే ఒత్తిళ్లు, ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని వారి ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఎలాంటి నగదు చెల్లింపులు లేకుండా ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందే విధంగా క్యాష్‌లెస్ హెల్త్ కార్డు సదుపాయాన్ని త్వరితగతిన అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా వైద్య భద్రత అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు, అలాగే జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సంక్షేమ అంశాలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సామల గట్టు, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ రెడ్డి, అనిల్ రావు, పరశురాం, కంటాల విజయ్,పట్టణ అధ్యక్షుడు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి రఘువీర్, మల్లిక్,కాశీ, తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరసయ్య, ప్రధాన కార్యదర్శి నయ్యద్ అలీ,ఫహద్ పాషా,ఇమ్రాన్,నయీం, బాలరాజు,బాబు,సలీం,నాగరాజు, అస్లాం, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

బీరోలులో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

- ప్రతి ఇంటికీ తడి, పొడి చెత్త బుట్టల పంపిణీ

గద్వాల ప్రతినిధి । అక్టోబర్ 2 । ప్రజా కలం

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం బీరోలు గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి, స్వచ్ఛ భారత్ దివస్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గ్రామ సర్పంచ్ గౌని కవిత అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ పథకంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికీ తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు చెత్త బుట్టలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గౌని కవిత మాట్లాడుతూ.. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛ భారత్ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. బీరోలు గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని అన్నారు. ఇళ్ల నుంచి వెలువడే చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి, పొడి చెత్తగా వేరు చేసి పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు.అదేవిధంగా బాల్యవివాహాల నిర్మూలనకు గ్రామస్థాయి నుంచి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాల్యవివాహాల వల్ల విద్య, ఆరోగ్యం, భద్రత, భవిష్యత్తుపై కలిగే ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బాలల రక్షణలో తల్లిదండ్రులు, సమాజం కీలక



పాత్ర పోషించాలని సూచించారు.

ఈ సందర్భంగా బీరోలు గ్రామాన్ని బాల్యవివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు తీర్మానం చేసి, బాల్యవివాహాల నిర్మూలనకు సామూహిక ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిష్టన్న, ఉప సర్పంచ్ పరశురాం నాయుడు, వార్డు సభ్యులు సత్యమ్మ, మాసుంబి, గడ్డం రాముడు, కావేరి రాజు, బండ్లయ్య, జములమ్మ, కవిత, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మి, వీఓఏ తులసి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రమేష్ నాయుడు, మాజీ ఎంపీటీసీ రాధా బీచుపల్లి, శ్రీరాములు, హోటల్ నర్సింహులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


గాంధీ మార్గమే దేశానికి దిక్సూచి, రోగులకి పండ్ల పంపిణి


జాతిపిత ఆశయాలను ఆచరించడమే ఆయనకు నిజమైన నివాళి


స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ పాత్ర చిరస్మరణీయం: కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఈగ దామోదర్

అక్టోబర్ 2 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట)

జాతిపిత మహాత్మాగాంధీజీ 157వ జయంతిని పురస్కరించుకుని వర్ధన్నపేట పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఈగ దామోదర్ ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి రాజేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోశాల వెంకన్నగౌడ్, ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య ఎ ఎమ్ సి డైరెక్టర్ కొండేటి మహేందర్,తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈగ దామోదర్ మాట్లాడుతూ.. భారత దేశానికి స్వాతంత్ర్యం రావడంలో స్వాతంత్ర్య సమరయోధుల పాత్ర కీలకమని మా తండ్రి గారైన ఈగ వెంకట మల్లు మిగతా వారిని సైతం స్మరించుకోవడం భాధ్యతగా భావిస్తున్నానన్నారు.







భారత స్వాతంత్ర్యోద్యమంలో మహాత్మాగాంధీజీ పాత్ర అత్యంత కీలకమైందన్నారు. అహింస, సత్యం అనే ఆయుధాలతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య పోరాటాన్ని ప్రజా ఉద్యమంగా మలిచిన మహోన్నత వ్యక్తి గాంధీజీ అని కొనియాడారు. దేశ ప్రజల హక్కులు, గౌరవం, స్వేచ్ఛ కోసం తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు.“గాంధీజీ చూపిన మార్గం మనకు మార్గదర్శకం.. ఆయన సూచనలు మనకు దిక్సూచి.. ఆయన బోధనలు మనల్ని నన్మార్గంలో నడిపించే వెలుగుబాట” అని ఈగ దామోదర్ పేర్కొన్నారు. గాంధీజీ జయంతిని కేవలం ఒక వేడుకగా కాకుండా ఆయన ఆశయాలను గుర్తుచేసుకునే రోజుగా ప్రతి ఒక్కరూ భావించాలని నూచించారు. సమాజంలో పేదలు, బలహీనవర్గాలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలవడం ద్వారా గాంధీజీ మానవతా విలువలను ఆచరణలో చూపించవచ్చన్నారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను అందించడం ద్వారా మానవతా సేవకు చిన్న అడుగు వేశామని తెలిపారు.

గాంధీజీ జీవితం.. తరతరాలకు స్ఫూర్తి

సాధారణ కుటుంబంలో జన్మించిన మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ.. సత్యం, అహింసను తన జీవిత సూత్రాలుగా మలుచుకుని ప్రపంచ చరిత్రలోనే ప్రత్యేక స్థానాన్ని సంపాదించారని దామోదర్ అన్నారు. దక్షిణాఫ్రికాలో వివక్షకు వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించి, అనంతరం భారత దేశానికి తిరిగి వచ్చి స్వాతంత్ర్యోద్యమానికి నాయకత్వం వహించారని గుర్తుచేశారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకు ని, వారి మధ్యే ఉంటూ పోరాటాలు నడిపిన గాంధీజీ జీవితం నేటి తరానికి ఆదర్శమన్నారు. స్వాతంత్ర్యం సాధించిన తర్వాత కూడా సమాజంలో సమానత్వం, సోదరభావం, సామాజిక న్యాయం నెలకొనాలని ఆయన కలలు కన్నారని తెలిపారు. గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందన్నారు.ప్రతి భారతీయులు సోదరభావంతో జీవించాలనే మహాత్మ గాంధీ సూచించిన మేరకు దామోదర్ చిన్ననాటి ప్రాణ స్నేహితుడైన దీకొండ యుగేందర్ పుట్టినరోజు ని పురస్కరించుకొని వారి కార్యాలయంలో పట్టణ నాయకుల, ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావత్ శిభారాని రాజేందర్, మండల అధ్యక్షులు పోశాల వెంకన్నగౌడ్,ఎ ఎమ్ సి చైర్మన్ నరకుడు వెంకటయ్య,పి ఎ సి యస్ డైరెక్టర్ కొండేటి మహేందర్,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య,కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, దేవేందర్, మహిళా నాయకురాలు లింగం రజితారెడ్డి, వివిధ డివిజన్ల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు,ఐత సుధాకర్ వెంకటనర్సు, కుమార్,బాబూలాల్,వెంకట్ గౌడ్, సోహైల్,కొండేటి మధు,కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది, పట్టణ ప్రజలు, రోగులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ ఆశయాలే దేశాభివృద్ధికి మార్గదర్శకం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల ప్రతినిధి । అక్టోబర్ 2 । ప్రజా కలం

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని చింతలపేటలో జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ ప్రపంచానికి శాంతి, అహింసా మార్గాలను చూపిన మహనీయుడని కొనియాడారు. దేశ ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. తన జీవితాంతం శాంతి, అహింసా సిద్ధాంతాలను ఆచరించి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప వ్యక్తి గాంధీజీ అని పేర్కొన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని గాంధీజీ ఆకాంక్షించారని తెలిపారు. గ్రామ పంచాయతీలు బలోపేతం కావాలని, గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని, స్వచ్ఛ భారత్ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేటి యువత మహాత్మా గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని శాంతి, అహింస, సత్యం, సేవా భావంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దళిత జర్నలిస్టు ఫోరం మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ

గద్వాల ప్రతినిధి । అక్టోబర్ 2 । ప్రజా కలం

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో దళిత జర్నలిస్టు ఫోరం 11వ మహాసభలకు సంబంధించిన పోస్టర్లను శుక్రవారం గ్రామ సర్పంచ్ వై. శైలజ శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. సంగారెడ్డి జిల్లాలో అక్టోబర్ 7న నిర్వహించనున్న ఈ మహాసభలకు సంబంధించిన పోస్టర్లను సర్పంచ్ చేతుల మీదుగా విడుదల చేశారు.దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ నాయకత్వంలో ఈ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. తిరుమలేష్ అభ్యర్థన మేరకు సర్పంచ్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వై. శైలజ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి పాలకుల దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. దళిత జర్నలిస్టుల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చాపకండ్ల కర్రెన్న, పంచాయతీ కార్యదర్శి బసిరెడ్డి, వార్డు సభ్యులు బి. హరిణ్ కుమార్, రవి, అగ్రికల్చర్ ఏఈఓ పుష్ప, ఏఎన్ఎంలు సురేఖ, మరియమ్మ, ఆశా వర్కర్లు పి. భారతి, ఎస్. కాంతమ్మ, జ్యోతి, అంగన్వాడీ టీచర్లు వరలక్ష్మి, లక్ష్మీదేవి, పార్వతమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ఎల్లంపేట గ్రామంలో అంగన్‌వాడీ చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం



మరిపెడ, ప్రతినిధి ప్రజాకలం న్యూస్ అక్టోబర్ 2 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అంగన్‌వాడీ చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని ఎల్లంపేట గ్రామపంచాయతీలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గండి రాధమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు అల్పాహారం అందించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతోపాటు వారి ఆరోగ్యం, ఎదుగుదలకు అవసరమైన పోషక విలువలపై అవగాహన కల్పించారు. చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన ఎదుగుదలకు దోహదపడుతుందని సిబ్బంది తెలిపారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గుండా శ్రీదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉషారాణి, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

హనుమకొండ, అక్టోబర్ 2:-(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని హనుమకొండలోని కాంగ్రెస్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనుగాల వెంకటరామిరెడ్డిలతో కలిసి వరంగల్ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మోహన్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ ఆశయాలు, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్, అజీజ్ ఖాన్ దర్గా సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు హరీష్ రెడ్డి సదానందం జిల్లా నాయకులు పోలేపల్లి బుచ్చి రెడ్డి పాటు కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్: 02అక్టోబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):
గజ్వేల్ పట్టణంలోని మల్లన్నసాగర్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీ లక్ష్మాపూర్



11వ వార్డుకు చెందిన మాజీ వార్డు మెంబర్ చెన్న నవీన్ గౌడ్ గుండెపోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా నవీన్ గౌడ్ మృతిపట్ల వంటేరు ప్రతాప్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతుని మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు.దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.నవీన్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ,ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ కొలిచేలిమి స్వామి,నవాజ్ మీరా,బిక్షపతి గౌడ్,శ్రీనివాస్, పరశురాములు, సత్యనారాయణ,బాలముత్యం తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అక్టోబర్ 4న శంషాబాద్ ఓబీసీ సభను విజయవంతం చేయాలి

ఓబీసీ సెల్ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు జంగా రెడ్డి పిలుపు



చేవెళ్ల, అక్టోబర్ 02 : ఈ నెల 4న శంషాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ఓబీసీ సభను విజయవంతం చేయాలని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఓబీసీ సెల్ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు జంగా రెడ్డి పిలుపునిచ్చారు.ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ సభ విజయవంతానికి కృషి చేయాలని కోరారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ''ఓబీసీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ఈ ఓబీసీ సభను తలపెట్టింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున ఓబీసీలను తరలించి సభను దిగ్విజయం చేయాలి. బీసీలకు కేంద్ర ప్రభుత్వం ఏమీ చేయలేని దుస్థితిలో ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే అన్ని వర్గాల వారికి హక్కులు కల్పించింది. కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు న్యాయం జరుగుతుంది. రాహుల్ గాంధీ ప్రధాని అయితే దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం'' అని అన్నారు.ఈ సమావేశంలో గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమంతా వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య, షాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పర్షరాములను పరామర్శించిన - దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి.

దుబ్బాక ప్రజాకలం అక్టోబర్ 02.

రాయపోల్ మండల కేంద్రానికి చెందిన ఒకటో వార్డు సభ్యుడు, రజక సంఘం రాష్ట్ర నాయకుడు గౌరీగారి పర్షరాములు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం ఆర్వీఎం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో పాటు వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. పర్షరాములకు ధైర్యం చెబుతూ అధైర్యపడవద్దని, తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ, యువజన విభాగం రాష్ట్ర నాయకులు రాజిరెడ్డి, గల్వ దయాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు

గాంధీ మార్గాలను ఆదర్శంగా తీసుకోవాలి

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాల దుర్గాప్రసాద్, ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య.

దుబ్బాక ప్రజాకలం అక్టోబర్ 02.

గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాల దుర్గాప్రసాద్, ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంతోపాటు తిమ్మక్‌పల్లి గ్రామంలో గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి



నివాళులర్పించారు. అనంతరం తిమ్మక్‌పల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా తొడంగి ప్రశాంత్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అహింసా మార్గంలో గాంధీజీ సాగించిన స్వాతంత్ర్య ఉద్యమాన్ని స్మరించుకున్నారు. స్వచ్ఛత, సామాజిక సమానత్వం, గ్రామ స్వరాజ్యం కోసం ఆయన చేసిన కృషిని గుర్తుచేశారు. నూతన కమిటీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని దుర్గాప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశోక్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పాల రామాగౌడ్, ప్రధాన కార్యదర్శి గోపాల్, కార్యదర్శి ఉప్పరి రాజు, కోఆర్డినేటర్ గుంటి నర్సింలు, ఏఎంసీ డైరెక్టర్లు బాకీ మల్లేశం, ఇప్ప మల్లేశం, ఆత్మ కమిటీ డైరెక్టర్ జానీగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దయాకర్, ప్రధాన కార్యదర్శి పావని నరేష్, కార్యదర్శి ఇంద్రకరణ్‌తోపాటు వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

గిరిజనుల హక్కుల కోసం నిరంతరం పనిచేయాలి

బీజేపీ మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి గిరిజన మోర్చా మండల అధ్యక్షుడిగా కేతావత్ మోహన్ నాయక్ నియామకం

మహేశ్వరం , అక్టోబర్ 02 :

గిరిజనుల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసి అందుబాటులో ఉండాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని పెద్దమ్మతల్లి తండాకు చెందిన కేతావత్ మోహన్ నాయక్‌ను గిరిజన మోర్చా మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన మోహన్ నాయక్ మాట్లాడుతూ.. ''గిరిజనుల సమస్యల కోసం, తండాల అభివృద్ధి కోసం పోరాటం చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను. నన్ను నమ్మి గిరిజన మోర్చా మండల అధ్యక్షుడిగా బాధ్యత అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులకు, మండల అధ్యక్షుడికి ధన్యవాదాలు'' అని తెలిపారు.



జర్నలిస్టులకు క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలి

-ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వైద్య సౌకర్యాలు కల్పించాలి
-టీయూడబ్ల్యూజే గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షుడు నవీన్ కుమార్
-పోస్ట్‌కార్డు ఉద్యమంలో పాల్గొన్న గజ్వేల్ జర్నలిస్టులు



గజ్వేల్: 02అక్టోబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి): తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించిన పోస్ట్‌కార్డు ఉద్యమానికి సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలో అనూహ్య స్పందన లభించిందని టీయూడబ్ల్యూజే హెచ్-143 గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షుడు గరిదాస్ నవీన్ కుమార్ తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు కూడా క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు మంజూరు చేయాలనే డిమాండ్‌తో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతిసాగర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పోస్ట్‌కార్డు ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలోని జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి జర్నలిస్టులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోస్ట్‌కార్డులపై జర్నలిస్టుల సమస్యలను రాసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పంపించారు.ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన జర్నలిస్టులకు స్వరాష్ట్రంలోనూ అన్యాయం జరుగుతోందని అన్నారు.జర్నలిస్టుల ఆరోగ్యాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. క్యాష్‌లెస్ హెల్త్ కార్డుల మంజూరుతో పాటు అక్రిడిటేషన్ కార్డుల విషయంలోనూ జర్నలిస్టులకు ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో ప్రారంభమైన పోస్ట్‌కార్డు ఉద్యమాన్ని మండల కేంద్రాల్లోనూ కొనసాగిస్తామని ఆయన తెలిపారు. జర్నలిస్టుల కు క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ గజ్వేల్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి 50కి పైగా పోస్ట్‌కార్డులు పంపినట్లు నవీన్ కుమార్ వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డి,కోశాధికారి చెక్కల రమేష్,టీఈఏంజెయూ గజ్వేల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సాయిబాబా,సభ్యులు ఆఫ్రోద్దీన్, జహంగీర్, కరుణాకర్,ఇప్ప నర్సింలు, మల్లేశం,రాజు,నర్సింలు,రనూల్, శంకర్,నజీర్,మురళి,గణేష్, సత్యనారాయణ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జాలిగామలో అంగన్ మిలన్ సేవ కార్యక్రమం

చిన్నారులకు అరటి పండ్లు,బిస్కెట్లు పంపిణీ



గజ్వేల్ మండలం: 02అక్టోబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదిన ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా గజ్వేల్ మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో జాలిగామ గ్రామంలో 'అంగన్ మిలన్ సేవ' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన బీజేపీ నాయకులు కేంద్రంలో ఉన్న వసతులు, సౌకర్యాలు, చిన్నారులకు అందుతున్న సేవలు, పోషకాహారం తదితర అంశాలను అంగన్‌వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం అంగన్‌వాడీ సిబ్బందిని సత్కరించి, చిన్నారులకు అరటి పండ్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి ఎల్కంటి సురేష్,మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యుడు వంజరి రాజు,మండల ప్రధాన కార్యదర్శి ఇవ్వ స్వామి,మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి,మండల లీగల్ సెల్ కన్వీనర్ కర్నాల శ్రీనివాస్,మండల నాయకులు రమేష్ గౌడ్,ఈశ్వర్ చారి,చింటూ,మనోహర్,నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

18వ వార్డులో సేవా కార్యక్రమాల్లో సందీప్ కుమార్

దుర్గామాత విగ్రహం అందజేత - జెండా పూజలో పాల్గొన్న సందీప్



గజ్వేల్: 02అక్టోబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణంలోని 18వ వార్డులో నిర్వహిస్తున్న పలు సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో బీజేపీ ఎండోమెంట్ సెల్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ కాశమైన సందీప్ కుమార్ పాల్గొంటున్నారు.ఇందులో భాగంగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాల కోసం ఆయన విగ్రహాన్ని అందించారు.ఈ సందర్భంగా నిర్వహించిన దుర్గామాత జెండా పూజ కార్యక్రమంలో కాలనీవాసులతో కలిసి సందీప్ కుమార్ పాల్గొన్నారు.గతంలోనూ వార్డులో ఉచిత వైద్య శిబిరాలు,బతుకమ్మ వేడుకలు,వినాయక నవరాత్రి కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో యంగ్‌స్టార్ యూత్ సభ్యులు,వార్డు సభ్యులు, మహిళలు,కాలనీవాసులు పాల్గొన్నారు.

దాతర్‌పల్లిలో అంగన్ మిలన్ సేవ

చిన్నారులకు అరటి పండ్లు,బిస్కెట్ల పంపిణీ

గజ్వేల్ మండలం: 02అక్టోబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా గజ్వేల్ మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో దాతర్‌పల్లి గ్రామంలో అంగన్ మిలన్ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన నాయకులు అక్కడి వసతులు,చిన్నారులకు అందుతున్న సేవలు,పోషకాహారం తదితర వివరాలను సిబ్బందిని అడిగి



తెలుసుకున్నారు.అనంతరం అంగన్‌వాడీ టీచర్ దొబ్బల సుజాతను సత్కరించి,చిన్నారులకు అరటి పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు,గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలను తెలుసుకోవడంతో పాటు,చిన్నారులతో కొంత సమయం గడిపి వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి బారు అరవింద్,బీజేవైఎం మండల అధ్యక్షుడు జూపల్లి సాయికిరణ్,సిద్దిపేట జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సిల్వేరి కుంకుమారాణి, ఉపాధ్యక్షురాలు ఆలేటి సుమతి,జిల్లా కార్యవర్గ సభ్యురాలు స్వరాజ్యలక్ష్మి, గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ టౌన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంతూరి మమత,గ్రామస్తులు దొబ్బల మల్లయ్య,జూపల్లి యాదగిరి, గర్భిణులు,బాలింతలు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ చూపిన అహింసా సత్యమార్గమే సమాజానికి శ్రీరామరక్ష - బింగి స్వామి

గజ్వేల్: 02 అక్టోబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

మహాత్మా గాంధీ చూపిన అహింసా, సత్యమార్గం సమాజానికి శ్రీరామరక్ష వంటిదని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి అన్నారు.మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బింగి స్వామి మాట్లాడుతూ సత్యం,అహింస సిద్ధాంతాలతో మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చారని గుర్తుచేశారు.గాంధీజీ ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.నమాజంలో శాంతి,సామరస్యం,సోదరభావం పెంపొందించేందుకు గాంధీ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజల పక్షాన నిలబడి నిజాన్ని నిర్భయంగా వెల్లడించడమే గాంధీజీ స్ఫూర్తికి నిజమైన నివాళి అని బింగి స్వామి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మరాఠి కృష్ణమూర్తి, సంఘపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.





జిల్లెలగూడలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

డివిజన్ అధ్యక్షులు చల్ల బల్ రెడ్డి
సిద్దల శ్రీశైలం, ఏడు దొడ్ల సురేందర్ రెడ్డి

మహేశ్వరం,అక్టోబర్ 02,(ప్రజా కలం)

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఈ రోజు 58, డివిజన్ 59 డివిజన్ 60 డివిజన్ అధ్యక్షులు చల్లా బల్ రెడ్డి , సిద్దల శ్రీశైలం, ఏడు దొడ్ల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లెలగూడ కట్ట పైన ఉన్న మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిద్దల దశరథ్, పాండు గౌడ్, పైల శేఖర్ రెడ్డి, గజ్జల రామచందర్, పోరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, సంతోష్ కుమార్, విజయ్ యాదిరెడ్డి, ఓంకార్, శ్రీనివాస్ నేత, కాల కుమార్, వెంకటేష్, భాస్కర్, మీర్పేట్ సోషల్ మీడియా బావోజు సిద్దేశ్వర చారి, మురళి, పరశురాం, సైదులు, సురేందర్ , రవీందర్, కుత్తడి సుధాకర్, శ్యామ్, తిరుపతయ్య, దయాకర్, అమరేందర్, నరసింహలు, వెంకటేష్, శ్రీనివాస్, శివ, నందు,కార్యకర్తలు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

నూతన యువ, కిసాన్ మోర్చా అధ్యక్షులకు ఘన సన్మానం

బాధ్యతలు స్వీకరించిన నాయకులను అభినందించిన కాశమైన సందీప్ కుమార్

గజ్వేల్: అక్టోబర్ 2 (ప్రజా కలం ప్రతినిధి):

గజ్వేల్ పట్టణ భారతీయ జనతా యువ మోర్చా, కిసాన్ మోర్చా నూతన అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని సిద్దిపేట జిల్లా



ఎండోమెంట్ సెల్ కన్వీనర్ కాశమైన సందీప్ కుమార్ ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన యువ,కిసాన్ మోర్చా అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రేజ్ఞాపూర్ పట్టణ బీజేపీ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్,జిల్లా కౌన్సిల్ సభ్యుడు చెప్యాల వెంకట్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్, మండల ప్రధాన కార్యదర్శి బారు అరవింద్, కర్ణాల శ్రీనివాస్,సురేష్ బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాత్ముడి మార్గమే నిత్య నూతనం

అమీన్‌పూర్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

పటాన్ చేరు అక్టోబర్ 2 (ప్రజా కలం) ప్రతినిధి

సత్యం, అహింస, శాంతి మార్గాలతో స్వాతంత్ర్య ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన మహాత్మా గాంధీ ఆశయాలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని గాంధీ విగ్రహం వద్ద అమీన్‌పూర్ పట్టణ అధ్యక్షుడు శశిధర్ రెడ్డితో కలిసి కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ పాత్ర చిరస్మరణీయమని, శాంతి, అహింసనే ఆయుధాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడని కొనియాడారు. మహిళా సాధికారత, అట్టడుగు వర్గాల అభ్యున్నతి, గ్రామ స్వరాజ్య సాధన కోసం గాంధీజీ చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు. కాంగ్రెస్ పార్టీ గాంధేయ మార్గంలోనే కొనసాగుతోందని, గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ పట్టణ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు రమేష్ యాదవ్, లక్ష్మణ్, దీపక్ గౌడ్, సురేష్ నాయక్, సత్యనారాయణ, కృష్ణ, మల్లేష్, కార్యకర్తలు, మహిళా అధ్యక్షురాలు ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాపూజీకి ఘన నివాళులర్పించారు..



గాంధీజీ బాటలో యువత పయనించాలి

గ్రామ స్వరాజ్యం దిశగా తెలంగాణ పయనం: వంటేరు ప్రతాప్‌రెడ్డి



గజ్వేల్:02 అక్టోబర్
(ప్రజా కలం ప్రతినిధి)

మహాత్మా గాంధీ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని నత్యం,అహింస, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగాలని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. గాంధీజీ జయంతి సందర్భంగా శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మహాత్మా గాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో అహింస, సత్యాగ్రహం వంటి మార్గాలను చూపిన మహాత్మా గాంధీ దేశ ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చారని అన్నారు. సత్యం, అహింస, సామాజిక సమానత్వం, స్వచ్ఛత, స్వావలంబన, గ్రామ స్వరాజ్యం వంటి విలువలను దేశానికి అందించారని పేర్కొన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ,గ్రామాల అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలన దిశగా తెలంగాణలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేసిందని వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. పల్లె ప్రగతి,పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామాలు, పట్టణాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు,హరితహారం, వైకుంఠధామాలు, రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, ఇంటింటికీ తాగునీరు, చెత్త సేకరణ వంటి కార్యక్రమాలు అమలు చేశారని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం, మల్లన్నసాగర్,కొండపోచమ్మసాగర్ వంటి ప్రాజెక్టుల ద్వారా సాగునీటి వసతులను పెంచామని, రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా అందించామని వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు.గాంధీజీ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టడం,స్వీయ నియంత్రణతో జీవించడం, సమాజ సేవకు అంకితం కావడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, సమాజంలో ఐక్యత, శాంతి, సోదర భావాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువత,స్థానిక ప్రజలు పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

గణేష్ మండప నిర్వాహకులకు ఘన సన్మానం

క్రమశిక్షణతో ఉత్సవాలు నిర్వహించిన వారికి గజ్వేల్ పోలీసుల అభినందనలు



గజ్వేల్: 02అక్టోబర్
(ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా,క్రమశిక్షణతో నిర్వహించిన కూరగాయల మార్కెట్, హమాలి సంఘం,వాసవి వినాయక నగర్,మైనమ్మ గుడి, శివాలయం, చిక్కుడు బస్తీ గణేష్ మండపాల నిర్వాహకులను గజ్వేల్ పట్టణ సీఐ రవికుమార్ ఘనంగా సన్మానించారు.గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మండప నిర్వాహకులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సీఐ రవికుమార్ మాట్లాడుతూ డీజేల హోరుకు దూరంగా భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు,కోలాటాలతో భక్తిశ్రద్ధల మధ్య ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. పోలీసుల సూచనలు,నిబంధనలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిమజ్జనాన్ని ప్రశాంతంగా పూర్తి చేసిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.భవిష్యత్‌లోనూ ఇదే స్ఫూర్తితో సంప్రదాయబద్ధంగా, శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు.గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పరిధిలో తొమ్మిది రోజుల పాటు గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగగా, పోలీసుల సూచనల మేరకు నిర్వాహకులు నిర్ణీత సమయాల్లో నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా పూర్తి చేశారు. ఉత్సవాల విజయవంతమైన నిర్వహణకు సహకరించిన పోలీసు, మున్సిపల్,విద్యుత్ శాఖల సిబ్బందికి మండప నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది,గణేష్ మండపాల నిర్వాహకులు,ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మహాత్మ గాంధీ మార్గమే నేటికీ ఆదర్శం

సత్యం, అహింసతోనే సమాజ ప్రగతి: నందారం నరసింహ గౌడ్..



పటాన్‌చేరు, అక్టోబర్ 2 (ప్రజా కలం) ప్రతినిధి :సత్యం, అహింస, శాంతి, సేవా దృక్పథంతో సమాజాన్ని ముందుకు నడిపించాలన్న మహాత్మా గాంధీ ఆశయాలు నేటికీ ఆచరణీయమని అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ ఉపాధ్యక్షుడు నందారం నరసింహ గౌడ్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ పోషించిన పాత్ర చిరస్మరణీయమని, అహింసను ఆయుధంగా మలిచి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చిన మహనీయుడని కొనియాడారు. గ్రామ స్వరాజ్యమే దేశాభివృద్ధికి పునాది అని విశ్వసించిన గాంధీజీ కలలను సాకారం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. యువత శాంతి, సామరస్యం, సేవా భావాలను అలవర్చుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు, వలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు..

గాంధీ ఆశయాలే ఆదర్శం..

ప్రపంచానికి గాంధీ జీవితం స్ఫూర్తిదాయకం..

పటాన్‌చెరు, అక్టోబర్ 2 (ప్రజా కలం) ప్రతినిధి

సత్యం, అహింస మార్గాలతో స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన జాతిపిత మహాత్మా గాంధీ జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.గాంధీ జయంతి సందర్భంగా పటాన్‌చెరు పట్టణంలోని గాంధీ థీమ్ పార్క్‌లో మహాత్మా గాంధీ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సత్యం, అహింస సిద్ధాంతాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన ఆశయాలు, జీవన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. నేటి తరాలకు గాంధీ చరిత్రను పరిచయం చేసేలా గ్రామ పంచాయతీ ఆవరణల్లో, ప్రధాన కూడళ్లలో మహాత్ముడి విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, వెంకటేష్, హమీద్, నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు..





గాంధీ సిద్ధాంతాలే ఆదర్శం..

-సత్యం, అహింసతోనే సమాజంలో శాంతి సాధ్యమని మహమ్మద్ నజీర్ పిలుపు..

పటాన్‌చేరు, అక్టోబర్ 2 (ప్రజా కలం) ప్రతినిధి

దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో సత్యం, అహింసా సిద్ధాంతాలను ప్రధాన ఆయుధాలుగా మలిచి, ప్రపంచానికి శాంతి మార్గాన్ని చూపిన మహాత్మా గాంధీ ఆశయాలు నేటి తరానికి సైతం ఆదర్శప్రాయమని టీడీపీ మైనారిటీ నాయకుడు మహమ్మద్ నజీర్ పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా రామచంద్రాపురంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహమ్మద్ నజీర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం గాంధీజీ అనుసరించిన సత్యం, అహింసా మార్గాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు. సత్యాన్ని మించిన ఆయుధం లేదని, అహింసను మించిన పోరాట మార్గం లేదని గాంధీజీ తన ఆచరణ ద్వారా ప్రపంచానికి చాటిచెప్పారని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన మార్గం కేవలం స్వాతంత్ర్య ఉద్యమానికే పరిమితం కాలేదని, నేటి సమాజంలో శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించేందుకు కూడా ఎంతో అవసరమని మహమ్మద్ నజీర్ అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత గాంధీజీ జీవితాన్ని, ఆయన సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని దేశ సేవలో ముందుకు సాగాలని సూచించారు ఈ కార్యక్రమంలో మెయిన్ కమార్ బాలరాజ్ అర్షద్ పాల్గొన్నారు

జర్నలిస్ట్ ల సమస్యలను పరిష్కరించాలి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి: 02 అక్టోబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

జర్నలిస్ట్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిద్దిపేట టియుడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూతురు రాజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా



గాంధీ చౌక్ వద్ద నిరసన వ్యక్తం చేసి గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారాదులుగా ఉంటూన్నా జర్నలిస్ట్ లకు హెల్త్ కార్డులతో పాటు దేశ వ్యాప్తంగా ఉచిత వైద్య సేవలు అందించాలన్నారు. ముఖ్యంగా నిజాలను వార్తలుగా మలిచి రాసే జర్నలిస్ట్ లపై దాడులు పెరుగుతున్నాయని వారి భద్రత కోసం ప్రత్యేక చట్టం తేవాలాన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ లు ఫయజ్,రఘునందన్,మజ్జు, రంగదాం పల్లి శ్రీనివాస్ గౌడ్ ,సాజిద్ పాషా, మైసారెడ్డి,శ్రీనాథ్,ఇంద్ర శేఖర్, ఇంతియాజ్,మురళి,గిరి,వెంకట్,చందు, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై ముందస్తు పరీక్షలు..

రామచంద్రపురంలో సేవా సంకల్ప్ అభియాన్‌లో ఉచిత వైద్య శిబిరం..

పటాన్‌చెరు, అక్టోబర్ 2 (ప్రజా కలం) ప్రతినిధి

మహిళల్లో క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స అందించాలనే లక్ష్యంతో రామచంద్రపురంలో ఉచిత క్యాన్సర్ పరీక్షల శిబిరం నిర్వహించారు. సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు ఆధ్వర్యంలో రామచంద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.శిశిర ఆసుపత్రి, శ్రేష్ఠ్ ఆసుపత్రుల సహకారంతో మహిళలకు ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. శిబిరాన్ని మాధవనేని రఘునందన్‌రావు ప్రారంభించి మహిళలకు అందుతున్న వైద్య పరీక్షలను పరిశీలించారు. మహిళలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, వైద్యులు శ్రవణ్, సింధూ మాధవనేని, అర్వింద్, స్పందన నల్లగండ్ల పాల్గొన్నారు..



మైలార్‌దేవ్‌పల్లిలో నవరాత్రి ఉత్సవాలకు సిద్ధమైన దుర్గామాత భారీ మండపం

మండప పూజలో పాల్గొన్న బస్తీ పెద్దలు, జయభవాని యూత్ సభ్యులు

ఆర్గనైజర్లు చిట్టికేల నారాయణ, శివకుమార్

రాజేంద్రనగర్ , అక్టోబర్ 02 (ప్రజా కలం):

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ నేతాజీ నగర్ చౌరస్తాలో 18వ వార్షిక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కొలువుదీరనున్న దుర్గామాత భారీ మండపం



ఏర్పాటు పనులు శరవేగంగా సాగుతున్నాయి.గురువారం మండప పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో బస్తీ పెద్దలు సి. హెచ్. కృష్ణగౌడ్, సుధాకర్ గౌడ్, మాధవరెడ్డి, కర్ణాకర్ గౌడ్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ మురళి, వెంకటేశ్ సాగర్ పాల్గొన్నారు.18 ఏళ్లుగా నిర్విరామంగా దుర్గామాత ఉత్సవాలను నిర్వహిస్తున్న జయభవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ఏడాది మరింత భారీ ఎత్తున మండపాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆర్గనైజర్లు చిట్టికేల నారాయణ, శివకుమార్ ఆధ్వర్యంలో ఉత్సవ ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

రాజన్న సన్నిధిలో కబడ్డీ కూత!

- గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం: ఆది శ్రీనివాస్

వేములవాడ, అక్టోబరు 02 (ప్రజా కలం ప్రతినిధి) : గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించి, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. యువత విద్యతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు,రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేములవాడలో నిర్వహిస్తున్న 52వ రాష్ట్రస్థాయి బాలుర, 36వ రాష్ట్రస్థాయి బాలికల కబడ్డీ పోటీలను శుక్రవారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతేతో కలిసి ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఒలింపిక్ జెండాను ఆవిష్కరించి టార్చ్ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 68 జట్లకు చెందిన 1,300 మందికి పైగా క్రీడాకారులు, కోచ్‌లు, మేనేజర్లు, పీఈటీలు, పీడీలు పోటీల్లో పాల్గొం టున్నారని ఆది శ్రీనివాస్ తెలిపారు. నాలుగు రోజులపాటు జరిగే పోటీలకు హాజరైన వారికి వసతి, భోజన సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.

సీఎం కప్‌తో ప్రోత్సాహం..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు చర్యలు చేపడుతోందని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రతిభను వెలికితీసేందుకు సీఎం కప్ ద్వారా 42 రకాల క్రీడలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ నుంచి ఒలింపిక్స్‌లో పతకాలు సాధించే క్రీడాకారులను తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు..

వేములవాడ ప్రాంతానికి కబడ్డీ, వాలీబాల్, ఖోఖో వంటి గ్రామీణ క్రీడలతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. గతేడాది వేములవాడలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించామని, అదే స్ఫూర్తితో ఈ ఏడాది బాలురు, బాలికల కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఉన్నత విద్య, ఉద్యోగాల్లో ప్రయోజనం కలిగేలా ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం



చేసుకోవాలని సూచించారు.పోటీల నిర్వహణలో పోలీస్, రెవెన్యూ, మున్సి పల్ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. క్రీడాకారుల్లో ఉత్సాహం నింపేలా నాలుగు రోజులపాటు పోటీలను పర్యవేక్షిస్తామని తెలిపారు.

పోటీల విజయవంతమైన నిర్వహణకు సహకరిస్తున్న కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, స్థానిక ప్రజలకు అభినందనలు తెలిపారు.

గాంధీ మార్గమే ఆదర్శం!

ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు

- ఐడీఓసీలో నివాళులర్పించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, అక్టోబరు 02 (ప్రజా కలం ప్రతినిధి) : మహాత్మాగాంధీ జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో



ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరంలో మహాత్మాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. సత్యం, అహింస, శాంతి మార్గాలను గాంధీజీ ఆచరణలో పెట్టి దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను నేటి తరానికి తెలియజేస్తూ గాంధీజీ చూపిన బాటలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, మైనింగ్ ఏడీ క్రాంతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మీరాజం, బీసీ సంక్షేమశాఖ అధికారి సౌజన్యతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌లో జర్నలిస్టుల నిరసన ర్యాలీ

గాంధీ విగ్రహానికి వినతిపత్రం



సంగారెడ్డి జిల్లా, ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్02

నారాయణఖేడ్:గాంధీ జయంతిని పురస్కరించు కుని, జాతీయ జర్నలిస్టుల డిమాండ్ల దినోత్సవ సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని ఐబీ గెస్ట్ హౌస్ నుండి జర్నలిస్టులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షులు జి సత్యం మాట్లాడుతూ జర్నలిస్టులపై దేశవ్యాప్తంగా జరుగుతున్న దాడులను అరికట్టి, వారి ఉద్యోగ భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యల పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని వీడాలి.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి.ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు ఇళ్లు మరియు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపజేస్తున్న హెల్త్ కార్డుల విధానం జర్నలిస్టులకు కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు సయ్యద్ ఆసిఫ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఈ. వెంకటేశం, జాయింట్ సెక్రటరీ అబ్దుల్ రాహుఫ్, ఈసీ సభ్యుడు హసీబ్ పాటిల్, నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు హలీం, డివిజన్ అధ్యక్షుడు జీ. సత్యం, ప్రధాన కార్యదర్శి కే. భూమయ్య పాల్గొన్నారు.వీరితో పాటు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు బి. రాములు, ప్రధాన కార్యదర్శి జావిద్, ఉపాధ్యక్షులు జి. విఠల్, అశోక్, కోశాధికారి నాథేక్, జాయింట్ సెక్రటరీలు అంజయ్య, జైపాల్ రెడ్డి, రషీద్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు వీర రెడ్డి, సంతోష్, ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షుడు నిసార్, కోశాధికారి రవీందర్, జాయింట్ సెక్రటరీ అంబదాస్ ,జర్నలిస్టులు రాములు, శ్రీశైలం,వడ్ల వెంకటరమణ,వడ్ల జ్ఞానేశ్వర్,గౌలి మేఘారం , కౌసర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



అయ్యా మహాప్రభూ సీఎం గారూ

జర్నలిస్టులకు క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు ఇవ్వండి!

- పోస్ట్‌కార్డు ఉద్యమంతో ప్రభుత్వానికి జర్నలిస్టుల విజ్ఞప్తి

- అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వైద్య భద్రత కల్పించాలి.



రాజన్న సిరిసిల్ల, అక్టోబరు 02 (ప్రజా కలం ప్రతినిధి)


అయ్యా మహాప్రభూ సీఎం గారూ అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం వెంటనే క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు మంజూరు చేసి, వారికి మెరుగైన వైద్య భద్రత కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (TUWJ H-143), తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ యూనియన్ (టెంజు) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి. రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతీ సాగర్ పిలుపు మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా ఆధ్వర్యంలో శుక్రవారం సిరిసిల్లలో పోస్ట్‌కార్డు ఉద్యమం నిర్వహించారు.జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని సిరిసిల్ల పట్టణంలోని గాంధీ విగ్రహానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం విగ్రహం ఎదుట జర్నలిస్టులకు హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని తెలిపా రు. జర్నలిస్టులు, వారి కుటుంబాల వైద్య అవసరాలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని కోరారు. అనంతరం జర్నలిస్టులు సిరిసిల్ల హెడ్ పోస్టాఫీసుకు చేరుకుని ప్రత్యేకంగా పోస్ట్‌కార్డులపై తమ డిమాండ్‌ను నవోదు చేశారు. ''అర్హులైన జర్నలిస్టులందరికీ క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి'' అనే ప్రధాన డిమాండ్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్ట్‌కార్డులను పంపించారు. జర్నలిస్టులు విధి నిర్వహణలో ఎదుర్కొనే ఒత్తిళ్లు, ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని వారి ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఎలాంటి నగదు చెల్లింపులు లేకుండా ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందే విధంగా క్యాష్‌లెస్ హెల్త్ కార్డు సదుపాయాన్ని త్వరితగతిన అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా వైద్య భద్రత అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు, అలాగే జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సంక్షేమ అంశాలను పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే--టెంజు నాయకులు కోరారు.


జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, హెల్త్ కార్డుల అంశంపై తక్షణ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సామల గట్టు, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ రెడ్డి, అనిల్ రావు, పట్టణ అధ్యక్షుడు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి రఘువీర్, మల్లిక్, తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరసయ్య, ప్రధాన కార్యదర్శి నయ్యద్ అలీ, బాలరాజు, బాబు,నాగరాజు వివిధ మండలాల జర్నలిస్టులు, టియుడబ్ల్యూజే టెంజు జిల్లా నాయకులు, కార్యవర్గ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు, పాల్గొన్నారు.

గాంధీ బాటలోనే సమాజ ప్రగతి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, అక్టోబర్ 02 (ప్రజా కలం ప్రతినిధి) : జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను ఆచరణలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గాంధీజీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా శుక్రవారం వేములవాడ పట్టణంలో వారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం వారు చేసిన సేవలను, త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా మహాత్మాగాంధీ అహింస, సత్యాగ్రహ మార్గాల్లో సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్త్రాల బహిష్కరణ, క్విట్ ఇండియా ఉద్యమం వంటి పోరాటాల ద్వారా ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వాములను చేశారని తెలిపారు.గాంధీజీ పాటించిన సత్యం, అహింస, శాంతి, సౌభ్రాతృత్వం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. యువత మహాత్మాగాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. లాల్‌బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలు కూడా చిరస్మరణీయమని పేర్కొన్నారు. మహనీయుల జీవితం, వారి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆది శ్రీనివాస్ కోరారు. గాంధీ, శాస్త్రి జయంతి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.



గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం దోహదం

ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 2 రేగోడ్: మండలంలోని గజ్వాడ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభకు మెదక్ జిల్లా జెడ్పీ సీఈఓ ఎల్లయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మున్నూరు సరోజన, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్ కలిసి జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన గ్రామసభలో జెడ్పీ సీఈఓ ఎల్లయ్య మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అన్నారు. గ్రామసభల ద్వారా గ్రామాల్లోని సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించు కోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై గ్రామసభలో చర్చించి, ప్రాధాన్యత క్రమంలో పనులను గుర్తించాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో జగన్మోహన్ సింగ్, ఏ ఈ ఓ అంబిక తదితరులు పాల్గొన్నారు.



రావిర్యాల చౌరస్తాలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

26 ఏళ్లుగా గాంధీ జయంతి నిర్వహిస్తున్న గోనెమోని కుమార్

మహేశ్వరం , అక్టోబర్ 02 (ప్రజా కలం):

మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి రావిర్యాల చౌరస్తాలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహం వద్ద 157వ గాంధీ జయంతి



వేడుకలు ఘనంగా నిర్వహించారు. 2000 సంవత్సరంలో ఈ గాంధీ విగ్రహాన్ని గోనెమోని భాషయ్య ప్రతిష్టించారు. నేటికి 26 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన కుమారుడు గోనెమోని కుమార్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, పెద్దలతో కలిసి గాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోనెమోని కుమార్ మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా ప్రతి ఏటా గాంధీ జయంతిని తమ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, ప్రజలతో కలిసి ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గాంధీజీ ఆశయాలు, అహింసా మార్గాన్ని భావితరాలకు తెలియజేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

మల్కాజిగిరి, అక్టోబరు 2 (ప్రజా కలం ప్రతినిధి): మల్కాజిగిరి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మా గాంధీకి ఘన



నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మహాత్మా గాంధీ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి చేసిన సేవలను, ఆయన అనుసరించిన సత్యం, అహింస సిద్ధాంతాలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం, ప్రజలను ఏకం చేసి స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వాములను చేసిన తీరు చిరస్మరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సత్యం, అహింస, శాంతి, సామాజిక ఐక్యత వంటి గాంధీజీ విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. సమాజంలో సేవా భావాన్ని పెంపొందిస్తూ ఐక్యత, సోదరభావం కోసం కృషి చేయడమే గాంధీజీకి నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహేశ్వరంలో ఘనంగా గాంధీ జయంతి విబి జి రామ్ జి గ్రామ సభ

మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ ముఖ్య అతిథిగా స్థానిక ఎంపీడీఓ ఎన్. శారదమ్మ

మహేశ్వరం, అక్టోబర్ 02 (ప్రజా కలం):

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మహేశ్వరం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గాంధీ జయంతి వేడుకలు, వివి జి రామ్ జి గ్రామ సభ సమావేశం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ మునగపాటి నవీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎంపీడీఓ ఎన్. శారదమ్మ హాజరయ్యారు. ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వివి –జి రామ్ జి గ్రామ సభ సమావేశాన్ని నిర్వహించారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ తదితర అంశాలకు సంబంధించి వి బి –జి రామ్ జి నిధుల ద్వారా చేపట్టాల్సిన పనులను గ్రామ సభలో గుర్తించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శారదమ్మ, సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన గ్రామ స్వరాజ్యం, పరిశుభ్రత స్ఫూర్తితో మహేశ్వరం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ సభలో ప్రజలు సూచించిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జొరల రమేష్, వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టమ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి, వత్తుల శాలిని, కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా, జటావత్ రుకేష్, రెవెళ్ల చంద్రమౌళి, మాజీ సర్పంచ్ ఎస్. ఆనందం, నాయకులు కర్రోళ్ల చంద్రయ్య, కాకి ఈశ్వర్, పోల్కం బాలయ్య, కటికల మహేందర్, పోతర్ల సుదర్శన్ యాదవ్, ఆవులకాడి శ్రీశైలం, సున్నం కృష్ణ, కదామోని ప్రభాకర్, మిద్దింటి బీరప్ప, వెటర్నరీ ఏ డి ఏ మోతీలాల్ నాయక్, ఏపిఓ పర్మిలా, పంచాయతీ కార్యదర్శి ఎస్. సుజాత, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



ఓబీసీ కులగణన సాధనకై.. చలో శంషాబాద్

- గొల్లపల్లి రోడ్డులో అక్టోబర్ 4న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ పిలుపు



మహేశ్వరం, అక్టోబర్ 02,(ప్రజా కలం)

మహేశ్వరం, అక్టోబర్ 2: ఓబీసీ కులగణన సాధనకై ఈ నెల 4వ తేదీన శంషాబాద్‌లోని గొల్లపల్లి రోడ్డులో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి మహేశ్వరం మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ఓబీసీలకు సామాజిక న్యాయం కల్పించడంలో కులగణన కీలకమైన అంశమని ఆయన పేర్కొన్నారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయం జరగాలంటే వారి జనాభా, సామాజిక, ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన స్పష్టమైన గణాంకాలు అవసరమన్నారు. బీసీల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. శంషాబాద్‌లో నిర్వహించనున్న ఓబీసీ కులగణన భారీ బహిరంగ సభకు సంబంధించి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభకు పెద్ద ఎత్తున జనసమీకరణ చేయడం, ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ భారీ సంఖ్యలో తరలించడం వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. ఓబీసీల హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం నిర్వహిస్తున్న ఈ భారీ బహిరంగ సభకు మహేశ్వరం మండలం నుంచి వెయ్యి మందికి పైగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలను సభకు తరలించేందుకు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి ఈశ్వర్, కుమార్ యాదవ్, ఆలే కుమార్, వూన యాదయ్య, చాకలి యాదయ్య, యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఓబీసీ కులగణన సాధన కోసం నిర్వహిస్తున్న ఈ భారీ బహిరంగ సభకు మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు.

మహేశ్వరం ఆర్టీసీ డిపోలో ఎన్నికల ప్రచారం

-(బాణం) గుర్తుకు ఓటు వేయాలని కార్మికులకు విజ్ఞప్తి

-యూనియన్ అధ్యక్ష అభ్యర్థి మొగ్గుళ్ల రాజిరెడ్డి

-మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



మహేశ్వరం, అక్టోబర్ 02,(ప్రజా కలం)

ఆర్టీసీ యూనియన్ ఎన్నికల నేపథ్యంలో మహేశ్వరం ఆర్టీసీ డిపోలో ఐఎన్‌టీయూసీ తెలంగాణ వర్క్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యూనియన్ అధ్యక్ష అభ్యర్థి మొగ్గుళ్ల రాజిరెడ్డికి మద్దతుగా ప్రచారం చేపట్టిన నాయకులు, 'బాణం' గుర్తుకు ఓటు వేసి ఆయనను గెలిపించాలని ఆర్టీసీ కార్మికులను కోరారు. ఈ సందర్భంగా మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు నంతకు వెన్నెముకలాంటి వారని అన్నారు. ఎండ, వానను లెక్కచేయకుండా ప్రజలకు రవాణా సేవలు అందిస్తున్న కార్మికుల సమస్యలు, హక్కులు, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసే నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. మహేశ్వరం ఆర్టీసీ డిపోలో రానున్న మూడు నెలల్లో సీసీ రోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చారు.

చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్, ఎన్నికల ఇంచార్జ్ బొంతు రామ్ మోహన్ మాట్లాడుతూ ఆర్టీసీ నంస్థను ముందుకు నడిపించడంలో కార్మికుల పాత్ర కీలకమన్నారు. ఉద్యోగుల సమస్యలు, హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఐఎన్‌టీయూసీ, ఎన్‌డబ్ల్యూయూ, టీఎంయూ, ఎస్‌డబ్ల్యూఎఫ్ మద్దతుతో తెలంగాణ వర్క్స్ యూనియన్ తరఫున అధ్యక్ష అభ్యర్థిగా పోటీ చేస్తున్న మొగ్గుళ్ల రాజిరెడ్డికి మద్దతు ఇవ్వాలని, 'బాణం' గుర్తుకు ఓటు వేయాలని కోరారు. యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ అశ్వద్ధామ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల సమస్యలను బలంగా వినిపించడంతో పాటు వారి హక్కుల పరిరక్షణకు యూనియన్ కృషి చేస్తుందని తెలిపారు. ఎన్నికల్లో ప్రతి కార్మికుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అభ్యర్థి మొగ్గుళ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు, హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పనిచేయడమే తన ప్రధాన లక్ష్యమన్నారు.

డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికల్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఉద్యోగుల భద్రత, వైద్య సదుపాయాలు, మహిళా ఉద్యోగుల సంక్షేమం, డ్యూటీకి సంబంధించిన సమస్యలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసి మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షుడు నడికూడ శివ , యూనియన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ

గాంధీ విగ్రహానికి జర్నలిస్టుల సమస్యలపై వినతి..!

- గాంధీ చూపిన బాటలో జర్నలిస్టుల నిరసన..

-ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి డిమాండ్.



సంగారెడ్డి ప్రతినిధి

అక్టోబర్ 02(ప్రజా కలం):

గాంధీ జయంతి సందర్భంగా జాతీయ జర్నలిస్టుల డిమాండ్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ ప్రాంగణంలో గల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి జర్నలిస్టులు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే--ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల హక్కులు, భద్రత, సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు. మీడియా రంగాన్ని సమగ్రంగా సమీక్షించి, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా విధాన నిఫారసులు చేసేందుకు సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు, మీడియా సిబ్బంది, వార్తా సంస్థలను దాడులు, బెదిరింపులు, అణచివేత నుంచి రక్షించేందుకు ప్రత్యేక కేంద్ర చట్టం తీసుకురావాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన 1955, 1958 చట్టాల నిబంధనలను పునరుద్ధరించి ఉద్యోగ భద్రత, పని గంటల పరిమితి, వివాదాల పరిష్కారం, ఉద్యోగం నుంచి తొలగించినప్పుడు న్యాయమైన పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ఉద్యోగులకు పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా వేతనాలు అందించేందుకు కొత్త వేతన బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని, సంగారెడ్డి జిల్లాలోనూ అర్హులైన ప్రతి జర్నలిస్టుకు స్థలం ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు ఆరోగ్య సేవలను పునరుద్ధరించి, తక్షణమే హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లాలో అక్రిడిటేషన్ కార్డులు అందని అర్హులైన జర్నలిస్టులందరికీ కార్డులు జారీ చేయాలని ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వాలు స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర నాయకుడు జోగిపేట యాదగిరి, వెంకటరెడ్డి, సంఘం జిల్లా కోశాధికారి అన్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం, శ్రీనాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ విల్సన్, ఉలవల రాజు, అంజయ్య, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి, సుమన్, చిన్న మధ్యతరహా పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు సిద్ధిక్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చవాన్, కోశాధికారి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు నజీర్, సీనియర్ జర్నలిస్టు మధుసూదనాచారి, రథసారథి సీతయ్యో సంతోష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు విజయరాజు, వరంజ్యోతి, నాగరాజుగౌడ్, ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్, ఇతర నేతలు సంతోష్, సత్యం, సాక్ష్యం శ్రీనివాస్, నవీన్, పటాన్చెరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పత్తి నరసింహ ప్రధాన కార్యదర్శి యాదగిరి, బొల్లారం నాయుడు, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ 157 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

మహాత్మా గాంధీ ఆశయాలు అందరికీ ఆదర్శప్రాయం - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, ప్రతినిధి అక్టోబర్ 02 (ప్రజా కలం):

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య సాధన కోసం మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహ మార్గాలను అనుసరించి ప్రజలను ఏకతాటిపైకి తీసుకు వచ్చారని అన్నారు. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, గ్రామ స్వరాజ్యం వంటి మహాత్మా గాంధీ ఆశయాలు అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కలెక్టరేట్ ఏ ఓ, సిబ్బంది ,తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘనంగా నివాళు లర్పించారు.



సైదాబాద్‌లో ఆర్.ఎస్. బ్రదర్స్ 20వ షోరూమ్

దసరా వేళ కుటుంబ సభ్యులందరికీ వైవిధ్యమైన వస్త్ర శ్రేణులు

సంతోష్‌నగర్, అక్టోబరు 2 (ప్రజా కలం ప్రతినిధి)

వస్త్ర రంగంలో సుదీర్ఘ ప్రస్థానం కొనసాగిస్తున్న ఆర్.ఎస్. బ్రదర్స్ 20వ మెగా షోరూమ్ సైదాబా ద్‌-- సంతోష్‌నగర్ సర్కిల్‌లో గురువా రం ప్రారంభమైంది. ప్రముఖ సినీనటి నిధి అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరై షోరూమ్‌ను ప్రారంభించారు. కార్యక్ర మానికి స్థానికులు, వస్త్ర ప్రియులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సంద ర్భంగా నిధి అగర్వాల్ మాట్లాడుతూ.. “విశ్వసనీయత, సంప్రదాయ విలువలు, అధునాతన ఫ్యాషన్లకు ఆర్.ఎస్. బ్రదర్స్ నిలువెత్తు ప్రతిబింబం” అని పేర్కొన్నారు.

అన్ని తరాల వారికి వస్త్ర శ్రేణులు

కుటుంబంలోని వివిధ తరాల అభిరుచులు, అవసరాలకు అనుగుణంగా మహిళలు, పురుషులు, చిన్నారులకు సంబంధించిన పలు రకాల వస్త్ర శ్రేణులను షోరూమ్‌లో అందుబాటులో ఉంచినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. నాణ్యత, వైవిధ్యం, అందుబాటు ధరలకు ప్రాధాన్య మిస్తున్నట్లు పేర్కొన్నారు.

పి. వెంకటేశ్వర్లు, ఎస్. రాజమౌళి, టి. ప్రసాదరావు, స్వర్గీయ పి. సత్యనా రాయణలు నెలకొల్పిన ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థ వినియోగ దారుల ఆదరణతో విస్తరిస్తూ 20వ షోరూమ్‌కు చేరుకుందని తెలిపారు.

నిర్వాహకుల మాటల్లో..

ఆర్.ఎస్. బ్రదర్స్ ఫౌండర్‌--చైర్‌పర్సన్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడు తూ, వినియోగదారుల ఆదరణతో 20వ షోరూమ్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. సైదాబాద్, పరిసర ప్రాంతాల ప్రజల అభిరుచులకు అనుగుణంగా వస్త్రాలను అందిస్తామని తెలిపారు.

ఫౌండర్--మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. రాజమౌళి మాట్లాడుతూ.. కొత్త షోరూమ్‌లో వివిధ డిజైన్లు, ఫ్యాషన్ వస్త్రాలు అందుబాటులో ఉంటాయని



చెప్పారు.ఫౌండర్--హోల్‌టైమ్ డైరెక్టర్ టి. ప్రసాదరావు మాట్లాడుతూ.. స్థానిక ప్రజల అభిరుచులను దృష్టిలో ఉంచుకుని సంతోష్‌నగర్ సర్కిల్‌లో షోరూమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

దసరా సందర్భంగా ప్రత్యేక కలెక్షన్లు

దసరా నవరాత్రులు, ఆశ్వీయుజ మాస వివాహ వేడుకలను పురస్కరించుకుని మహిళలు, పురుషులు, చిన్నారుల కోసం ప్రత్యేక వస్త్ర శ్రేణులను అందు బాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళలకు కంచి పట్టుచీరలు, ఫ్యాన్సీ చీరలు, చేనేత వస్త్రాలతోపాటు వివాహ వేడుకలకు అనువైన కలెక్షన్లు, పురుషులకు కుర్తాలు, ఎత్నిక్ వేర్, ఫార్మల్, కాజువల్ దుస్తులు, చిన్నారులకు పండుగ వేడుకలకు అనువైన వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు కూడా అందుబాటులో ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

వేద సంస్కృతికి పెద్దపీట

బ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి..

పటాన్‌చెరు, అక్టోబర్ 2 (ప్రజా కలం) ప్రతినిధి

వేదాలు, శాస్త్రాలు, సనాతన ధర్మం, భారతీయ సంస్కృతిని తరతరాలకు అందించడంలో బ్రాహ్మణ సమాజం కీలక పాత్ర పోషిస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ



పరిషత్ భవనంలో తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్ధక సభ ఆధ్వర్యంలో జరుగుతున్న దశాబ్ది ఉత్సవాలు, 10వ చతుర్వేద సదస్సులో ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేద పండితుల ఆశీర్వాదాలు స్వీకరించిన జిఎంఆర్, వేదాలు మానవతా విలువలు, క్రమశిక్షణ, సమాజ శ్రేయస్సుకు మార్గదర్శకాలని తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో పేద బ్రాహ్మణులకు సంక్షేమ పథకాలు, సొంత నిధులతో సహాయం చేస్తున్నామని, బ్రాహ్మణ సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వాసుదేవరావు, చంద్రశేఖర్ జోషి, వామనభట్ల ప్రకాశ శర్మ, వేద పండితులు, తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్ధక సభ సభ్యులు, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ప్రతినిధులు, నిర్వాహకులు పాల్గొన్నారు..

గాంధీ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు



మల్కాజిగిరి, అక్టోబరు 2 (ప్రజా కలం ప్రతినిధి): గాంధీ జయంతి సందర్భంగా మల్కాజిగిరి గాంధీ పార్క్‌లో మహాత్మా గాంధీకి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహ మార్గాల్లో ప్రజలను ఏకం చేసి స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపించారని గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం, త్యాగాలు, ప్రజల్లో స్వేచ్ఛా భావాన్ని పెంపొందించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. సత్యం, అహింస, శాంతి, సామాజిక సమానత్వం వంటి గాంధీజీ ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి ఆశయాలను ఆచరణలో పెట్టడమే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జీవన్‌రెడ్డి, జీఎన్‌వీ సతీష్‌కుమార్, పిట్టల శ్రీనివాస్, ఏకే మురుగేష్, డివిజన్ అధ్యక్షుడు జీడీ సంపత్‌గౌడ్, సత్యమూర్తి, పిట్టల నాగరాజు, రాందాస్, సంతోష్ ముదిరాజ్, రామచందర్, బాబు, శ్రీరామ్ యాదవ్, పార్థ, బాల్‌రాజ్ యాదవ్, సయ్యద్ మబ్బు, బ్రహ్మయ్య, ఇస్తారి, కన్నా, చెన్నారెడ్డి, రామకృష్ణ, రాము, అరుణ్, ఆశా, మైముద బేగం, చుంకు శ్రీనివాస్, ఆగమయ్య, యాదగిరి, శ్రీనివాసచారి, సంపత్‌రావు, ధరణికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మేడిపల్లిలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

ప్రత్యేక అతిథిగా పాల్గొన్న డిప్యూటీ కమిషనర్ శైలజ

తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ

అమ్మ ఒడి అనాధాశ్రమంలో పండ్ల పంపిణీ

మేడిపల్లి అక్టోబర్ 2 (ప్రజాకలం న్యూస్)

మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మ గాంధీ 157వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ, డిసిసి జనరల్ సెక్రెటరీ జలంధర్ రెడ్డి,బుచ్చి యాదవ్,డిసిసి సెక్రెటరీ బండారి రవీందర్,జిల్లా మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి శ్రీరాములు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని ముందుగా మేడిపల్లి వీరాంజనేయ ఆలయం వద్ద గల గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారుఅనంతరం పర్వతాపురం మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించి ఆయనకు నివాళులర్పించారు.

అనంతరం స్థానికులకు 300 పండ్ల మొక్కలు, పూల మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం అమ్మఒడి అనాధాశ్ర మంలో గల 50 మంది అనాధ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ పాత్ర అత్యంత కీలకమని,శాంతి, అహింస అనే ఆయుధాలతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కుప్ప కూల్చిన మహనీయుడని, భారతదేశం ఉన్నంతకాలం మహాత్మా గాంధీ పేరు చరిత్రలో చిరస్మరణీయంగా ఉంటుందని, ఆయన ఆశయాల కోసం ప్రతి భారతీయుడు కృషి చేస్తూ దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, కార్యదర్శులు, కమిటీ సెక్రటరీలు, జనరల్ సెక్రటరీలు, ఈ సి మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బీసీ సెల్, ఎస్సీ సెల్, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ, కాంగ్రెస్ మహిళా విభాగం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహేశ్వరంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

- బాలాపూర్ డివిజన్‌లో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన -టీపీసీసీ సెక్రటరీ ఎల్మేటి అమరేందర్ రెడ్డి



మహేశ్వరం, అక్టోబర్ 02 (ప్రజా కలం):

మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బాలాపూర్ డివిజన్ (62) మల్లాపూర్ ఎక్స్ రోడ్డులో మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సీనియర్ నాయకులు గుండ్ల కొమురయ్య, వరికుప్పల సురేష్ రాజ్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ సెక్రటరీ ఎల్మేటి అమరేందర్ రెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"గాంధీజీ ఆశయాలను మనమందరం స్ఫూర్తిగా తీసుకోవాలి. అహింస, సత్యాగ్రహ మార్గాలలో దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన మహనీయుడు గాంధీజీ'' అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు పుట్టగల్ల జగన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్, నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మదరి శ్రీనివాస్, బడంగ్‌పేట్ డివిజన్ అధ్యక్షులు బంగారు అశోక్, నాదర్‌గుల్ డివిజన్ ప్రెసిడెంట్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, షాహిన్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ అహ్మద్ బామ్, పీఏసీఎస్ డైరెక్టర్ ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, కంటెస్టెడ్ ఎంపీటీసీలు గుండోజి వెంకట చారి, ఎర్ర సుదర్శన్, నాయకులు పెత్తుల్ల ఆనంద రెడ్డి, బోకుల శ్రీకాంత్ రెడ్డి, వంగేటి మధుసూదన్ రెడ్డి, ఎర్ర సురేందర్, మేకల మాణిక్యం, యువ నాయకులు చింతపట్ల పవన్, చింతకింది భాను, పెద్దోళ్లగారి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో నిజాంపేట్ సర్కిల్‌లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల



శ్రీనివాస్ మాట్లాడుతూ... జాతిపిత మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం అహింస, సత్యాగ్రహం, శాంతి మార్గాల్లో సాగించిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ కలలుగన్న సమానత్వం, సామాజిక న్యాయం, మతసామరస్యం, కులమతాలకు అతీతమైన ఐక్యతతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో పేదలు, కార్మికులు, రైతులు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు కృషి చేయడమే మహాత్మా గాంధీకి అందించే నిజమైన నివాళి అన్నారు. గాంధీజీ ఆశయాలను నేటి తరానికి తెలియజేస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని కోరారు.ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశి. యాదయ్య, పొన్నకంటి దస్తగిరి, యాదగిరి, మహేష్, సత్తమ్మ, సువర్ణ, శోభ, రజిత, వసంత, యాదమ్మ, రేణుక, లలిత, వరలక్ష్మి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 4న అంబర్‌పేట్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు టియుజేఫసి నిరాహార దీక్ష

అంబర్‌పేట్ అక్టోబర్ 2(ప్రజాకలం న్యూస్)

తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల నాలుగవ తేదీన అంబర్‌పేట్ తాసిల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు అంబర్‌పేట్ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ అధ్యక్షుడు బోయ వెంకటరమణ పేర్కొన్నారు. ఏ మేరకు శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ దీక్షలో రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరితో పాటు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి



సి.దేవానంద్, మహిళా నాయకురాలు మంద లావణ్య, పెంటం నర్సింహ, విజయలక్ష్మి,కె.రమేష్ రాష్ట్ర నాయకులు పాల్గొనబోతున్నట్లు బోయ వెంకటరమణ తెలిపారు.

అలయ్ బలయ్‌కు రాజ్‌నాథ్ సింగ్‌ను ఆహ్వానించిన దత్తాత్రేయ

మల్కాజిగిరి,అక్టోబరు 2 (ప్రజా కలం ప్రతినిధి): అలయ్ బలయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే వార్షిక అలయ్ బలయ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను మాజీ గవర్నర్,అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ బండారు విజయలక్ష్మితో కలిసి బండారు దత్తాత్రేయ ఆహ్వానించారు. శుక్రవారం న్యూఢిల్లీలో రాజ్‌నాథ్ సింగ్‌ను



వారు కలుసుకుని కార్యక్రమానికి సంబంధించిన వివరాలను తెలియజేశారు.ఈ సందర్భంగా అక్టోబరు 22న హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'అలయ్ బలయ్--2026' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తెలుగు రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు, సోదరభావాన్ని ప్రతిబింబించేలా అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గాంధీ జయంతి సందర్భంగా బాపూజీకి ఘన నివాళి

బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం చంద్రశేఖర్ రెడ్డి

బాలాపూర్, అక్టోబర్ 02 (ప్రజా కలం):

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం చంద్రశేఖర్ రెడ్డి బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి ప్రియతమ నాయకుడు మహాత్మా గాంధీ దేశం కోసం చేసిన సేవలు అమోఘం, అద్భుతం. అహింసా మార్గం ద్వారా బ్రిటిష్ వారి కబంధ హస్తాల నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన మహనీయుడు. బ్రిటిష్ వారిని సప్త సముద్రాల అవతలకు తరిమికొట్టిన ఆయన అహింసా సిద్ధాంతానికి రెడ్ సెల్యూట్.చిన్నతనం నుంచి దేశం కోసం శ్రమించి, దేశ భవిష్యత్తు కోసం అహర్నిశలు తపించి స్వాతంత్ర్యం సాధించిన ముఖ్యులలో మహాత్మా గాంధీ ఒకరు. ఆయన మనందరికీ ఆదర్శప్రాయుడు" అని కొనియాడారు.



లక్ష్మమ్మ ఫౌండేషన్ తో గ్రామానికి ఉచిత మంచినీరు



భూదాన్ పోచంపల్లి అక్టోబర్ 2 ప్రజా కలం

గ్రామానికి మంచినీరు ఉచితంగా సరఫరా చేయాలని సంకల్పంతో ముందుకు వచ్చిన వాకిటి లచ్చమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌస్ కొండ గ్రామంలో వారి కుమారులు గ్రామ ఉపసర్పంచ్ వాకిటి బాల్ రెడ్డి, జంగారెడ్డి సౌజన్యంతో ఉచిత మంచినీరు కార్యక్రమాన్ని చౌటుప్పల్ డివిజన్ డిప్యూటీ సూపరిండెంట్ మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి వారి చేతుల మీద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ రెడ్డి, పోచంపల్లి సబ్ ఇన్స్పెక్టర్ జగన్,గ్రామ సర్పంచ్ మునుకుంట్ల నరేష్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గౌస్ కొండ , మాజీ సర్పంచులు పకీర్ లావణ్య దేవేందర్ రెడ్డి, మునుకుంట్ల శ్రీనివాస్ గౌడ్, నాంపల్లి రవీందర్ రెడ్డి, నోముల శోభ శ్రీనివాస్ రెడ్డి, మర్రి బుచ్చిరెడ్డి,గుర్రం శ్రీధర్ రెడ్డి,వార్డ్ మెంబర్లు వంగూరి స్వామి,శ్రీకాంత్, కళ్యాణి, కృష్ణారెడ్డి,మల్లేష్,నవనీత, విజయ, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో, మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని 286 డివిజన్, కుత్బుల్లాపూర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ



కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహాత్మా గాంధీ అహింసాయుత సిద్ధాంతాలు, సత్యం, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన మహోన్నత సేవలను స్మరించు కున్నారు. ఈకార్యక్రమంలో డీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీ, మాజీ కార్పొరేటర్ కే.ఎం.గౌరేష్, గడ్డం రాజేందర్ రెడ్డి, డిసిసి సెక్రెటరీ సంతోష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు పిట్ల ప్రవీణ్ కుమార్ ముదిరాజ్, సిద్ధగోళ్ల సంజీవరెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, ఇరుగు రాధాకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు రంగయ్య, జిల్లా కార్యదర్శి ఎం.డి. జాకీర్, బండి శ్యామ్ గౌడ్, జిల్లా కార్యదర్శి బంటు నరేష్, పి. మహిపాల్ రెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి గుమ్మడి మధుసూదన్, గోలి రమేష్ గుప్తా, పప్పిరెడ్డి సురేందర్ రెడ్డి, బి.మల్లారెడ్డి, ఎం. వెంకటేష్ ముదిరాజ్, జి.రమేష్, ఎస్. నరసింహులు, కే. శ్యామ్ రావు, డి. ఆనంద్ కుమార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ డివిజన్ లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు. డివిజన్ పరిధిలో సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా, డివిజన్ అధ్యక్షులు కేశవ్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు, స్వచ్ఛమైన మరియు పరిశుభ్రమైన భారతదేశం కోసం ఆయన ప్రారంభించిన స్వచ్ఛ భారత్ అభియాన్ స్ఫూర్తితో పాఠశాల పరిసరాలను శుభ్రపరిచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్ధార్థ ప్రశాంత్ రెడ్డి, బీజేపీ నాయకులు రమేష్, స్వాతి, సరోజా, సందీప్, వేణుగౌడ్, తిరుపతి, దాసు, ఫణి తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్ గాంధీనగర్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

గాంధీజీ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ రఫీక్





ఉప్పల్ అక్టోబర్ 2(ప్రజాకలం న్యూస్)

రామంతాపూర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్‌లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యం లో మహాత్మా గాంధీ జయంతి వేడుక లను శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి, సమానత్వం, సామాజిక ఐక్యత వంటి మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.

గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాసేవకు అంకితం కావాలని నూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రతినిధి మహమ్మద్ తోఫీక్, జిల్లా ప్రధాన కార్యదర్శి జలీల్ పాషా,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొగిలి లింగం, గాంధీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు లఘుసాని శ్రీనివాస్ గౌడ్, అజీజ్ ఖాన్, గంగపుత్ర భాస్కర్, మిట్టుగౌడ్,హరీష్ గౌడ్,గాయత్రి గౌడ్, గంగపుత్ర అశోక్, వరలక్ష్మి,తబస్సు బెగం,పూస మల్లి కార్జున్, పూస బాలరాజ్, శివకుమార్, ఎండీ షకీల్,ఎండీ మతీన్,నరసింహ, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు. గాంధీ జీ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం -- ప్రజాసేవే నిజమైన నివాళి అనే సందేశంతో కార్యక్రమం కొనసాగింది.

శ్రీ చైతన్యలో ప్రభుత్వ

నిబంధనలు పాతర

గాంధీ జయంతి రోజున పాఠశాల నిర్వహణ



వలిగొండ అక్టోబర్ 2 ప్రజాకలం:గాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు ప్రకటించిన యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని శ్రీ చైతన్య పాఠశాల యజమాని మాత్రం యధా విధిగా పాఠశాలను నిర్వహిం చడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నా యి.భారత జాతి యావత్తు అక్టోబర్ రెండు గాంధీ జయంతిని,అంబరాన్ని అంటి సంబ రాలు నిర్వహిస్తుంటే వలిగొండ పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య విద్యా సంస్థ, (ప్రైవేట్ పాఠశాల) గాంధీ జయంతిని అవమాన పరుస్తూ పాఠశా లను నిర్వహిస్తు ప్రభుత్వ నిబంధనల ను,విద్యా ప్రమాణాలను పాటించకుండా తనదైన శైలిలో ప్రిన్సిపల్ వ్యవహ రించడం పట్ల పలువురు విద్యార్థి తల్లిదండ్రులను ఆందోళనకు గురవుతున్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ,ప్రైవేటు కార్యాల యాలకు సెలవు ప్రకటించినప్పటికీ,శ్రీ చైతన్య పాఠశాల నిర్వహకులు తమకేమీ పట్టదన్నట్లు వ్యవహరించా రు.

విద్యార్థ లకు విద్యా బుద్ధులు నేర్పి స్వతంత్ర సమర యోధుల త్యాగాలను నేర్పిం చాల్సిన, విద్యాల యాలే వారి జయంతి మర్చిపోయి పాఠశాల నిర్వహిస్తుండడం శోచనీ యం. ఈ విషయమై పాఠశాలకు మీడియా ప్రతినిధులు వెళ్ళగానే



మీడియాను చూసి స్కూల్ కు తాళం వేసి వెళ్తున్న సిబ్బంది



హుటాహుటిన విద్యార్థులను బయటికి పంపియడం గమనార్హం.గతంలో కూడా ఇలాంటి సంఘటనలు ఎన్నో ఈ విద్యాలయంలో చోటు చేసుకున్నాయి. వెంటనే జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాధికారి శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

గాంధీ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం:కూన శ్రీశైలం గౌడ్



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ శు క్రవారం షాపూర్ నగర్‌లోని తన నివాసంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ... మహాత్మా గాంధీ సత్యం, అహింస, శాంతి అనే మూడు ప్రధాన సూత్రాలతో భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుండి నడిపించారని గుర్తుచేశారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీజీ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో చౌడా శ్రీని వాసరావు, శంకర్, మొదటి శ్రీనివాస్, సంతోష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.

బోడుప్పల్‌లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

- మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస,శాంతి మార్గాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకం..

- డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



మేడిపల్లి అక్టోబర్ 2(ప్రజాకలం న్యూస్)

బోడుప్పల్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ గాంధీజీ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస,శాంతి మార్గాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.

దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం, ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన విధానం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, రాసాల వెంకటేష్ యాదవ్,బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్ గౌడ్,చీరాల నర్సింహా సీనియర్ రాష్ట్ర నాయకులు రాపోలు రాములు, సీనియర్ నాయకులు గుర్రాల వెంకటేష్ యాదవ్, ఆసర్ల బీరప్ప, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

స్టీల్ కన్స్యూమర్ ఫోరం వైస్ చైర్మన్‌గా అర్ఫత్ యదుల్లాహి

హైదరాబాద్, అక్టోబర్ 2 (ప్రజా కలం ప్రతినిధి)

స్టీల్ కన్స్యూమర్ ఫోరం (ఎస్‌సీఎఫ్) వైస్ చైర్మన్‌గా వీసీ అర్ఫత్ యదుల్లాహి నియమితులయ్యారు. సంస్థ అభివృద్ధి, బలోపేతం, భవిష్యత్ కార్యాచరణలో ఆయన కీలక పాత్ర పోషించనున్నారని ఎస్‌సీఎఫ్ తెలిపింది. విశేష అనుభవం, వ్యూహాత్మక దృష్టి, నాయకత్వ లక్షణాలు కలిగిన అర్ఫత్ యదుల్లాహి నియామకం నంన్ద ప్రస్థానంలో ముఖ్యమైన ముందడుగుగా ఎస్‌సీఎఫ్ పేర్కొంది. సంస్థ లక్ష్యాలను మరింత ముందుకు తీసుకెళ్లడంలో ఆయన అనుభవం, నిబద్ధత ఉపయోగపడతాయని తెలిపింది. ఈ నియామకంపై ఎస్‌సీఎఫ్ చైర్మన్ జయంతి సింగ్ మాట్లాడుతూ, "అర్ఫత్ యదుల్లాహిని వైస్ చైర్మన్‌గా స్వాగతించడం ఆనందంగా ఉంది. ఆయన అనుభవం, నిబద్ధత సంస్థ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో ఎంతో విలువైనవిగా ఉంటాయి. సమష్టి నాయకత్వంతో ఎస్‌సీఎఫ్ మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుంది" అని పేర్కొన్నారు.



అర్ఫత్ యదుల్లాహి నియామకంపై ఎస్‌సీఎఫ్ సభ్యులు, ప్రతినిధులు అభినందనలు తెలిపారు. సంస్థకు ఆయన మార్గదర్శకత్వం, సహకారం అందిస్తారని ఎస్‌సీఎఫ్ ఆశాభావం వ్యక్తం చేసింది.

ఒక్కరోజు ఒక్క వార్డు కార్యక్రమం

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి కుత్బుల్లాపూర్ జోన్, జీడిమెట్ల సర్కిల్ పరిధిలో సిఎంసి కమిషనర్ డాక్టర్ జి.సృజన (ఐఎఎస్) ఆదేశాల మేరకు జీడిమెట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.శంకర్ సింగ్ అధ్యక్షతన వన్డే ఎవ్రీ వార్డ్ (ONE DAY EVERY WARD PROGRAMME) కార్యక్రమంలో నిర్వహించారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ డాక్టర్ జి.సృజన కమిషనర్ కి ఇచ్చిన ఫిర్యాదులు ఎంతవరకు పరిష్కారమైనాయి. ఎన్ని పనులు under processలో ఉన్నవి ఎన్ని పనులు పెండింగ్ లో ఉన్నవి దీనిపై పద్మనగర్ రింగ్ రోడ్, పద్మనగర్ వార్డులో ఉన్న రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వాళ్ళతో సమావేశం నిర్వహించారు. త్వరలో సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన వివరించారు. ఈసమావేశంలో వార్డ్ లో ఉన్న రోడ్లు, పారిశుధ్యం, మురుగు నీరు, దోమల నివారణ, వీధి దీపాలు వంటి సమస్యలపై రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో చర్చించారు. ఈకార్యక్రమంలో జీడిమెట్ల సర్కిల్, డి ఈఈ దుర్గా ప్రసాద్, డిప్యూటీ ఈఈ శివ ప్రకాష్, డిప్యూటీ ఈఈ (SWM), సానిటరీ సూపర్వైజర్ జిలానీ పాషా, సిబ్బంది పాల్గొన్నారు.





తోటి స్నేహితురాలికి ఆర్థిక సహాయం

భూదాన్ పోచంపల్లి అక్టోబర్ 2 (ప్రజా కలం ప్రతినిధి)

కష్టాల్లో పాలు పంచుకునే వారే నిజమైన స్నేహితులు, పిల్లాయి పల్లి గ్రామానికి చెందిన పదవ తరగతి చదువుకున్న తన తోటి స్నేహితురాలు భర్త అకాల మరణం చెందడంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. భూదాన్ పోచంపల్లి పిల్లాయి పల్లి గ్రామానికి రాజేశ్వరి భర్త అకాల మరణం చెందడం ఎంతో తమ స్నేహితురాలికి ఈ క్లిష్ట సమయంలో ఆమె కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో మా మిత్రులందరం కలిసి 55,000/-అక్షరలా యబాయిదు రూపాయలు. ఆర్థిక సహాయాన్ని అందించాము అని తోటి స్నేహితులు అన్నారు.ఈ చిన్న సహాయం వారి కుటుంబానికి కొంతైనా ఊరటనివ్వాలని, రాజేశ్వరి కి వారి కుటుంబ సభ్యులకు మనఃపూర్వక సానుభూతి తెలియజేస్తున్నాము. భగవంతుడు వారికి ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం, మనోబలాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము.తోటి మిత్రులు మహేందర్,సతీష్ గౌడ్,మహేష్,శ్రీశైలం,కాటం రాజు,కిషన్,అశోక్,భాన్కర్ ,నురేందర్, నాగరాజు, లింగారెడ్డి,రమేష్,అశోక్,కిషన్ ,భాస్కర్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి ,బాల్ రాజు,జైపాల్ రెడ్డి,రాంబాబు, జ్యోతి,స్వప్న ,నిర్మల,అనిత,రాధిక,అమరావతి,యాదవేందర్ రెడ్డి ,మురళి,భాగ్యలత,పద్మ ,సంధ్య, కల్లమ్మ,రమేష్ ,నాగభూషణం,సుష్మా,శేషఫణి పాల్గొన్నారు.



ఎంఎస్ పి కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఎన్నిక

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి పార్టీ కుత్బుల్లాపూర్ మండల నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం జరిగింది. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సంస్థాగత నిర్మాణంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ రసమల్ల యాదగిరి మాదిగ అధ్యక్షతన గాజులరామారం సర్కిల్ పరిధి సూరారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అండ్ బాబు జగ్జీవన్ రామ్ భవనంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇంచార్జీ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ సమావేశానికి విచ్చేసి నూతన కమిటీలను ప్రకటించారు. ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గా కొప్పుల దేవరాజు మాదిగ, ఎంఎస్ పి పార్టీ మండల అధ్యక్షులుగా మంచాలకట్ట నాగేశ్వరరావు మాదిగ, అధికార ప్రతినిధిగా నంతూర్ శ్రీనివాస్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా బుర్రి పాండు మాదిగని ప్రకటించారు. ఈకార్యక్రమాన్ని జిల్లా మాజీ అధ్యక్షులు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ సమన్వయం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ బుల్లోపేతానికి కృషి చేయాలని తెలిపారు. ప్రజా సమస్యలపై మన వర్గాలను చైతన్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంఎస్ పి జాతీయ నాయకులు కేశపాగ రామచందర్ మాదిగ, సిలువేరు శ్రీనివాస్ మాదిగ, ఇస్రం రమేష్, విజయ్ కుమార్, ప్రసాద్, మహిళా జిల్లా ఇంచార్జ్ నడిమిదొడ్డి సలోమీ మాదిగ, జిల్లా అధ్యక్షురాలు అంబికా మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక గ్రామసభల్లో అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన.

ఎంపీడీవో కె. నరేందర్‌రెడ్డి.

దుబ్బాక ప్రజాకలం అక్టోబర్ 02.

గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక గ్రామసభల్లో ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు ఎంపీడీవో కె. నరేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం రాయపోల్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. రాయపోల్ మండల కేంద్రంలో జరిగిన గ్రామసభలో ఎంపీడీవో పాల్గొని మాట్లాడుతూ నూతన నేర చట్టాలు, సహకార సంఘాల బలోపేతం, బాల్యవివాహాల నిర్మూలన, మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఆర్థిక సంఘం నిధులు, గ్రామాభివృద్ధి ప్రణాళికలు, భూహక్కు పత్రాలు, గ్రామీణ ఉపాధి, మహిళల జీవనోపాధి తదితర అంశాలపై చర్చించినట్లు చెప్పారు. తాగునీరు, పారిశుధ్యం, చెత్త నిర్వహణ, వర్షపు నీటి సంరక్షణ, రేషన్ సరఫరా, వినియోగదారుల హక్కులపై కూడా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభల్లో తీసుకున్న నిర్ణయాలను నమోదు చేసి అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి గ్రామసభలు నిర్వహిస్తామని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను సభ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాసంపల్లి రాజు, ఉప సర్పంచ్ హనుమంతు రాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

గజ్వేల్: 02అక్టోబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

జాతిపిత మహాత్మా గాంధీ,మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో గజ్వేల్ పరిధిలోని అంగడిపేట ఆంజనేయస్వామి ఆలయం వద్ద నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొట్టాల యాదగిరి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాంధీజీ పాటించిన అహింస,శాంతి మార్గాలు నేటికీ ఆదర్శనీయమని అన్నారు.మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జీవితాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పట్టణ అధ్యక్షుడు కూరాకుల శ్రీకాంత్, నాయకులు లింగని రాజు,కుమార్, కైలాస ప్రశాంత్,లీగల్ సెల్ అధ్యక్షుడు నరేష్ చారి,అడ్వకేట్ నర్సింలు,వెంకట దేవ్,ప్రవీణ్,చందు,రమేష్,స్వామి, సత్యం, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

సాయి లక్ష్మీ లేఅవుట్‌లో పార్క్ స్థలాన్ని కాపాడాలి

కుత్బుల్లాపూర్, అక్టోబరు 2 (ప్రజాకలం): ప్రగతినగర్‌లోని సాయి లక్ష్మీ లేఅవుట్‌లో ప్రజా వినియోగానికి కేటాయించిన సుమారు 2,000 గజాల పార్క్ స్థలాన్ని పరిరక్షించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం సమర్పించారు. సాయి లక్ష్మీ లేఅవుట్‌లోని సర్వే నంబర్లు 181, 183, 186లోని ప్రభుత్వ భూమిలో ఈ స్థలాన్ని పార్క్, ప్లే ఏరియాగా ప్రజా అవసరాల కోసం కేటాయించినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. జీఓ నంబరు 1076, 03-05-1995 తేదీకి సంబంధించిన రికార్డుల ప్రకారం స్థలాన్ని ప్రజా వినియోగానికి పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జేఏసీ నాయకుడు ఆకుల సతీష్ పేర్కొన్నారు. గతంలో ప్రగతినగర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిధులతో సుమారు రూ.10 లక్షలు వెచ్చించి పార్క్ చుట్టూ ప్రహరీ నిర్మించి,



ప్రజల వినియోగానికి అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అనంతరం కొందరు ప్రైవేటు వ్యక్తులు స్థలాన్ని ఆక్రమించి నిర్మాణ పనులకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం జేసీబీలతో మట్టి తవ్వకాలు, నిర్మాణ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గతంలో ఫిర్యాదుల నేపథ్యంలో అప్పటి ఐఏఎస్ అధికారి గోపీ హెచ్ఎండీఏ అధికారులకు లేఖ రాసి పార్క్ స్థలాన్ని పరిరక్షించడంతోపాటు నిర్మాణ అనుమతులను రద్దు చేయాలని కోరినట్లు జేఏసీ తెలిపింది. అయినప్పటికీ ప్రస్తుతం మళ్లీ నిర్మాణ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని పేర్కొంది.


జేఏసీ డిమాండ్లు:

పార్క్ స్థలంలో జరుగుతున్న నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని, స్థలాన్ని సర్వే చేసి హద్దులు నిర్ధారించాలని డిమాండ్ చేశారు. పాత గ్రామపంచాయతీ, హెచ్ఎండీఏ, మున్సిపల్, రెవెన్యూ రికార్డులను పరిశీలించి, స్థలానికి సంబంధించిన అనుమతులను సమీక్షించాలని కోరారు. అక్రమంగా ఉన్న అనుమతులను రద్దు చేసి స్థలాన్ని మున్సిపల్ కార్పొరేషన్ ఆధీనంలోకి తీసుకుని పార్కుగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధ్యత కలిగిన అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై విచారణ జరిపించాలని కోరారు. అవసరమైతే ప్రహరీ గోడను పునర్నిర్మించి, ప్రజా వినియోగం కోసం ప్రభుత్వ/మున్సిపల్ పార్క్ స్థలంగా సూచించే బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. "సుమారు 2,000 గజాల పార్క్ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లనివ్వం. కాలనీ ప్రజలతో కలిసి స్థలాన్ని పరిరక్షించి, తిరిగి ప్రజా వినియోగంలోకి తీసుకొచ్చే వరకు పోరాటం కొనసాగిస్తాం" అని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. అధికారులు వెంటనే స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించి నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరారు. లేనిపక్షంలో ఉన్నతాధికారులను, న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆకుల సతీష్, బిక్షపతి, గోపాల్ నాయక్, ఎల్ల స్వామి, ఈశ్వర్‌రెడ్డి, మురళీకృష్ణ, హనుమయ్య, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి రోజూ యథేచ్ఛగా మద్యం విక్రయాలు

మల్కాజిగిరి పటేల్ నగర్‌లో నిబంధనలకు తిలోదకాలు..

ఎక్సైజ్ శాఖ అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం



మల్కాజిగిరి, అక్టోబరు 2 (ప్రజా కలం ప్రతినిధి):

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మద్యం విక్రయాలపై నిషేధం ఉన్నప్పటికీ మల్కాజిగిరి పటేల్ నగర్‌లో పట్టపగలే యథేచ్ఛగా మద్యం అమ్మకాలు సాగుతున్నాయంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బహిరంగంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు అడ్డుకోకపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు వైన్ షాపులు మూసివేయాల్సి ఉన్నప్పటికీ, ఇదే దుకాణంలో నిబంధనలను ఉల్లంఘించి మద్యం విక్రయాలు చేపట్టినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆ సమయంలో ప్రశ్నించిన స్థానికులపై దాడి జరిగినట్లు, ఈ ఘటనపై మల్కాజిగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదైనట్లు పేర్కొంటున్నారు. అయినప్పటికీ, సదరు దుకాణంలో మద్యం విక్రయాలు కొనసాగుతుండటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం బెల్టు షాపుల ద్వారా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, ప్రభుత్వ ఆదేశాల మేరకు దుకాణాలు మూసివేయాల్సిన రోజుల్లో సైతం అక్రమంగా అమ్మకాలు సాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా అక్రమ మద్యం విక్రయాలతో పాటు కల్తీ మద్యం తయారీ జరుగుతోందంటూ ప్రచారం జరుగుతున్నప్పటికీ, ఈ ఆరోపణలపై అధికారులు విచారణ చేపట్టాలని కోరుతున్నారు. నిబంధనల ఉల్లంఘనపై ఎక్సైజ్ శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై దృష్టి సారించకపోవడానికి కారణాలేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాల వల్ల బస్తీ ప్రజలు



తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, శాంతిభద్రతల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గాంధీ జయంతి వంటి జాతీయ ప్రాముఖ్యత కలిగిన రోజున సైతం మద్యం విక్రయాలు కొనసాగుతుండటంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పటేల్ నగర్‌లో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మద్యం విక్రయాలపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.సక్రమంగా మద్యం అమ్ముతున్నారని మల్కాజిగిరి పోలీసులకు సమాచారం అందగా సిఐ సమక్షంలో పరిసర ప్రాంతాలలో సెర్చ్ చేశారు. పటేల్ నగర్ లో మద్యం అమ్మకాలు నియంత్రణకు పోలీసులను ఏర్పాటు చేశారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సిద్దిపేట జిల్లా బాలికల జట్టు పయనం

గజ్వేల్ :02 అక్టోబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

కబడ్డీ క్రీడలో సత్తా చాటేందుకు సిద్దిపేట జిల్లా బాలికల జట్టు రాష్ట్రస్థాయి బరిలోకి దిగనుంది. 36వ సబ్-జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు జట్టు శుక్రవారం వేములవాడకు పయనమైంది.అక్టోబర్ 2 నుంచి 5వ తేదీ వరకు ఈ పోటీలు జరగనున్నాయి.జిల్లా జట్టును పోటీలకు సిద్ధం చేసేందుకు జబ్బాపూర్ గ్రామ సర్పంచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో 15 రోజుల పాటు శిక్షణ శిబిరం నిర్వహించారు.జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ,కోచ్ చిల్లి మహేష్ శిక్షణ అందించగా,ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్ శిబిరాన్ని పర్యవేక్షించారు.శిక్షణ శిబిరానికి సహకరించిన సర్పంచ్ వెంకటేష్,గ్రామ కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.సి. సంతోష్ గుప్తా కృతజ్ఞతలు తెలిపారు. పోటీల్లో క్రీడాకారిణులు ఉత్తమ ప్రతిభ



కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

ఉచిత వైద్యం.. ఇళ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలి - టీయూడబ్ల్యుజె(ఐజేయు) జాతీయ కౌన్సిల్ సభ్యుడు సంగోజు రవి



అక్టోబర్ 02 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్)

జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీయూడబ్ల్యుజె(ఐజేయు) జాతీయ కౌన్సిల్ సభ్యుడు సంగోజు రవి డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యుజె(ఐజేయు) జాతీయ కమిటీ ఆదేశాలు, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం గ్రేటర్ వరంగల్ కార్యాలయం ఎదుట ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.జాతీయ కమిటీ తీర్మానం మేరకు అక్టోబర్ 2ను 'పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్ దినం'గా పాటించాలన్న పిలుపులో భాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంగోజు రవి మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సంక్షేమ సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ స్థాయి ఆస్పత్రుల్లో జర్నలిస్టులకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఇళ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.

ముఖ్యంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ జర్నలిస్టులకు వాటిని పంపిణీ చేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లను అందించాలని కోరారు.

టీయూడబ్ల్యుజె(ఐజేయు) వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాం రామచందర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం జాతీయ, రాష్ట్ర నాయకత్వం చేపడుతున్న కార్యక్రమాలకు అనుగుణంగా జిల్లా కమిటీలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. వరంగల్ జిల్లాలో అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని, అందులో భాగంగానే గాంధీ జయంతి సందర్భంగా సమస్యలను లిఖితపూర్వకంగా తెలియజేస్తూ వినతిపత్రం సమర్పించామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి జర్నలిస్టుల సమస్యలను సత్వరమే పరిష్కరించి అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్, కోశాధికారి కొదాటి గోపాలకృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు కందుల శ్రీధర్, ఉపాధ్యక్షులు జన్ను స్వామి, కూర్ణ వెంకటేశ్వర్లు, మహాదేవుని జగదీష్, సహాయ కార్యదర్శులు బొమ్మగాని సతీష్, చింతనూరి రాజు, బాధావత్ బాలాజీ, కార్యవర్గ సభ్యులు హుస్సేన్ పాషా, అక్రమ్, బాబర్, దేసు లక్ష్మణ్, కందుల శ్రీనివాస్, గాదె రవి, శీలం రమేష్, సీనియర్ జర్నలిస్టు పెరుమాండ్ల మధు, ఎండీ సయీద్, సామల సూర్యప్రకాశ్, వలిశెట్టి సుధాకర్, ఎలుగందుల అజయ్ చిన్నబాబు, చైతన్య, సాజిద్ పాషా, నితీష్, అమీర్, చిట్టిబాబు, మురళి, రాజేందర్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి సందర్భంగా నర్సింహులగూడెంలో గ్రామసభ

- గ్రామ వనరుల పటంతో వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యం

- నర్సింహులగూడెం గ్రామ సర్పంచ్ పోలేపల్లి శంకర్ రెడ్డి



ఐనవోలు, అక్టోబర్ 2:- (ప్రజా కలం ప్రతినిధి)

ఐనవోలు మండలం నర్సింహులగూడెం గ్రామంలో సర్పంచ్ పోలేపల్లి శివశంకర్‌రెడ్డి అధ్యక్షతన గాంధీ జయంతి వేడుకలు, గ్రామసభ నిర్వహించారు. తొలుత గ్రామపంచాయతీ ఆవరణలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఉపాధి హామీ పనులపై గ్రామసభ

గాంధీ జయంతి అనంతరం నిర్వహించిన గ్రామసభలో ఉపాధి హామీ పథకం (వీబీజీ రాంజీ) అమలు, చేపట్టాల్సిన పనుల ఎంపికపై చర్చించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని నిర్ణయించారు.

వర్షపు నీటి సంరక్షణకు ప్రత్యేక తీర్మానం

గ్రామసభలో గ్రామ వనరుల పటం ఏర్పాటు చేసి, వర్షపు నీటిని ఒడిసి పట్టుకునే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని తీర్మానించారు. "ఇంటికి ఒక ఇంకుడు గుంత.. పంటకు ఒక పంట కుంట.. ఊరుకు ఒక ఊరకుంట" ఏర్పాటు చేయడం ద్వారా భూగర్భ జలాలను పెంచడంతో పాటు వర్షపు నీటిని సంరక్షించాలని నిర్ణయించారు.

సొసైటీ డైరెక్టర్‌కు సన్మానం... కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ అధికారి సునీల్ హాజరయ్యారు. ఇటీవల దర్గా కాజీపేట సొసైటీ డైరెక్టర్‌గా ఎన్నికైన పోలేపల్లి దివాకర్‌రెడ్డిని సర్పంచ్, గ్రామ కార్యదర్శి తదితరులు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ అధికారులు, నాయకులు, ఉపాధి హామీ హక్కుదారులు, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కులు, భద్రత కోసం జాతీయ చట్టం తక్షణమే తీసుకురావాలి

- వాజేడు తాసిల్దార్ కార్యాలయంలో టి యు డబ్ల్యూ జే (ఐజేయు) ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పణ



వాజేడు, అక్టోబర్ 2(ప్రజా కలం)ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) పిలుపు మేరకు అక్టోబర్ 2న దేశవ్యాప్తంగా నిర్వహించిన "జర్నలిస్టుల డిమాండ్ల దినోత్సవం"లో భాగంగా, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(టి యు డబ్ల్యూ జే) ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వాజేడు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టి, గౌరవ డిప్యూటీ తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టి యు డబ్ల్యూ జే ములుగు జిల్లా అధ్యక్షులు ఎండి షఫీ అహ్మద్ నాయకత్వం వహించారు. ముందుగా స్థానిక గాంధీజీ విగ్రహం వద్ద జర్నలిస్టుల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఉంచి నివాళులర్పించారు. అనంతరం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరసన వ్యక్తం చేశారు. ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండల కేంద్రాల్లో యూనియన్ నాయకులు, సభ్యులు ఈ నిరసన కార్యక్రమాలను దిగ్విజయం చేశారు. సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎండి షఫీ అహ్మద్ మాట్లాడూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

ప్రధాన డిమాండ్లు:నూతన మీడియా కమిషన్ ఏర్పాటు: 1982 తర్వాత పత్రికా రంగానికి సంబంధించిన కమిషన్ ఏర్పాటు కాలేదని, బ్రాడ్‌కాస్ట్, డిజిటల్, సోషల్ మీడియా విస్తరించిన నేపథ్యంలో నైతిక విలువలు, డిజిటల్ విధానాలు, యాజమాన్య కేంద్రీకరణను పరిశీలించేందుకు కొత్త మీడియా కమిషన్‌ను తక్షణమే వేయాలి.

జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక జాతీయ చట్టం: దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో శారీరక దాడులు, వేధింపులు ఎదుర్కొంటున్న పాత్రికేయుల భద్రత కోసం ప్రత్యేక కేంద్ర చట్టాన్ని తీసుకురావాలి.

రద్దయిన చట్టాల పునరుద్ధరణ: నూతన లేబర్ కోడ్‌ల వల్ల రద్దయిన 1955, 1958 నాటి వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టాలను పునరుద్ధరించి, న్యూస్‌రూమ్ నిపుణులకు ఉద్యోగ భద్రత, చట్టబద్ధమైన హక్కులను కాపాడాలి.

కొత్త వేజ్ బోర్డు నిర్మాణం: 2007 మజితియా వేజ్ బోర్డు తర్వాత ఎలాంటి సవరణలు లేవు. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా సిబ్బంది అందరికీ వర్తించేలా కొత్త వేజ్ బోర్డును ఏర్పాటు చేయాలి.

ఇళ్లు, ఇళ్ల స్థలాల కేటాయింపు: తెలంగాణ ప్రభుత్వం తమ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లు మరియు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి.

క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు: ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే వర్కింగ్ జర్నలిస్టులందరికీ కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందించేలా క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలి.

ఈ నిరసన కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా, మండల నాయకులు, సీనియర్ జర్నలిస్టులు మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

- పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ అక్టోబర్ 02 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. యావత్తు దేశాన్ని స్వాతంత్ర్య సంగ్రామంలో సంఘటితం చేసి ముందుండి శాంతి, అహింస మార్గాలలో నడిపించారని అన్నారు. గాంధీజీ జీవితాన్ని అందరం స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. తన జీవితాన్ని మొత్తం భారతదేశ స్వాతంత్ర్యం కొరకు అర్పించారని కలెక్టర్ గుర్తు చేశారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని వివరించారు. ప్రతి ఒక్కరు గాంధీజీ చూపిన మార్గంలో పయనించాలని చెప్పారు. సమాజంలోని రుగ్మతల నిర్మూలనలో, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు కంకణబద్ధులు కావాలని కలెక్టర్ తెలిపారు.ఈ జయంతి వేడుకలలో భాగంగా జిల్లా ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ రెవెన్యూ రాథోడ్ రమేష్ మాట్లాడుతూ, భారత స్వాతంత్రం కొరకు శాంతి, అహింసా, సత్యం మార్గాలలో నడుస్తూ, గాంధీజీ తన జీవితాన్ని త్యాగం చేశారని వివరించారు. ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని, దేశ అభివృద్ధిలో తమ వంతు సహకారం అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు మాట్లాడుతూ, గాంధీజీ గొప్పతనాన్ని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పాత్రను వివరించారు. ఈ జయంతి వేడుకలలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయుల డిమాండ్లు పరిష్కరించాలి

గాంధీ విగ్రహం ముందు టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో 'డిమాండ్స్ డే' - ఆర్డీవో ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం



నిర్మల్ అక్టోబర్ 02 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

దేశవ్యాప్తంగా పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్లు పరిష్కరించాలని ఐజేయూ పిలుపుమేరకు టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు కొండూరి రవిందర్ , ప్రధాన కార్యదర్శి భూమయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్అండ్బీ గెస్ట్ హౌస్ నుండి గాంధీ పార్క్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. గాంధీ పార్క్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. మహాత్ముని విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. డిమాండ్స్ డే నిరసన చేపట్టి, ఆర్డీవో దేవిదాస్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షులు కొండూరి రవిందర్ మాట్లాడుతూ... జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా 'పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్ల దినం'గా పాటిస్తున్నట్లు పేర్కొన్నారు. సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ రంగాన్ని సమగ్రంగా సమీక్షించి, ఆధునిక యుగానికి అనువైన విధాన సిఫార్సులను రూపొందించడానికి ఒక కొత్త మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయడం అత్యవసరమన్నారు. పాత్రికేయులు, మీడియా సంస్థల భద్రత కోసం ఒక ప్రత్యేక కేంద్ర చట్టాన్ని రూపొందించాలన్నారు. పత్రికా రంగం భారత ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభంగా పనిచేస్తుంది. స్వతంత్ర, సురక్షితమైన మీడియా వాతావరణం ప్రజాస్వామ్య ఆరోగ్యానికి పునాది. శారీరక దాడులు, ఏకపక్ష నిర్బంధాలు, ఆన్‌లైన్ వేధింపులు, సంస్థాగత బెదిరింపులను ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. మీడియా సిబ్బంది తమ విధులను నిర్భయంగా నిర్వర్తించేలా చూడటానికి, కేంద్ర ప్రభుత్వం పాత్రికేయులను, మీడియా సిబ్బందిని, వార్తా సంస్థలను హింస, అనుచిత అణచివేత నుండి కాపాడే ఒక పటిష్టమైన, స్వతంత్ర జాతీయ చట్టాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 1955, 1958 చట్టాల కింద మొదటగా హామీ ఇవ్వబడిన ప్రత్యేక రక్షణలను తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. మీడియా ఉద్యోగుల కోసం రెండు దశాబ్దాల క్రితం, 2007లో ఏర్పాటు చేయబడింది. జీవన వ్యయాలు, ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగినప్పటికీ, ప్రభుత్వ, కార్పొరేట్ రంగాలలో జీతాలు ఎప్పటికప్పుడు సవరించబడుతున్నప్పటికీ, మీడియా కార్మికులకు చట్టబద్ధమైన వేతన నవీకరణలు అందలేదు. ముద్రణ, ప్రసార మరియు డిజిటల్ మీడియా సిబ్బందిని కలుపుకొని, న్యాయమైన, ద్రవ్యోల్బణానికి అనుగుణంగా సర్దుబాటు చేయబడిన పరిహార నిర్మాణాలను సిఫార్సు చేయడానికి ఒక కొత్త వేతన మండలిని ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు ఇళ్ళు, ఇళ్లస్థలాల సమస్య పరిష్కరించడంతోపాటు ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చి క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందించాలని, జర్నలిస్టులపై నిత్యం జరుగుతున్న దాడులను అరికట్టేందుకు తగిన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కు మద్దతుగా సీపీఐఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య, నిర్మల్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న, పిడిఎస్యూ జిల్లా కార్యదర్శి కిరణ్, బిసి ఎస్సి ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షులు వై. సాయన్న, ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామగిరి రవీందర్, ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ హైదర్ మద్దతుగా నిరసనలో పాల్గొని వారి గళం విప్పారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కౌన్సిల్ గాండ్ల రాజశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సోమ ప్రమోద్ రెడ్డి, జిల్లా కోశాధికారి ప్రశాంత్, ఉపాధ్యక్షులు మనోజ్, వేణు, అశోక్, రవీందర్, సంయుక్త కార్యదర్శి హనుమాండ్లు, జిల్లా కమిటీ సభ్యులు మధు, రవి కుమార్, రాజేశం, లింగేష్, షిండే మహేష్, గౌతమ్, ఖానాపూర్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు సట్ల శంకర్, కైసర్, శాంకేత్, పర్వేజ్, సాజిద్, రాకేష్, ఉస్మాన్ ,శ్రీనివాస్, గఫూరొద్దీన్ తదితరులున్నారు

తల్లాడ ప్రెస్ క్లబ్ నేతృత్వంలో..

క్యాష్‌లెస్ వైద్య సేవలకై జర్నలిస్టుల పోస్టుకార్డు ఉద్యమం

గాంధీజీ జయంతి స్ఫూర్తితో తల్లాడ ప్రెస్ క్లబ్ వినూత్న నిరసన

జర్నలిస్టుల కుటుంబాల ఆరోగ్య భద్రతకు ఈహెచ్ఎస్ పునరుద్ధరణే లక్ష్యం



తల్లాడ అక్టోబర్ 2, ప్రజా కలం న్యూస్

మహాత్మా గాంధీజీ జయంతి స్ఫూర్తితో తల్లాడ మండల జర్నలిస్టులు వినూత్న ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. జర్నలిస్టులకు నిలిచిపోయిన క్యాష్‌లెస్ వైద్య సేవలను (ఈ హెచ్ ఎస్) తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తల్లాడలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పోస్టుకార్డు ఉద్యమాన్ని చేపట్టారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జర్నలిస్టులు.అనంతరం తమ డిమాండ్లతో కూడిన పోస్టుకార్డులను ప్రదర్శించారు. జర్నలిస్టుల సమస్యను ప్రభుత్వ దృష్టికి శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో తీసుకెళ్లేందుకు ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సమాజంలో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువనస్తూ రాత్రింబవళ్లు విధులు నిర్వహించే జర్నలిస్టులు,వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య భద్రతను ప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవాలని పలువురు తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ సీనియర్ జర్నలిస్టులు దుగ్గిదేవర అజయ్ కుమార్,ఎండి ముస్తఫా ప్రభుత్వాన్ని కోరారు.గతంలో అందుబాటులో ఉన్న క్యాష్‌లెస్ వైద్య సేవలు నిలిచిపోవడంతో అనారోగ్య సమయంలో జర్నలిస్టులు,వారి కుటుంబ సభ్యులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో భారీగా వైద్య ఖర్చులు భరించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని గతంలో అమల్లో ఉన్న ఈ హెచ్ ఎస్ క్యాష్‌లెస్ వైద్య సేవలను పునరుద్ధరించి, గుర్తింపు పొందిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల డిమాండ్లతో కూడిన వందలాది పోస్టుకార్డులను ముఖ్యమంత్రి, సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులకు పంపించి సమస్య పరిష్కారానికి ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి తీసుకురానున్నట్లు శుక్రవారం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. తల్లాడ మండల ప్రెస్ క్లబ్‌ను మరింత బలోపేతం చేస్తూ, జర్నలిస్టుల సంక్షేమానికి వినూత్న కార్యక్రమాలతో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రెస్ క్లబ్ నాయకత్వం కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు.అధ్యక్షులు గుడిపల్లి నారాయణ, ప్రధాన కార్యదర్శి మోదుగు జయరాజు, గౌరవాధ్యక్షులు సీనియర్ పాత్రికేయులు దుగ్గిదేవర అజయ్ కుమార్,ఎం.డి. ముస్తఫా,గౌరవ కమిటీ సభ్యులు మునుకూరి అప్పిరెడ్డి నేతృత్వంలో దశలవారీగా జర్నలిస్టుల సంక్షేమం, క్లబ్ అభివృద్ధి కోసం కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ, గౌరవాధ్యక్షులు దుగ్గిదేవర అజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి మోదుగు జయరాజు,కమిటీ సభ్యులు షేక్ రోబో,గురజాల నారాయణ,పొన్నం శ్రీనివాసరావు,గుమ్మా నరేష్,గొడ్ల శ్రీనివాస్, ధూపాటి నరేష్, రాజు,అద్దంకి ప్రసాద్, మేడి యాకోబు,షేక్ సైదా,రుద్రాక్ష నరసింహాచారి, కరుణాకర్ రెడ్డి,సైదా, గొల్లమందల నాగబాబు,ఇష్నేపల్లి బాబురావు,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పెరుమాండ్ల గూడెం లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ సభలో వివరించిన సర్పంచ్ రాకేష్



ఐనవోలు, అక్టోబర్ 2:-(ప్రజా కలం ప్రతినిధి)

ఐనవోలు మండలం పెరుమాండ్లగూడెం గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ దుప్పెల్లి రాకేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు.వేడుకలు ముగిసిన అనంతరం గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుప్పెల్లి రాకేష్ మాట్లాడుతూ తాను సర్పంచ్‌గా ఎన్నికైన రోజు నుంచి ఇప్పటివరకు గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామ సభలో వివరించారు. అలాగే గ్రామంలో ఇంకా చేపట్టాల్సిన పనులు, ప్రజల అవసరాలు, గ్రామాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనిల్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి కల్పన, ఫీల్డ్ అసిస్టెంట్, వివిధ శాఖల గ్రామస్థాయి అధికారులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని

తల్లాడలో గాంధీజీకి వినతి



తల్లాడ ఆగస్టు 2 ప్రజా కలం న్యూస్ అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఐజేయు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తల్లాడలో శాంతియుతంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టీయూడబ్ల్యుజే (ఐజేయూ) తల్లాడ మండల కమిటీ బాధ్యులు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండి బహుదూర్, దాసరి శ్రీనివాసరావు, గొడ్ల బాబురావు, ఇసనపల్లి శ్రీనివాసరావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, నారపోగు ప్రసాద్, గొడ్ల నరసింహారావు, గొల్లమందల ప్రేమ్ కుమార్, కాంపాటి రవి, కొత్తపల్లి విజయ్, దేవళ్ల ఉపేంద్ర, రేగళ్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

4వ బెటాలియన్‌లో ఘనంగా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకలు



హనుమకొండ అక్టోబర్ 2 ప్రజా కలం ప్రతినిధి : 4వ బెటాలియన్‌లో జాతిపిత మహాత్మా గాంధీ,దేశ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ కమాండెంట్ కె.బాలయ్య హాజరైయ్యారు.ఈ సందర్భంగా బెటాలియన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రిల చిత్రపటాలకు అసిస్టెంట్ కమాండెంట్ కె.బాలయ్య పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బెటాలియన్ అధికారులు,సిబ్బంది ఇరువురు మహనీయులకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ కె.బాలయ్య మాట్లాడుతూ...”దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు ఎప్పటికీ ఆదర్శనీయమైనవి అలాగే ‘జై జవాన్ – జై కిసాన్’ నినాదంతో దేశాన్ని నడిపించిన లాల్ బహదూర్ శాస్త్రిగారి నిరాడంబరత,దేశభక్తి ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి నింపాలి.బెటాలియన్ సిబ్బంది అంతా ఈ మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, దేశ సేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగాలి” అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఈ.వీరన్న ఆర్ఐలు కార్తీక్, వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్,కృష్ణ ఆర్ఎస్ఐలు,సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

ఎడ్లబండిపై ఎమ్మెల్యే రామారావు పటేల్‌కు ఘన స్వాగతం

- బోండ్రేట్ గ్రామంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభం

తానూర్, అక్టోబర్ 02 (ప్రజా కలం): మండలంలోని బోండ్రేట్ గ్రామంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు,

కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామ పొలిమేర వద్ద గ్రామస్తులు ఎడ్లబండిపై ఘన స్వాగతం పలికారు, అనంతరం గ్రామంలో కొత్తగా నిర్మించిన ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ, డ్రైనేజీ, సీసీ రోడ్లను పూజలు చేసి ప్రారంభించారు,అనంతరం వీవో భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్ పాటిల్, ఏఎంసీ చైర్మన్ ఆనందరావు, అధికారులు,నాయకులు పాల్గొన్నారు.



తీవ్రవాదం కన్నా మతోన్మాదమే ప్రమాదకరం

గాంధీ స్ఫూర్తితో మతోన్మాదం, కులోన్మాదం, ప్రాంతీయ ఉన్మాదాన్ని అరికట్టాలి: సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండీ ఫయాజ్



నాగర్‌కర్నూల్ అక్టోబర్ 02 (ప్రజాకలం): ప్రపంచానికి అహింస, శాంతి సందేశాన్ని అందించిన మహాత్మా గాంధీ స్ఫూర్తితో దేశంలో పెరుగుతున్న మతోన్మాదం, కులోన్మాదం, ప్రాంతీయ విద్వేషాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండీ ఫయాజ్, సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్. ఆనంద్‌జీ పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మతోన్మాద వ్యతిరేక దినాన్ని పాటిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పదేళ్లలో దేశంలో మతోన్మాదం, విద్వేషాలు పెరిగాయని అన్నారు. తీవ్రవాదం కంటే మతోన్మాదం మరింత ప్రమాదకరమని, దేశంలో మత సామరస్యాన్ని కాపాడేందుకు ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. గాంధీ హత్యకు కారణమైన నాథూరామ్ గాడ్సేను కొందరు కీర్తిస్తూ, మరోవైపు గాంధీ విలువల గురించి మాట్లాడటం విరుద్ధమైన వైఖరని విమర్శించారు. దేశంలో లౌకిక, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక ఐక్యతను పరిరక్షించేందుకు మతోన్మాదం, విద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్, మధుగౌడ్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి కొత్త రామస్వామి, శేఖర్, సంఘం కృష్ణ, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి సభ్యులు వంకేశ్వరం శ్రీనివాసులు, సీపీఐ నాయకులు బాల్‌బీరు, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కొత్త సంతోష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ ఆశయాలను ఆచరించడమే ఘన నివాళి

- సత్యం, అహింస, శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి: - వాసం శ్రీకాంత్, వాసం సుస్మిత



ఆళ్లపల్లి, అక్టోబర్ 02 (ప్రజాకలం)

ఆళ్లపల్లి మండల కేంద్రంలోని రామాలయం వద్ద మహాత్మా గాంధీ 157 వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసం శ్రీకాంత్, స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్ వాసం సుస్మిత పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీజీ అనుసరించిన సత్యం, అహింస, సత్యాగ్రహ మార్గాలు నేటి తరానికి కూడా ఆదర్శప్రాయమన్నారు. శాంతియుత పద్ధతుల్లో సమస్యలను పరిష్కరించుకోవాలనే మార్గాన్ని గాంధీజీ దేశానికి చూపించారని పేర్కొన్నారు. గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. యువత గాంధీజీ జీవితం, ఆశయాలను తెలుసుకుని సత్యం, అహింస, క్రమశిక్షణ, స్వచ్ఛత వంటి విలువలను జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తూ సమాజంలో శాంతి, సామరస్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వాసం శ్రీకాంత్, వాసం సుస్మిత కోరారు.ఈ కార్యక్రమంలో ఉల్లోజి భరత్, తులం శ్రీను,మండలోజు ప్రశాంత్, శ్రీరామ్ సంపత్,మంద సాయి, బూర్ణ రవి, కీసరి సంతోష్,పానుగంటి మంగ, వార్డు నెంబర్ సారమ్మతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని మహాత్మా గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు.

పెద్దకొత్తపల్లిలో మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ

పూలే, పుట్టపాగ మహేంద్రనాథ్ ఆశయాలను కొనసాగించాలి: మంత్రులు జూపల్లి, అడ్లూరి



నాగర్ కర్నూల్ అక్టోబర్ 02 (ప్రజా కలం): నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని మార్కెట్‌యార్డు సమీపంలో మహాత్మా జ్యోతిరావు పూలే, మాజీ మంత్రి పుట్టపాగ మహేంద్రనాథ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, ఓయూ ప్రొఫెసర్ ఖాసీం తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం, విద్య, అణగారిన వర్గాల హక్కుల కోసం చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. పుట్టపాగ మహేంద్రనాథ్ ప్రజాసేవలో చూపిన నిబద్ధత, మానవీయ విలువలు, విద్యాభివృద్ధికి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఓయూ ప్రొఫెసర్ ఖాసీం మాట్లాడుతూ మాజీ మంత్రి పుట్టపాగ మహేంద్రనాథ్ రెవెన్యూ, ఆర్థిక శాఖల మంత్రిగా పనిచేసిన సమయంలో ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. ఆయన సేవలు ఈ ప్రాంతానికి ఎంతో ఉపయోగపడ్డాయని, మహేంద్రనాథ్‌ను ఆదర్శంగా తీసుకుని నేటి యువత ప్రజాసేవా దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అవినీతికి దూరంగా ఉంటూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, సమాజంలో చైతన్యం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మహనీయుల ఆశయాలు కేవలం విగ్రహాల ఏర్పాటుతో పరిమితం కాకుండా, వారి ఆలోచనలు, సిద్ధాంతాలను ఆచరణలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నాయకులు పేర్కొన్నారు. సమాజంలో సామాజిక న్యాయం, సమానత్వం, విద్యాభివృద్ధి, మానవీయ విలువలను పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. సందర్భంగా కర్ణాటక రిటైర్డ్ డిజిపి పుట్టపాగ రవీంద్రనాథ్ మాట్లాడుతూ మా తండ్రి నేర్పిన నిజాయితీయే నన్ను ఈ స్థాయికి చేర్చింది”: పూర్వ ఐపీఎస్ అధికారి ఆవేదన, ఆత్మావలోకనం నేను చిన్నతనంలో ఉన్నప్పుడే నాకు మూడు ముఖ్యమైన విషయాలు చెప్పారు. ‘మనం పెద్ద కులంలో పుట్టలేదు మనం గొప్ప సంపన్నులం కాదు.. అలాగని మనం పెద్ద మేధావులం కూడా కాదు. మన జీవితంలో మనం చేయగలిగింది, ఎంచుకోవాల్సింది ఒక్కటే మార్గంమని అదే నిజాయితీతో బతకడమే అని నాతో అన్నారని అని పూర్వ ఐపీఎస్ అధికారి వ్యాఖ్యానించారు.

మహాత్మా జ్యోతిబా పూలే మరియు మాజీ మంత్రి మహేంద్రనాథ్ విగ్రహావిష్కరణ, పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య ప్రసంగం చేస్తూ, తన తండ్రి నేర్పిన విలువలను మరియు సమాజంలోని పరిస్థితులను వివరించారు:

“మనకంటే పెద్ద కులాల్లో పుట్టినవారైనా, గొప్ప ధనవంతులైనా, లేదా పెద్ద మేధావులైనా సరే.. మనం నిజాయితీతో బతికినప్పుడు మాత్రమే మనల్ని గౌరవిస్తారు, మన నిజాయితీని చూసి మనల్ని గొప్పవారిగా గుర్తిస్తారు. సమాజంలో దేనికైనా అత్యంత విలువ ఉందంటే అది కేవలం నిజాయితీ అని మా తండ్రిగారు మరణించినప్పుడు పత్రికల్లో ‘నిజాయితీ ఈయన ఇంటి పేరు’ అని కథనాలు రాశరని పేర్కొన్నారు. మన దేశంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబూ జగజ్జీవన్ రామ్, జ్యోతిబా పూలే వంటి మహనీయులు ఎంతో సేవ చేసినప్పటికీ, వారి స్థాయిని లేదా గుర్తింపును తగ్గించే ప్రయత్నాలు జరిగాయి దిగువ వర్గాల నుంచి నాయకులు పైకి వస్తున్నప్పుడు సమాజంలోని కొన్ని వర్గాలు వారిని సమానంగా స్వీకరించడానికి వెనుకాడతాయిని అందుకే మా నాగార్జుననగర్ ప్రాంతానికి, మా తండ్రిగారి స్థాయికి తగ్గట్టుగా మహనీయుడు పూలే పక్కన మహేంద్రనాథ్ విగ్రహాన్ని నిలబెట్టడం ఎంతో అభినందనీయం అన్నారు నేను చిన్నప్పుడు డాక్టర్ కావాలనుకున్నాను, డాక్టర్ అయ్యాను. కానీ మా నానమ్మ ప్రోత్సాహంతోనే ఐపీఎస్ పరీక్ష రాసి అధికారిగా ఎంపికయ్యాను. సర్వీసులో ఉన్నప్పుడు అనేక కష్టాలు, సవాళ్లు ఎదురై రాజీనామా చేయాల్సిన పరిస్థితులు వచ్చినప్పుడు కూడా మా తండ్రిగారి నిజాయితీయే నన్ను నన్ను నిలబెట్టేదని స్వయంగా ముఖ్యమంత్రులే నా దగ్గరకు వచ్చి, ‘మీ తండ్రిగారు గొప్ప వ్యక్తి, ఆయన ఆశయాలు మీలో ఉన్నాయి, రాజీనామా వెనక్కి తీసుకోండి’ అని కోరేలా చేసిందన్నారు. ఆర్థిక శక్తే నిజమైన శక్తి అని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి” అని ఆయన తన ప్రసంగంలో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం ప్రజాకవి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ సభాధ్యక్షత వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ విష్ణు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, గుమ్మకొండ రమేష్, మార్కెట్ చైర్మన్ జెట్టి ధర్మరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సత్యం, దండు నరసింహా, కురుమయ్య, బాలకృష్ణ, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు

నిర్మల్ అక్టోబర్ 02 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన చూపిన సత్యం, అహింస, శాంతి, సహనం, ధర్మం వంటి విలువలు నేటి సమాజానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. అహింసా మార్గాన్ని అనుసరిస్తూ గాంధీజీ దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించి ప్రజల్లో ఐక్యత, దేశభక్తి స్ఫూర్తిని నింపారని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వం, ఐక్యత పెంపొందించేందుకు కృషి చేయాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా యువత గాంధీజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సేవ చేయడం, వారి భద్రతకు భరోసా కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ విధులను అంకితభావంతో నిర్వహించాలని పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.



ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రామ్ నిరంజన్, రామకృష్ణ, ఆర్ఎస్ఐలు, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి...

గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు...



మల్హర్, అక్టోబర్ 2 ప్రజాకలం ప్రతినిధి... మండల కేంద్రమైన తాడిచర్ల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యాలయం ముందు ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ క్రాంతి కుమార్, తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి, వార్డు సభ్యులు పమ్మడి నిరంజన్ రావు, కామ బాపు, మేనం సంగీత రాకేష్, ఇన్‌చార్జి ఎంపీవో, తాడిచర్ల పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, సూపరింటెండెంట్ మహేందర్, ఏపీఓ గిరి హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



తానూర్, అక్టోబర్ 02 (ప్రజా కలం): మండల కేంద్రమైన తానూర్ గ్రామ పంచాయతీతో పాటు మండలంలోని వడ్గావ్, కోలూర్, హిన్నెల్లి తదితర గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, దేశానికి గాంధీజీ చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు,అధికారులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరులో గ్రామాభివృద్ధి ప్రణాళికపై గ్రామ సభ

గాంధీజీ జయంతి వేడుకలు.. 2026-27 అభివృద్ధి పనులపై ప్రణాళిక



మల్హర్, అక్టోబర్ 2 ప్రజాకలం ప్రతినిధి...

మండలంలోని కొయ్యూరు గ్రామపంచాయతీ ఆవరణలో కొయ్యూరు సర్పంచ్, మల్హర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు కొండ రాజమ్మ అధ్యక్షతన జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీకి నివాళులర్పించారు.అనంతరం గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన పనులపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించి, వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికను రూపొందించారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పంచగిరి రాజు, ఉపసర్పంచ్ లకావత్ సవేందర్, వార్డు సభ్యులు మధుసూదన్, వేల్పుల సారమ్మ, మందారపు రవళి, శశివర్ధన్, శ్యామల, సీసీ నాగరాజు, సీఏ సరిత, మండల సమాఖ్య అధ్యక్షురాలు సౌజన్య, ఏఎన్ఎంలు ఈస్టర్, సుజాత, వసుమతితో పాటు గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

వన్యప్రాణి సంరక్షణపై అవగాహన ర్యాలీ

అదనపు కలెక్టర్ అజయ్ యాదవ్ చేతుల మీదుగా అవగాహన బ్రోచర్ ఆవిష్కరణ



తల్లాడ, అక్టోబర్ 2 ప్రజా కలం న్యూస్ వన్యప్రాణుల సంరక్షణ, అటవీ సంపద పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అక్టోబర్ 2 నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా తల్లాడలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లి అటవీ డివిజన్ పరిధిలోని తల్లాడ రేంజ్‌లో ఉన్న కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్‌లోని వన్యప్రాణులు, జీవవైవిధ్యాన్ని ప్రతిబింబించే అవగాహన బ్రోచర్‌ను అదనపు కలెక్టర్ అజయ్ యాదవ్ తల్లాడ మండల రెవెన్యూ కార్యాలయంలో ఆవిష్కరించారు.

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ.. అడవులు, వన్యప్రాణులు, జీవవైవిధ్యాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వన్యప్రాణుల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రకృతి సంపదను కాపాడటం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా అటవీ రేంజ్ అధికారి జీ. ఉమా ఆధ్వర్యంలో తల్లాడలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో అటవీ శాఖ సిబ్బంది పాల్గొని ప్రజలకు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. వన్యప్రాణులను కాపాడాలని, అడవులను పరిరక్షించాలని, అటవీ ప్రాంతాల్లో అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

అవగాహన ర్యాలీ అనంతరం తల్లాడ మండల అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించి పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అటవీ అధికారులు తెలిపారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి. కరుణాకర్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి అంబటి శ్రీధర్ రాజు, అటవీ రేంజ్ అధికారి జీ. ఉమా, అటవీ శాఖ అధికారులు సురేష్, కవిత, కిషోర్, అటవీ బీట్ అధికారులు స్వాతి, భీమా, సిద్ధారావు, అటవీ శాఖ సిబ్బంది, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్లకు ప్రాధాన్యతతో సేవలందించాలి

పెద్దపల్లి : సీనియర్ సిటిజన్లు పోలీస్ స్టేషన్లకు వచ్చినపుడు వారికి ప్రాధాన్యం ఇచ్చి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డీసీపీ రాంరెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల వేడుకల్లో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనిజ కోయిర్కర్‌తో కలిసి డీసీపీ పాల్గొన్నారు. డీసీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లకు వచ్చే సీనియర్ సిటిజన్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కలెక్టర్ దృష్టికి వచ్చే వృద్ధుల సమస్యలకు సానుకూలంగా స్పందిస్తూ సకాలంలో పరిష్కారం చూపేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని అన్నారు. సీనియర్ సిటిజన్స్ చట్టాన్ని ఉపయోగించి పిల్లల పేరున రిజిస్ట్రేషన్ చేసిన భూములను రద్దు చేసి, తిరిగి తల్లిదండ్రుల కలెక్టర్ చొరవతో రిజిస్ట్రేషన్లు చేశారన్నారు. వృద్ధులను గౌరవించే కుటుంబాలు మంచి ఫలితాలను పొందుతాయని తెలిపారు. అనాథలు లేదా ఆదరణ లేని వృద్ధులు కనిపిస్తే వారిని గుర్తించి సుల్తానాబాద్‌లో ప్రభుత్వ వృద్ధాశ్రమానికి తరలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వయోవృద్ధులను సన్మానించారు. సెర్ప్ డైరెక్టర్ కృష్ణమూర్తి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళింది, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర, కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, రిటైర్డ్ జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, రిటైర్డ్ బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, వయోవృద్ధులు, పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్‌పై ప్రచారం కల్పించాలి

పెద్దపల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సం యుక్తంగా నిర్వహిస్తున్న సేవా సేతు అభియాన్ సదస్సులను విద్యుత్ విని యోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. జెండా చౌరస్తా సమీపంలోని విద్యుత్ కార్యాలయం లో నిర్వహించిన పీఎం సూర్యఘర్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు నిర్వహించే సేవా సేతు అభియాన్ క్యాంప్‌లో ప్రతీ విద్యుత్ వినియోగదారుడు ఇంటిపై సోలార్ పలకలు ఏర్పాటు చేసుకునేందుకు స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. సోలార్ విద్యుత్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎన్‌పీడీసీ ఎల్, టీజీ రెడ్కో అధికారులు, బ్యాంకర్లు, సోలార్ వెండర్లు ఒకే వేదికపై అందుబాటులో ఉండటం వల్ల ప్రజలకు అవసరమైన సమాచారం, సేవ లు లభిస్తున్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే లా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్ఈ గంగాధర్, డీఈ బాలయ్య, ఏడీఈ మల్లేశం, లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్, సోలార్ వెండర్లు, పాల్గొన్నారు.

నేర రహిత సమాజమే లక్ష్యం..

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

మందమర్రి : నేర రహిత సమాజమే తమ లక్ష్యమని రామగుండం పోలీస్‌కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా పేర్కొన్నారు. మందమర్రి పోలీస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. సీసీ కెమె రాల పనితీరును పర్యవేక్షించారు. కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీపీ మాట్లాడుతూ 5ఎఫ్ విధానాన్ని సమర్థవం తంగా అమలు చేయాలని, సింగరేణి సంస్థ ఉన్న ప్రాంతాల్లో అన్ని రంగాల వారు ఉంటారని తెలిపారు.ఈ ప్రాంతంలో రైలుమార్గం ఉండడంతో ఇతర ప్రాంతాల నుంచి గంజాయి తీసు కువచ్చి విక్రయిస్తున్నారని, దీంతో నిఘా పెట్టి చాలా మందిని పట్టుకున్నామన్నారు. గంజాయి విక్రయించినా, సేవించినా, రవాణా చేసిన కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేయడమే తమ కర్తవ్యమ న్నారు. సీసీ కెమెరాలు, సైబర్‌మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కోల్‌బెల్ట్ పోలీస్‌స్టేషన్‌లకు తాను ప్రత్యేకంగా సలహాలు, సూచనలు ఇస్తున్నానని తెలిపారు. ఆన్‌లైన్‌లో రికార్డుల నమోదును ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామన్నారు. రాత్రి పూట పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాల న్నారు. పాతనేరస్తులపై నిఘా ఉంచాలన్నారు. దొంగతనాలు అరికట్టడం కోసం ప్రత్యేక విధా నాలను అవలంభిస్తున్నామన్నా రు. పాతనేరస్తుల జీవన విధా నంపై నిఘా ఉంచామన్నారు.

బాలభారతి విద్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

విద్యార్థులు జాతీయ భావంతో భావితరాలకు దిక్సూచిగా నిలవాలి- కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్



తల్లాడ అక్టోబర్ 2, పజాకలం న్యూస్

బాలభారతి విద్యాసంస్థలో మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను కరస్పాండెంట్, యాజమాన్యం కోటగిరి ప్రవీణ్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస,శాంతి మార్గాలు నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయమని అన్నారు.విద్యార్థులు చిన్ననాటి నుంచే జాతీయ భావాలు, స్నేహభావం,సేవా దృక్పథం,క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను గుర్తించి,ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా మంచి ఆలోచనా విధానం,నైతిక విలువలు,మానవతా దృక్పథంతో ఎదిగి భావితరాలకు దిక్సూచిగా నిలవాలని పిలుపునిచ్చారు. బాల భారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ అందించిన ప్రేరణాత్మక సందేశం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు, ఉన్నతమైన ఆలోచనా విధానంతో నమాజం వట్ల బాధ్యతగా మెలగాలనే న్స్ఫూర్తిని కలిగించింది.గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా ఉత్తమ పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య సంఘం నాయకులు దారా విష్ణు మోహన్ రావు, తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ, ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు సీనియర్ పాత్రికేయులు దుగ్గిదేవర అజయ్ కుమార్,ఎండి ముస్తఫా,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి జయరాజ్,కమిటీ సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు.

గాంధీజీ ఆశయాలను ఆచరించడమే నిజమైన నివాళి

ఆర్యవైశ్య సంఘం తల్లాడ మండల అధ్యక్షులు నంబూరి

ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

శ్రీ వాసవి కన్వెన్షన్ హాల్ వద్ద జాతీయ పతాకావిష్కరణ



తల్లాడ అక్టోబర్ 2, ప్రజా కలం న్యూస్

మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని తల్లాడ మండల, పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తల్లాడలోని శ్రీ వాసవి కన్వెన్షన్ హాల్ వద్ద ఉదయం 9 గంటలకు జాతీయ వతాకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘం మండల అధ్యక్షులు నంబూరి మోహన్‌రావు జాతీయ వతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహం,సత్యం, శాంతి మార్గాల ద్వారా స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించిన మహాత్మా గాంధీజీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను నేటి తరానికి ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.దేశ సమైక్యత, సామాజిక బాధ్యత, స్వచ్ఛత వంటి గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య పట్టణ అధ్యక్షుడు అనువోల సర్వేశ్వరరావు, జవ్వాజి పెద్ద నగేష్, వేమిశెట్టి వెంకటయ్య, నంబూరి నాగేశ్వరరావు, పసుమర్తి భద్రయ్య, వేమిశెట్టి జగదీష్, కుంచం రామకృష్ణ, పసుమర్తి మురళి, నంబూరి బాబు,ఎన్ కే డి ప్రసాద్,మిట్టపల్లి కృష్ణ,పసుమర్తి కాశి, బండారు భద్రయ్య, వేమిశెట్టి సంతోష్, లగడపాటి నెహ్రూ, వేమిశెట్టి శంకర్, కొత్తూరు సతీష్, కుమార్,షరాబు మణికంఠ,వేమిశెట్టి పార్థసారథి, గోపాలకృష్ణ,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి జగతి శ్రీవిద్యకు మువ్వా విజయబాబు ఆశీస్సులు

ఘనంగా గంధం బాబీ,రమ్యల కుమార్తె తొలి పుట్టినరోజు వేడుక

వేడుకలకు హాజరైన మాజీ టీజీఐడిసి చైర్మన్ మువ్వా - చిన్నారి ఉన్నత స్థితిలో ఎదగాలని ఆకాంక్ష



సత్తుపల్లి అక్టోబర్ 2, ప్రజా కలం న్యూస్ .

సత్తుపల్లి జవహర్ నగర్‌కు చెందిన గంధం బాబీ,రమ్య (బోరుబాబీ) దంపతుల కుమార్తె జగతి శ్రీవిద్య తొలి వుట్టినరోజు వేడుకలు కుటుంబ నభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ఆత్మీయంగా జరిగాయి.ఈ వేడుకలకు మాజీ టీజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు హాజరై చిన్నారి జగతి శ్రీవిద్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించిన మువ్వా విజయబాబు జగతి శ్రీవిద్య నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవిస్తూ కుటుంబ సభ్యులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. చిన్నారి జీవితంలో ప్రతి అడుగు విజయవంతంగా సాగాలని,విద్యా, విజ్ఞాన రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. చిన్నారి తొలి పుట్టినరోజు కావడంతో కుటుంబ సభ్యులు వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించారు. బంధుమిత్రులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు చిన్నారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీస్సులు అందించారు.చిన్నారి పుట్టినరోజు వేడుకల్లో మువ్వా విజయబాబు పాల్గొనడం కుటుంబ సభ్యుల్లో మరింత ఆనందాన్ని నింపింది. ప్రజా జీవితంలో వివిధ వర్గాలతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ, శుభకార్యాలు, కుటుంబ వేడుకల్లో భాగస్వాములవుతూ ఆత్మీయతను పంచుకోవడం ద్వారా మువ్వా విజయబాబు తన అభిమానులు, శ్రేయోభిలాషులతో నిరంతరం మమేకమవుతున్నారని పలువురు పేర్కొన్నారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు మువ్వా విజయబాబు అభిమానులు పాల్గొని చిన్నారి జగతి శ్రీవిద్యకు శుభాకాంక్షలు తెలిపారు.వేడుకలు ఆహ్లాదకరమైన వాతావరణంలో కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాల మధ్య కొనసాగాయి. చిన్నారి తొలి పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులకు మధుర జ్ఞాపకంగా నిలిచేలా ఆత్మీయంగా నిర్వహించడంతో కార్యక్రమానికి హాజరైన వారంతా చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

అనంతోగు అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక

- ప్రత్యేక గ్రామసభలో సమస్యలపై చర్చ

ప్రజల అవసరాలకే ప్రాధాన్యం : సర్పంచ్ కల్తీ వెంకటేశ్వర్లు



ఆళ్లపల్లి, అక్టోబర్ 2, (ప్రజాకలం)

ఆళ్లపల్లి మండలం అనంతోగు గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు సర్పంచ్ కల్తీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామంలోని సమస్యలను గుర్తించి, ప్రజల అవసరాల మేరకు అభివృద్ధి పనులకు ప్రాధాన్యత క్రమం నిర్ణయించడంపై గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది చర్చించారు.

ఈ సందర్భంగా గ్రామంలోని రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, వీధిలైట్లు, విద్యుత్ సౌకర్యం, ఉపాధి హామీ పనులు తదితర అంశాలపై చర్చించారు. అత్యవసర సమస్యలను గుర్తించి, వాటిని దశలవారీగా పరిష్కరించేలా అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని గ్రామస్థులు సూచించారు.

సర్పంచ్ కల్తీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల అవసరాలకే అభివృద్ధి ప్రణాళికలో తొలి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. గ్రామస్థుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో అనంతోగు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి చేపట్టాల్సిన పనులపై గ్రామస్థులు తమ అభిప్రాయాలు, సూచనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన ధరలను అరికట్టాలని ఐద్వా ఆధ్వర్యంలో వినతిపత్రం




ప్రజాకలం ప్రతినిధి, ఎటపాక, అక్టోబర్ 2: పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో ఎటపాక మండల తహసీల్దార్ (ఎమ్మార్వో)కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి పద్మా మాట్లాడుతూ పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజలు, మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించి ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి పద్మ, మొక్కా కల్పన, ప్రభావతి, శారద, నాగమ్మ, కమల, లక్ష్మీ, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోలవరం జిల్లాలో ఉత్తమ స్వచ్ఛ ఆంధ్ర అవార్డు ఎటపాక మండలానికి..



ప్రజాకలం ప్రతినిధి, ఎటపాక, అక్టోబర్ 2:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పోలవరం జిల్లాలోని 12 మండలాల్లో ఎటపాక మండలం ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డును సొంతం చేసుకుంది. ఇంట్లో పనికిరాని సామాన్లను స్వీకరించి, వాటికి బదులుగా నిత్యావసర సరుకులు అందించే విధంగా ప్రభుత్వం స్వచ్ఛ రథాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఎటపాక మండలంలోని అన్ని పంచాయతీల్లో స్వచ్ఛ రథం ద్వారా కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించినందుకు ఉత్తమ మండలంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి చేతుల మీదుగా ఎటపాక మండలం తరపున ప్రగళ్ల రమేష్ ఉత్తమ స్వచ్ఛ ఆంధ్ర అవార్డును అందుకున్నారు.

తల్లాడ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



తల్లాడ. అక్టోబర్. 2 ప్రజా కలం న్యూస్ తల్లాడ మండల జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణంలోశుక్రవారం లయన్స్ క్లబ్‌అధ్యక్షులు కర్నాటి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆనాడు గాంధీజీ చేసిన సేవల గురించి వివరించారు. శాంతియుత మార్గం ద్వారా అనేక పోరాటాలు చేపట్టి దేశానికి స్వాతంత్ర తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఆ మహనీయుని ఆశయాలను, సిద్ధాంతాలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు కర్నాట లక్ష్మారెడ్డి సెక్రెటరీ పులివెందల సుధా నాయుడు దారా శ్రీనివాసరావు బెల్లంకొండ ఆంజనేయులు జెర్సీ వేమిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి దగ్గుల రాజశేఖర్ రెడ్డి శీల వెంకట్ రెడ్డి కటికి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, అక్టోబర్ 02

గాంధీకి నివాళులు అర్పించిన అధికారులు, గ్రామస్తులు శుక్రవారం నాడు మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని మండలం పరిధిలోని గుండాల గ్రామంలో గ్రామసభ సమావేశాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ ప్రత్యేక అధికారి కే.శ్రీనివాసరావు అధ్యక్షతనతో ఈ గ్రామసభ సమావేశం జరిగింది.ముందుగా అధికారులు, నాయకులు, ప్రజలు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన గ్రామసభలో గ్రామంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు నాయకులు, ప్రజలు గ్రామసభ ద్వారా వినతిపత్రాలను అధికారులకు అందజేసి తమ సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అధికారులు, పలువురు నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సామరస్యాల పరిరక్షణకు యువత బాధ్యతాయుతంగా కృషి చేయాలని అన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం, పరిశుభ్రత, సమానత్వం వంటి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కోరారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, గ్రామ అభివృద్ధికి పాటుపడతామని పంచాయతీ అధికారులు తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై గ్రామసభలో చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మాగంటి సురేష్ , మండలం టీ డి పి పార్టీ బీ సీ నాయకులు ముత్యం సురేష్,మండలం సోసైటీ డైరెక్టర్ రాసాల నర్సింహా రావు,సచివాలయ ఉద్యోగులు, ఉపాధి హామీ ఫీల్డ్ అఫిసర్,ఏఎన్ఎంలు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.